ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు, : fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-2-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 27 పేజీలు: 12 వెల: 6.50

అక్రమ వలసదారులంతా క్రిమినల్సే: కేంద్రమంత్రి ఖట్టర్

ఆప్ ఎమ్మెల్యేలను అడ్డుకొన్న పోలీసులు

## నేడే బడ్జెట్



సంక్షేమం, అభివృద్ధికి సమతౌల్యం

### స్వర్ణాంధ్ర లక్ష్యంగా కేటాయింపులు

### రూ. 3.20 లక్షల కోట్లు ఉండొచ్చని అంచనా

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి శాసనసభలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ఈనెల 28న ప్రవేశపెట్టనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీఎ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత పూర్తి స్థాయిలో ఈ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. సూపర్ సిక్స్ లాంటి సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకోసం ఈసారి బడ్జెట్ ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించే మార్గాలతో పాటు మూలధనవ్యయం పెంచే విధంగా బడ్జెట్‌నూ రూపొందించినట్టు తెలుస్తోంది. ప్రత్యేకించి స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించారని సమాచారం. శుక్రవారం ఉదయం 10 గంటలకు మంత్రి పయ్యావుల అసెంబ్లీలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూ.3.20 లక్షల కోట్ల మేర ఉండొచ్చని తెలుస్తోంది.
వ్యవసాయ బడ్జెట్ మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టనున్నారు. ఇక ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 202526 వార్షిక బడ్జెట్ ఆమోదం కోసం ఉదయం 9 గంటలకే అసెంబ్లీలోని సిఎం ఛాంబర్‌లో సిఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ >>2

# పేదల సాధికారతే లక్ష్యం

### ఉగాదినుంచి నాలుగు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా పి-4 అమలు

### అట్టడుగు ప్రజలకు సంపన్నుల తోడ్పాటు

### రూ. 16 లక్షల కోట్లకు విస్తరించిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ: సమీక్షలో సిఎం చంద్రబాబు



గురువారం పి4 అధికారులతో సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ, ఫిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పీ4 కార్యక్రమానికి ఉగాది నుంచి ప్రారంభిస్తున్నామని సిఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పీ4 విధానాన్ని ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలకు అదనంగా ఈ కార్యక్రమం ద్వారా అట్టడుగున ఉన్న వారికి మరింత చేయూతను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. దీనికి సంబంధించి పి4, ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఉండవల్లిలోని తన నివాసంలో శాఖపరమైన సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పేదరికం నిర్మూలనే కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. 1995లోనే స్వయం సహాయక బృందాలను రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాల్లో కీలక భాగంగా చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి యావత్ దేశానికి >>2

## వైద్య రంగంలో వినూత్న సంస్కరణలు

### - మంత్రి లోకేష్


**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యరంగంలో వినూత్న సంస్కరణలు చేపడుతున్నామని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ క్రమంలోనే ప్రజలకు వైద్యసేవలను అత్యంత చేరువలోకి తీసుకుని వస్తున్నామన్నారు. క్షేత్రస్థాయి ఆస్పత్రిలో సైతం ఆధునిక వైద్యసేవలు అందుబాటులో ఉంటామన్నారు. చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి దేశానికి రోల్ మోడల్ కావాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఈ ఆసుపత్రి భవన నమూనాపై తన నివాసంలో అధికారులతో లోకేశ్ సమీక్ష నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా భవన నమునాను అధికారులు వివరించారు. అత్యాధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. వంద పడకల విభాగంలో దేశానికి రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలవాలన్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు.

## ముగిసిన వల్లభనేని కస్టడీ విచారణ

**విజయవాడ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పోలీసు కస్టడీ ముగిసింది. మూడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించడంతో కృష్ణలంక పిఎస్‌లో పటపట పోలీసులు ఆయన్ను విచారించిన సంగతి తెలిసిందే. చివరిరోజు విచారణ ముగిసిన అనంతరం వంశీని విజయవాడ జిజిహెచ్‌కు తరలించి వైద్యపరీక్షలు చేయించారు. కస్టడీలో వంశీతో పాటు మరో ఇద్దరు నిందితులు లక్ష్మీపతి, శివరామకృష్ణను పోలీసులు విచారించారు.
సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ప్రమేయం ఉన్నవారిపై ఆరా తీశారు. వంశీ బెదిరితేనే సత్యవర్ధన్‌ను తీసుకెళ్లినట్లు మిగతా నిందితులు చెప్పినట్లు సమాచారం. తనకేమీ తెలియదని పోలీసుల విచారణలో వంశీ పదేపదే చెప్పినట్లు తెలిసింది. దీంతో మరోసారి ఆయన్ను కస్టడీకి తీసుకుని విచారించాలని భావిస్తున్నారు.

## మోజన్లు, ఇమామ్‌లకు అందిన గౌరవ వేతనం

**అమరావతి ఫిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇమాములు, మోజాన్లకు 6నెలల గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ ప్రభుత్వం పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది ఇమాములు, 5000 మోజాన్లకు గౌరవ వేతనాలను చెల్లించేందుకు ఈనెల 18వ తేదీన ప్రభుత్వం రూ. 45 కోట్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 6 నెలలకు సంబంధించిన గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ పూర్తయినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6 నెలలకు సంబంధించిన గౌరవ వేతనాన్ని ఇమాములు, మోజన్లకు చెల్లించడంతో రంజాన్ మాసంకు ముందుగా చంద్రన్నకానుక అందిందన్న ఆనందంలో వారున్నారని అన్నారు. సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు.



## 'మహాకుంభ్'తో భారత్‌కు కొత్త శక్తి

### ప్రజల ఐక్యతకు అది నిదర్శనం

### మేళాలో లోపాలు జరిగితే క్షమించాలని ప్రజలను కోరిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకగా జరిగిన ప్రయాగరాజ్ మహాకుంభ్‌మేళాతో దేశ విదేశాల్లోని హిందువులందరినీ ఒకేవేదికపైకి తెచ్చిందని ప్రధానిమోడీ అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఇంతటి భారీ ఎత్తున మహాకుంభమేళా నిర్వహించడం అంత సులువు కాదని ఏర్పాట్లపరంగా భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే కనుక అందుకు క్షమించాలనికోరారు. ఐక్యతకోసం జరిగిన మహాజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందని తన బ్లాగ్‌లో రాసారు. అంచనాలకు మించి వివిధ ప్రాంతాలనుంచి కోట్లాదిమంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారని భారత్ కొత్తశక్తితో ముందుకు సాగుతోందని నవభార్‌తను నిర్మించే కొత్తశకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనమనిమోడీ అన్నారు. ఇంతటి భారీ వేడుకను మరిదేనితోనూ పోల్చలేమని, త్రివేణి సంగమం నదీతీరానికి అన్నికోట్లమంది ఎలా వచ్చారన్నది ప్రపంచమే ఆశ్చర్యపోతున్నదని మోడీ అన్నారు. ఈభక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాలకోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కనిపించిన సంతోషం సంతృప్తి తానెప్పటికీ మరిచిపోలేనని చిన్నపిల్లలనుంచి వృద్ధులవరకూ చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉందని మోడీ అన్నారు. మహాకుంభమేళాను విజయవంతంచేసిన యుపి ప్రభుత్వం సహకరించిన ప్రయాగరాజ్ ప్రజలు, భక్తులకు మోడీ ధన్యవాదాలు తెలిపారు. భారీ స్థాయి వేడుకను నిర్విఘ్నంగా కొనసాగించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా యమునా సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నాని మోడీ తన బ్లాగ్‌లో రాసుకొచ్చారు. భగవంతుని స్వరూపాలుగా భావించేభక్తులకు సేవలు చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని ప్రార్థిస్తున్నట్లు మోడీ తన బ్లాగ్‌లో ప్రత్యేకించిమహాకుంభ్‌మేళాను ప్రస్తావించారు. >>2

## రైతు సంక్షేమానికి రూ. 100 కోట్ల నిధి!

### ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పిన సిఎం చంద్రబాబు

**విజయవాడ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులు ఆర్థికంగా స్థిరపడేందుకు ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. వారి ప్రయోజనాల కోసమే ప్రకృతి సేద్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రైతుల్లో ఉత్సాహం నింపే దిశలో తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు,. 'ఎక్స్' వేదికగా ఆయన రైతులకు వారు సాగుచేసిన ప్రతిపంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, మార్కెటింగ్ సదుపాయాలు పెంచుతామన్నారు. రైతుకు అన్ని విధాలుగా తమ ప్రభుత్వం భరోసా నిలుస్తోందన్నారు. జాతీయ అంతర్జాతీయ పరిణామాలు ఎగుమతులు అనుగుణంగానే ధర లభిస్తుంది. లేదంటే రాత్రింబవళ్లూ కష్టపడినా ప్రయోజనం ఉండదు. రెండు మూడేళ్లు నష్టపోతే రైతుల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారు. తమ ప్రభుత్వం రైతు ఆ పరిస్థితి రానివ్వదన్నారు. ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటే భార్యాబిడ్డలు, తల్లిదండ్రులు నిరాధారంగా మిగిలిపోతున్నారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకోవడం కాదు. వారు అలాంటి ఒత్తిడిలోకి వెళ్లకుండా చేయడమే ముఖ్యం. వారి ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడంతో పాటు మానసిక స్థైర్యం నింపేలా ఉపశమన చర్యలు చేపడితే రైతు ఆత్మహత్యలను నివారించవచ్చు. బ్యాంకర్ల సహకారంతో ఫండ్ ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తున్నామన్నారు. ఇందుకు రూ.100 కోట్లే కాదు. అవసరమైతే ఎంతైనా ఖర్చు చేసి రైతుకు ఆత్మహత్య అనే ఆలోచన రాకుండా చేయాలి.
గతంతో పోలిస్తే వ్యవసాయంలో పెట్టుబడులు పెరిగాయి. తెగుళ్లు ఇతర ప్రతికూల పరిస్థితులు ధరల తగ్గుదలతో కొన్నిసార్లు పూర్తిగా నష్టపోయే పరిస్థితి. వరి రైతులకు నగదు జమ విషయంలో ప్రభుత్వ స్పందన భాగున్నా మిరప రైతుల విషయంలో ఊరటనిచ్చే నిర్ణయాలు లేవు. ప్రతికూల పరిస్థితుల్లో పంట పోతే అప్పులవాళ్లు వెంట పడతారు. కొత్తగా పంటవేయాలన్నా ఎక్కడా అప్పుపుట్టదు. కుటుంబం గడవదు. చివరకు రైతు నిస్సహాయ స్థితికి చేరుతున్నాడు అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

### పశ్చిమ గోదావరి: 63.28%

### కృష్ణా, గుంటూరు: 65.58%

### విజయనగరం, విశాఖ: 91.82%

### 3న ఓట్ల లెక్కింపు



ఓటు వేసినట్లు వేలు చూపిస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయంగా కాక పుట్టించిన ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాయి. తూర్పు-పశ్చిమ గోదావరి గ్రాడ్యుయేట్ నియోజకవర్గ నియోజకవర్గంలో 63.28శాతం, కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్స్ 65.58శాతం, శ్రీకాకుళం-విజయనగరం- విశాఖపట్టణం ఉపాధ్యాయుల నియోజకవర్గంలో 91.82శాతం పోలింగ్ జరిగింది. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో గ్రాడ్యుయేట్ ఒక స్థానానికి.. కృష్ణా గుంటూరు జిల్లాల్లో ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి, శ్రీకాకుళంవిజయనగరంవిశాఖపట్నంలో టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ నిర్వహించారు అధికారులు.
కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో హోరాహోరీ ఫైట్ నడిచింది. తెలుగుదేశం నుంచి ఆలపాటి రాజా బరిలో నిలవగా.. పిడిఎఫ్ నుంచి కేఎస్ లక్ష్మణరావు పోటీ చేశారు. ఇక.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 10మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. అయితే.. ఇక్కడ కేవలం టీచర్స్ యూనియన్స్ మధ్యే ప్రధానంగా పోటీ ఉంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. వచ్చే సోమవారం అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.
తెనాలిలోని రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నాదెండ్ల వేర్వేరుగా వచ్చి ఓటేశారు. గుంటూరులోని పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ నాగలక్ష్మి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పల్నాడుజిల్లా నరసరావుపేటలోని మున్సిపల్ హైస్కూల్‌లో స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, చిలకలూరి పేట ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఓటేశారు. విజయవాడలోని కోనేరు బసవపున్నయ్య చౌదరి హైస్కూల్‌లో ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమా ఓటేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం హిందూ కళాశాలలోఓటేశారు. గన్నవరంలో స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులు, గుడివాడ ఎస్‌పీఎస్ మున్సిపల్ పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఓటేశారు. అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, బంటుమిల్లి జూనియర్ కాలేజీలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ దంపతులు ఓటేశారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, అయన కుటుంబ సభ్యులు పామర్రు జడ్పీ హైస్కూల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కైకలూరులో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఓటు వేశారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఆకివీడు ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఉపసభాపతి రఘురామకృష్ణరాజు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రజాస్వామ్య దేశంలో ఓటే ఆయుధం: సిఎం 2లో

## లడ్డూ నెయ్యిలో కల్తీ నిజమే!





### విచారణలో ఇద్దరు ప్రధాన పాత్రధారుల వాంగ్మూలం

### ఇద్దరు నిందితులను మళ్లీ కస్టడీకి అడిగిన సిబిఐ

**తిరుపతి,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి లడ్డూల తయారీకి టెండర్లు దక్కించుకుని సరఫరా చేసిన నెయ్యిలో కల్తీజరిగింది వాస్తవమేనని నిందితుల్లో ఇద్దరు ప్రధాన పాత్రధారులు వాంగ్మూలం ఇవ్వడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ కేసులో సిబిఐ సిట్ అధికారులు అరెస్టుచేసి తిరుపతి జైల్లో ఉన్న నిందితుల్లో ఏ5 అపూర్వచావ్డా, ఏ3 విపిన్‌జైన్‌ను మరోసారి కస్టడీ కోరుతూ సిబిఐ న్యాయవాదులు తిరుపతి రెండో అదనపు మున్సిఫ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏపిపి గురువారం వాదనలు వినిపించడంతో వారిద్దరినీ కస్టడీకి అప్పగించే విషయంపై ఆదేశాలు వెలువడనుంది. కాగా ఈ కేసులో ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురలీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు అనేక కీలక ఆధారాలు సేకరించారు. దీనిపై తిరుమలేశుని లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరాలో ప్రధాన పాత్రధారులైన ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్, ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలు రిమాండ్‌లో ఉన్న విషయం విదితమే. వీరిపై నమోదైన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని వారి తరపున న్యాయవాదులు రెండుసార్లు న్యాయస్థానంలో బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. అయితే న్యాయమూర్తి బెయిల్ పిటిషన్ తిరస్కరించారు. పుణ్యక్షేత్రం టిటిడికి తిరుమలలో లడ్డూల తయారీకి స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరా చేస్తామని టెండర్ల విధానంలో మూడేళ్ళ క్రిందట ఒప్పందం కుదుర్చుకున్నారు. టెండర్లు దక్కించుకున్న డైరీలు, కాంట్రాక్టర్లు కమీషన్లకు కక్కుర్తిపడి కల్తీనెయ్యి పంపారు. కల్తీనెయ్యి సరఫరాకు సంబంధించి పక్కా ఆధారాలు, రికార్డులు సేకరించిన సిబిఐ సిట్ అధికారులు వేగంగా కేసు దర్యాప్తు చేపట్టారు.

**నెయ్యిలో రసాయనాలు కలిసింది వాస్తవం:**
టిటిడికి సరఫరా చేసిన నెయ్యిలో పలు రసాయనాలు కలిపింది వాస్తవమేనని కీలక పాత్రధారి అయిన అపూర్వ వినయ్‌కాంత్ ఛావ్డా సిట్ విచారణలో తెలిపినట్లు సమాచారం. కెమికల్ ఇంజనీరింగ్ చదవిన అతను నెయ్యిలో రసాయనాలు కలిపానని సిట్ అధికారులకు వాంగ్మూలం ఇచ్చారు. ఆ రసాయనాలు ఎలాంటివి, ఎక్కడనుండి తెప్పించారు, ఎలా ఎంత >>2

## 9 గంటలపాటు పోసాని విచారణ

### ఓబులవారిపల్లె పిఎస్‌లో ప్రశ్నించిన పోలీసులు

### రైల్వే కోడూరులో మరో కేసు నమోదు



**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 27ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై గతంలో వివాదాస్పద వ్యాఖ్యలతో పాటు రెచ్చగొట్టే విధంగా, కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా, కుటుంబ సభ్యులను అసభ్యంగా మాట్లాడిన కేసులో నిందితుడైన సినీ నటుడు పోసాని మురళీకృష్ణను 9 గంటల పాటు పోలీసులు సుదీర్ఘంగా విచారించారు. రైల్వే కోడూరు జూనియర్ సివిల్ జడ్జి పీజే తేజ సాయి ఎదుట రాత్రి సుమారు 9 గంటల సమయంలో హాజరు పరిచారు. హైదరాబాదులోని పోసాని మురళీకృష్ణ నివాసంలో బుధవారం రాత్రి సంబేపల్లి ఎస్సై భక్త వశ్చలం అదుపులోకి తీసుకొని నేరుగా గురువారం ఉదయం ఓబులవారి పల్లె పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. వెంటనే వైద్యులు గురు మహేష్ పరీక్షలు నిర్వహించారు. >>2

28-02Pg3fBGOL.qxd:28-02Pg3fBGOL.qxd 01/01/01 10:09 AM Page 1



# ఖర్జూరాల్లో బంగారం స్మగ్లింగ్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** నగరంలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమా నాశ్రయంలో అంతుచిక్కని రీతిలో తరలిస్తున్న బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకు



న్నారు. ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని ఆతడి నుంచి 172 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకన్నారు. 56 ఏళ్ల వయసున్న ఒక ప్రయా ణికుడు జెడ్డానుంచి ఢిల్లీకి వచ్చాడు. ఆతడు ఎస్వీ 756 విమానంలో ప్రయా ణించాడు. అయితే బ్యాగేజి చెకింగ్ సమ యంలో అతడి లగేజిపై అను మానం వచ్చింది. కర్జూరపండ్లలో బంగారం దాచి తీసు కెళుతున్నట్లు కస్టమ్స్ అధికారులు అనుమా నించారు. ఖర్జూరాలు ఉన్న మూటను ఓపెన్‌చేసి పరిశీలించారు. అయితే ఆ పండ్లలో బంగారు ముక్కలను అమర్చినట్లు గుర్తిం చారు. ఒక చైన్‌కూడా బ్యాగ్‌లో ఉంది. ఖర్జూర పండ్లలో దాచిన ఆ బంగారం మొత్తం 172 గ్రాములు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కేసును మరింత లోతుగా విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఐరోపా సమాఖ్యపై తాజాగా 25 శాతం సుంకాలు

## హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 27:** ఆదనపు సుంకాల వడ్డనలో అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ మిత్రులను కూడా వదలడం లేదు. ఐరోపా సమా ఖ్యపై త్వరలోనే 25 శాతం అదనపు టారిఫ్‌లను విధిస్తానని వెల్లడించారు. అసలు ఇయు ఏర్పడిందే అమెరికాను కట్టడి చేయ డానికికని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'మేము ఒక నిర్ణయానికి వచ్చాము. దానిని త్వరలోనే ప్రకటిస్తాం. 25 శాతం అని అనుకొంటున్నాం. అది కార్లు సహా అన్నింటిపైనా వర్తిస్తుం ది. అమెరికాను బిగించడానికే ఐరోపా సమాఖ్య ఏర్పడింది. అది దాని పని బాగా చేసింది. ఇప్పుడు నేను అధ్యక్షుడిని అయ్యాను' అని పేర్కొ న్నారు. ఇయు ప్రస్తుతం దిగుమతి చేసు కొంటున్న కార్లపై 10 శాతం టారిఫ్ లను విధిస్తోంది. దీనికి తోడు వ్యాట్, ఇతర పన్నులు కలిపి అది 17.5 శాతానికి చేరుతోంది. అదే సమయంలో అమెరికా కేవలం 2.5 శాతం మాత్రమే వసూలు చేస్తోంది. ఐరోపా సమాఖ్య అమెరికాకు మూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. చైనాతో కూడా అమెరికాకు ఇదే స్థాయిలో బిజినెస్ జరుగుతుంది. ఇక కెనడా, మెక్సికోలతో అమెరికా వ్యాపారం అత్యధికంగా చేస్తుంది. ఇప్పటికే ఈ మూడు దేశాలపై అదనపు సుంకాలను ట్రంప్ ప్రకటించారు. ఇవి మార్చి 4 తేదీ నుంచి అమ ల్లోకి రానున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు ఇయులో కలకలం రేపాయి. యూరో పియన్ కమిషన్ స్పందిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ అయిన ఇయు అమెరికాకు వరమని పేర్కొంది. స్వచ్ఛ, పారదర్శక వాణిజ్యా నికి అన్యాయమైన అడ్డంకులపై ఇయు తక్షణమే స్పందిస్తుంది. ఈ సుంకాలు చట్టాలను, వివక్ష రహిత విధానాలను సవాలు చేస్తాయి అని ఇయు ప్రతినిధి పేర్కొన్నారు.

# కందులకు రికార్డు ధర క్వింటా రూ.7,900

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త :** రాష్ట్రంలో కందులకు మం చి ధర పలుకుతున్నది. ప్రభుత్వ మద్దతు ధర 7,500 రూపాయలు ఉండగా, బహిరంగ మార్కెట్లో 7,900 రూపాయలకు ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నా రు. దీంతో వారికే విక్రయించ డానికి రైతులు మొగ్గు చూపుతు న్నారు. కందుల కొనుగోలు కోసం ప్రభుత్వం గత నెల 8న 13 జిల్లాల పరిధిలో అన్ని సౌకర్యా లతో 41 సెంటర్లను ఏర్పాటు చేసింది. కందులు అమ్మిన పది రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నది. బహిరంగ మార్కె ట్లో అధిక ధరలు వ స్తుండడంతో

రైతులు ప్రభుత్వం కేంద్రాలకు అంతగా రావడం లేదు.

రాష్ట్రంలో ఈ ఏడాది 5.20 లక్షల ఎకరాల్లో కంది సాగు చేయగా, 1.72 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది.

# యుజిసి నిబంధనలపై కేంద్ర విద్యామంత్రి, యుజిసి ఛైర్మన్‌కు తెలంగాణ విద్యాకమిషన్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** కేంద్రంలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) రూపొందించిన కొత్త నిబంధనలను తెలంగాణ విద్యాకమిషన్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. యుజిసి కొత్త నిబంధనలపై కొద్దిరోజుల క్రితం తెలంగాణ విద్యాకమిషన్ మేధావులు, ప్రొఫెసర్లతో సెమినార్‌ను నిర్వహించింది. సెమినార్‌లో వచ్చిన అభిప్రాయాల మేరకు చేసిన తీర్మానంలోని అంశా లపై విద్యాకమిషన్ గురువారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రధాన్‌తోపాటు.. యుజిసి ఛైర్మన్‌కు లేఖ రాసినట్టు విద్యాకమిషన్ ప్రకటిం చింది. కొత్త మార్గదర్శకాలతో అనేక సమస్యలు రానున్నట్టు పేర్కొన్నారు. పదేళ్లల్లో తరచుగా నిబంధనలను సవరించడం వల్ల ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. విశ్వవిద్యా లయాల స్వయంప్రతిపత్తిని కాపాడు కోవాలంటే, రాజ్యాం గంలోని సమాఖ్య నిర్మాణం కింద రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాపాడు కోవాలంటే యుజిసి వంటి కేంద్ర సంస్థలు ఏ సరిహద్దుల్లో పనిచేయాలి అనే దానిపై ముసాయిదా నిబంధనలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయని విద్యాకమిషన్ లేఖలో గుర్తుచేసింది. ఇప్పటికే తమిళనాడు, కేరళ వంటి అనేక రాష్ట్రాలు ప్రతిపాదిత మార్గదర్శ కాలపై ప్రజల అభిప్రా యాన్ని తీసుకుని.. ఆయా అసెంబ్లీలలో అభ్యంత రాలను లేవనెత్తుతూ తీర్మానాలను ఆమోదిం చాయని పేర్కొంది. తెలంగాణలోని విద్యావేత్తలు యుజిసి నిబంధనలు రాష్ట్ర విశ్వవిద్యా లయాలలో జోక్యంపై జరిగిన సెమినార్‌లో చర్చించినట్టు పేర్కొన్నారు. ప్రభుత్వ యాజమాన్యంలోని ఉన్నత విద్యాసంస్థలపై యుజిసి నియంత్రణను కేంద్రం అనుమతిస్తోందని తీర్మానించారు. కేంద్ర ప్రభు త్వంతోపాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమి షన్ బలమైన విద్యావ్యవస్థకు

నిధులు ఇవ్వడంతో పాటు మద్దతు ఇవ్వడం వంటి బాధ్యత నుండి వేగంగా వైదొల గుతున్నాయని లేఖలో విద్యా కమిషన్ పేర్కొన్నట్టు తెలిపింది. ఆర్థిక బాధ్యతల నుండి వైదొలగడంతోపాటు పరిపాలనా,

విద్యా స్వయంప్రతిపత్తిని హరించే విధానపాలనను అమలు చేయడం ఉన్నత విద్యావ్యవస్థకు మృత్యు వు లాంటిదని పేర్కొంది.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 146 | | | పట్టా | 0.59 | వేగుడిబ్రహ్మయ్య (రామాంజులు) | 638 | 922 | 920 | 641 | |
| 147 | | | పట్టా | 0.13 | గడ్డగుంటమాల కొండయ్య (చిన మాలకొండయ్య) | 638 | 922 | 920 | 641 | |
| 148 | | | పట్టా | 0.65 | దన్యాసి రాములమ్మ (సుబ్బారావు) | 638 | 922 | 920 | 641 | |
| 149 | | | పట్టా | 0.07 | లింగబతిన్న కొండమ్మ (మాలకొండయ్య) | 638 | 922 | 920 | 641 | |
| 150 | 640 | 0.70 | పట్టా | 0.24 | మద్దెన సుబ్బారావు (వెంకటస్వామి) | 639 | 730 | 732 | 641 | |
| 151 | | | పట్టా | 0.46 | మాలపాటి నాగమల్లేశ్వరి (రమణారావు) | 639 | 730 | 732 | 641 | |
| 152 | 641 | 1.46 | పట్టా | 0.49 | చిట్టబతిన్న వీరబాబు (కొండయ్య) | 642 | 730 | 640 | 728 | |
| 153 | | | పట్టా | 0.12 | మాదేన వరలక్ష్మమ్మ (సుబ్బారావు) | 642 | 730 | 640 | 728 | |
| 154 | | | పట్టా | 0.85 | ఇతరులు | 642 | 730 | 640 | 728 | |
| 155 | 642 | 1.18 | ఇనామ్ | 0.82 | గడ్డగుంట మాలకొండయ్య (చిన మాలకొండయ్య) | 639 | 643 | 641 | 647 | |
| 156 | | | ఇనామ్ | 0.08 | ఇతరులు | 639 | 643 | 641 | 647 | |
| 157 | | | ఇనామ్ | 0.03 | కట్టా వెంకయ్య (యానాది) | 639 | 643 | 641 | 647 | |
| 158 | | | ఇనామ్ | 0.17 | కట్టా వెంకయ్య (యానాది | 639 | 643 | 641 | 647 | |
| 159 | | | ఇనామ్ | 0.08 | కట్టా వెంకయ్య (యానాది) | 639 | 643 | 641 | 647 | |
| 160 | 643-1 | 0.08 | పట్టా | 0.08 | వెజ్జల సత్యవతి (సాంబమూర్తిరాజు) | 642 | 644 | 641 | 647 | |
| 161 | 643-2 | 0.65 | ఇనామ్ | 0.65 | వెజ్జల సత్యవతి (సాంబమూర్తిరాజు) | 642 | 644 | 641 | 647 | |
| 162 | 644 | 0.96 | పట్టా | 0.96 | దేవనబోయిన శంకరయ్య (పున్నయ్య) | 643 | 645 | 646 | 647 | |
| 163 | 645 | 1.32 | పట్టా | 0.06 | కటకం తిరుపతిరావు (వెంకటేసు) | 644 | 647 | 646 | 647 | |
| 164 | | | పట్టా | 0.05 | కటకం వెంకట్రావు (వెంకటేసు) | 644 | 647 | 646 | 647 | |
| 165 | | | పట్టా | 0.30 | పర్రే అంకైయా (రోసయ్య) | 644 | 647 | 646 | 647 | |
| 166 | | | పట్టా | 0.11 | కటకం లీలాకుమారి (లక్ష్మయ్య) | 644 | 647 | 646 | 647 | |
| 167 | | | పట్టా | 0.80 | ఇతరులు | 644 | 647 | 646 | 647 | |
| 168 | 646 | 0.93 | పట్టా | 0.93 | దేవనబోయిన సుబ్బారావు (వెంకయ్య) | 728 | 647 | 726 | 645 | |
| 169 | 648-1 | 17.85 | పట్టా | 1.09 | పొనుగోటి గోవిందు (చెంచయ్య) | 634 | 649 | 709 | 627 | |
| 170 | | | పట్టా | 0.78 | పొనుగోటి సిద్ధయ్య (చెంచయ్య) | 634 | 649 | 709 | 627 | |
| 171 | | | పట్టా | 0.78 | పొనుగోటి బ్రహ్మయ్య (చెంచయ్య) | 634 | 649 | 709 | 627 | |
| 172 | | | పట్టా | 1.02 | పొనుగోటి శివరామయ్య (చెంచయ్య) | 634 | 649 | 709 | 627 | |
| 173 | | | పట్టా | 1.49 | పొనుగోటిచిన బ్రహ్మయ్య (చెంచయ్య) | 634 | 649 | 709 | 627 | |
| 174 | | | పట్టా | 0.68 | నల్లవుల శ్రీనివాసులు (వెంకటేశ్వర్లు) | 634 | 649 | 709 | 627 | |
| 175 | | | పట్టా | 0.20 | వనపాల శ్రీనివాసరాజు (రామకృష్ణం రాజు) | 634 | 649 | 709 | 627 | |
| 176 | | | పట్టా | 7.20 | ఎండీలక్ష్మంరాజు వెంకటరామ మూర్తి | 634 | 649 | 709 | 627 | |
| 177 | | | పట్టా | 3.94 | ఇతరులు | 634 | 649 | 709 | 627 | |
| 178 | | | పట్టా | 0.67 | ఎండీలక్ష్మంరాజు వెంకటరామ మూర్తి | 634 | 649 | 709 | 627 | |
| 179 | 648-2 | 2.57 | పట్టా | 1.23 | నల్లవుల కోటేశ్వరరావు (వెంకయ్య) | 634 | 649 | 709 | 627 | |
| 180 | | | పట్టా | 1.23 | నల్లవుల సూర్యనారాయణ (వెంకయ్య) | 634 | 649 | 709 | 627 | |
| 181 | | | పట్టా | 0.11 | నల్లవుల వెంకయ్య (సింగయ్య) | 634 | 649 | 709 | 627 | |
| 182 | 649 | 9.95 | పట్టా | 0.33 | పొనుగోటి చెంచయ్య (యరకొండయ్య) | 648 | 650 | 708 | 932 | |
| 183 | | | పట్టా | 1.77 | దేవనబోయిన సుబ్బారావు (వెంకయ్య) | 648 | 650 | 708 | 932 | |
| 184 | | | పట్టా | 1.60 | నిమ్మకాయల కొండయ్య (సోమయ్య) | 648 | 650 | 708 | 932 | |
| 185 | | | పట్టా | 0.56 | నల్లవుల కోటిలింగం (వెంకట సుబ్బయ్య) | 648 | 650 | 708 | 932 | |
| 186 | | | పట్టా | 0.50 | నల్లవుల రమేష్ (మునుస్వామి) | 648 | 650 | 708 | 932 | |
| 187 | | | పట్టా | 0.50 | నల్లవుల శ్రీనివాసులు (మునిస్వామి) | 648 | 650 | 708 | 932 | |
| 188 | | | పట్టా | 0.60 | నిమ్మకాయల హాజరైతమ్మ (శ్రీను) | 648 | 650 | 708 | 932 | |
| 189 | | | పట్టా | 1.00 | బి.వై.హరిబాబు (యలమందయ్య) | 648 | 650 | 708 | 932 | |
| 190 | | | పట్టా | 1.11 | చెముకుల శివ కోటయ్య (కోటేశ్వరరావు) | 648 | 650 | 708 | 932 | |
| 191 | | | పట్టా | 0.34 | పర్రే అరుణ (అంజయ్య) | 648 | 650 | 708 | 932 | |
| 192 | | | పట్టా | 0.64 | ఇతరులు | 648 | 650 | 708 | 932 | |
| 193 | | | పట్టా | 1.00 | నిమ్మకాయల కొండయ్య (సోమయ్య) | 648 | 650 | 708 | 932 | |
| 194 | 653 | 4.38 | పట్టా | 0.40 | గడ్డగుంట రమణయ్య (రాగయ్య) | 650 | 654 | 705 | 652 | |
| 195 | | | పట్టా | 0.34 | గడ్డగుంట వెంకయ్య (పెదమలకొండయ్య) | 650 | 654 | 705 | 652 | |
| 196 | | | పట్టా | 0.33 | గడ్డగుం టవెంకటేశ్వర్లు (పెదమలకొండయ్య) | 650 | 654 | 705 | 652 | |
| 197 | | | పట్టా | 0.53 | కొట్టుబోయిన రామతులసమ్మ (వెంకట సుబ్బయ్య) | 650 | 654 | 705 | 652 | |
| 198 | | | పట్టా | 0.50 | కుట్టుబోయేన అంకయ్య (రాగయ్య) | 650 | 654 | 705 | 652 | |
| 199 | | | పట్టా | 0.20 | పోకంశేషమ్మ (రమణయ్య) | 650 | 654 | 705 | 652 | |
| 200 | | | పట్టా | 0.98 | ఇతరులు | 650 | 654 | 705 | 652 | |
| 201 | | | పట్టా | 0.50 | కుట్టుబోయిన ఆదిలక్ష్మమ్మ W/o వెంకట రమణయ్య | 650 | 654 | 705 | 652 | |
| 202 | | | పట్టా | 1.10 | పోకంస రోజనమ్మ (చినసుబ్బయ్య) | 650 | 654 | 705 | 652 | |
| 203 | 654 | 2.92 | పట్టా | 0.24 | నల్లవుల వెంకయ్య | 653 | 659 | 655 | 652 | |
| | | | | | (వెంకటసుబ్బయ్య) | | | | | |
| 204 | | | పట్టా | 0.38 | గడ్డగుంట హరికృష్ణ (వెంకయ్య) | 653 | 659 | 655 | 652 | |
| 205 | | | పట్టా | 0.72 | ఇతరులు | 653 | 659 | 655 | 652 | |
| 206 | | | పట్టా | 0.72 | ముసునూరి తిరుపతిరావు (రామస్వామి) | 653 | 659 | 655 | 652 | |
| 207 | | | పట్టా | 0.86 | ఇతరులు | 653 | 659 | 655 | 652 | |
| 208 | 655 | 0.93 | పట్టా | 0.47 | గడ్డగుంట హరికృష్ణ (వెంకయ్య) | 653 | 659 | 656 | 654 | |
| 209 | | | పట్టా | 0.46 | ఇతరులు | 653 | 659 | 656 | 654 | |
| 210 | 656-1 | 0.07 | పట్టా | 0.07 | కుట్టుబోయిన వెంకయ్య (రాఘవులు) | 653 | 658 | 657 | 655 | |
| 211 | 656-2 | 0.06 | పట్టా | 0.03 | గడ్డగుంట హరికృష్ణ (వెంకయ్య) | 653 | 658 | 657 | 655 | |
| 212 | | | పట్టా | 0.03 | గడ్డగుంటమాల కొండయ్య (రాగయ్య) | 653 | 658 | 657 | 655 | |
| 213 | 656-3 | 0.10 | పట్టా | 0.05 | గడ్డగుంట హరికృష్ణ (వెంకయ్య) | 653 | 658 | 657 | 655 | |
| 214 | | | పట్టా | 0.05 | ఇతరులు | 653 | 658 | 657 | 655 | |
| 215 | 656-4 | 0.16 | పట్టా | 0.08 | గడ్డగుంట హరికృష్ణ (వెంకయ్య) | 653 | 658 | 657 | 655 | |
| 216 | | | పట్టా | 0.08 | గడ్డగుంట మాలకొండయ్య (రాగయ్య) | 653 | 658 | 657 | 655 | |
| 217 | 656-5 | 0.50 | పట్టా | 0.50 | మానం వెంకటేశ్వర్లు (పోతయ్య) | 653 | 658 | 657 | 655 | |
| 218 | 658 | 0.50 | పట్టా | 0.25 | మానం వెంకటేశ్వర్లు (పోతయ్య) | 656 | 661 | 657 | 659 | |
| 219 | | | పట్టా | 0.25 | మానం వెంకటేశ్వర్లు (పోతయ్య) | 656 | 661 | 657 | 659 | |
| 220 | 663-1 | 0.34 | పట్టా | 0.03 | కాకు వెంకయ్య (కొండయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 221 | | | పట్టా | 0.04 | కాకు శ్రీనివాసులు (కామయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 222 | | | పట్టా | 0.27 | ఇతరులు | 664 | 662 | 669 | 657 | |
| 223 | 663-2 | 0.12 | పట్టా | 0.02 | నల్లవుల లక్ష్మమ్మ (పెదరామయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 224 | | | పట్టా | 0.01 | నల్లవుల యర్రయ్య (వెంకటసుబ్బయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 225 | | | పట్టా | 0.09 | ఇతరులు | 664 | 662 | 669 | 657 | |
| 226 | 663-3 | 0.21 | పట్టా | 0.10 | కాకు వెంకయ్య (కొండయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 227 | | | పట్టా | 0.11 | కాకు శ్రీనివాసులు (కామయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 228 | 663-4 | 0.21 | పట్టా | 0.11 | కాకు వెంకయ్య (కొండయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 229 | | | పట్టా | 0.10 | కాకు శ్రీనివాసులు (కామయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 230 | 663-5 | 0.06 | పట్టా | 0.06 | ఇతరులు | 664 | 662 | 669 | 657 | |
| 231 | 663-6 | 0.07 | చుక్కల భూమి | 0.03 | కాకు వెంకయ్య (కొండయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 232 | | | చుక్కల భూమి | 0.04 | కాకు శ్రీనివాసులు (కామయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 233 | 663-7 | 0.06 | పట్టా | 0.03 | కాకు వెంకయ్య (కొండయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 234 | | | పట్టా | 0.03 | కాకు శ్రీనివాసులు (కామయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 235 | 663-8 | 0.08 | పట్టా | 0.04 | కాకు వెంకయ్య (కొండయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 236 | | | పట్టా | 0.04 | కాకు శ్రీనివాసులు (కామయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 237 | 663-9 | 0.11 | పట్టా | 0.06 | కాకు వెంకయ్య (కొండయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 238 | | | పట్టా | 0.05 | కాకు శ్రీనివాసులు (కామయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 239 | 663-10 | 0.23 | పట్టా | 0.11 | కాకు వెంకయ్య (కొండయ్య) | 664 | 662 | 669 | 657 | |
| 240 | | | పట్టా | 0.12 | కాకు శ్రీనివాసులు (కామయ్య) | 668 | 664 | 668 | 666 | |
| 241 | 665 | 0.41 | పట్టా | 0.15 | కాకు వెంకయ్య (కొండయ్య) | 668 | 664 | 668 | 666 | |
| 242 | | | పట్టా | 0.16 | కాకు శ్రీనివాసులు (కామయ్య) | 668 | 664 | 668 | 666 | |
| 243 | | | పట్టా | 0.10 | ఇతరులు | 668 | 664 | 668 | 666 | |
| 244 | 668-1 | 0.18 | పట్టా | 0.18 | కుట్టుబోయెన అంకయ్య (రాగయ్య) | 705 | 669 | 704 | 666 | |
| 245 | 668-2 | 0.17 | పట్టా | 0.05 | కుట్టుబోయెన అంకయ్య (రాగయ్య) | 705 | 669 | 704 | 666 | |
| 246 | | | పట్టా | 0.12 | మర్రిబోయిన కోటేశ్వరరావు (కోటయ్య) | 705 | 669 | 704 | 666 | |
| 247 | 668-3 | 0.21 | పట్టా | 0.04 | మర్రిబోయిన కోటేశ్వరరావు (కోటయ్య) | 705 | 669 | 704 | 666 | |
| 248 | | | పట్టా | 0.17 | మర్రిబోయినసి నగయ్య S/o వీర స్వామి | 705 | 669 | 704 | 666 | |
| 249 | 668-4 | 0.10 | పట్టా | 0.10 | ఇతరులు | 705 | 669 | 704 | 666 | |
| 250 | 668-5 | 0.38 | పట్టా | 0.38 | ఇతరులు | 705 | 669 | 704 | 666 | |
| 251 | 668-6 | 0.08 | పట్టా | 0.08 | ఇతరులు | 705 | 669 | 704 | 666 | |
| 252 | 668-7 | 0.10 | పట్టా | 0.10 | కుట్టుబోయిన రామతులసమ్మ (వెంకట సుబ్బయ్య) | 705 | 669 | 704 | 666 | |
| 253 | 668-8 | 0.21 | పట్టా | 0.10 | కుట్టుబోయిన రామతులసమ్మ (వెంకట సుబ్బయ్య) | 705 | 669 | 704 | 666 | |
| 254 | | | | 0.11 | ఇతరులు | 705 | 669 | 704 | 666 | |
| 255 | 668-9 | 0.24 | పట్టా | 0.24 | నల్లవుల వెంకయ్య (చిన రాగయ్య) | 705 | 669 | 704 | 666 | |
| 256 | 668-10 | 0.14 | పట్టా | 0.14 | ఇతరులు | 705 | 669 | 704 | 666 | |
| 257 | 669 | 0.26 | పట్టా | 0.26 | ఇతరులు | 668 | 670 | 704 | 664 | |
| 258 | 673 | 0.22 | పట్టా | 0.22 | వనపాల వెంకమ్ రాజు (పిచ్చిరాజు) | 685 | 674 | 685 | 670 | |
| 259 | 674-1 | 1.72 | పట్టా | 1.72 | వనపాల వెంకమ్ రాజు (పిచ్చిరాజు) | 685 | 675 | 677 | 672 | |
| 260 | 674-2 | 1.68 | పట్టా | 1.68 | వనపాల శ్రీనివాసులు (వెంకంరాజు) | 685 | 675 | 677 | 672 | |
| 261 | 675 | 3.23 | పట్టా | 3.23 | ఇతరులు | 674 | 676 | 677 | 672 | |
| 262 | 679-1 | 1.40 | పట్టా | 0.45 | నల్లవుల యర్రయ్య | 681/బి | 677 | 681/ఎ | 678 | |
| 263 | | | పట్టా | 0.30 | నల్లవుల శ్రీనివాసులు | 681 | 676 | 681/బి | 678 | |
| 264 | | | పట్టా | 0.18 | షేక్ రసూల్ సాహెబ్ (ఖాజా సాహెబ్) | 681 | 676 | 681/బి | 678 | |
| 265 | | | పట్టా | 0.41 | నల్లవుల తిరుపతి | 681 | 676 | 681/బి | 678 | |

వార్త

మానసికంగా కాని, నైతికంగా కాని ఆధ్యాత్మికంగా కాని ఏ విధంగా కూడా బలహీనత పనికిరాదు.

-సోక్రటీస్

# తమిళనాడు తకరారు

జాతీయ విద్యావిధానంలో త్రిభాషా సూత్రం కింద హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోమని కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులను తమిళనాడు ప్రభుత్వం ససేమిరా అంటోంది. దాంతో కేంద్ర ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వాలమధ్య ఉప్పునిప్పుగా పరిస్థితి ఉంది. తాము ద్విభాషా సిద్ధాంతానికే కట్టుబడి ఉన్నామని హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డిఎంకె స్పష్టంచేస్తోంది. నిజానికి ఈ వాదం ఈనాటిది కాదు. తమిళ భాషా పరిరక్షణ కోసం ఎంతగానైనా పోరాడగల డిఎంకె హిందీ భాషా బోధనను తప్పనిసరి చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. భారతీయ భాషల మధ్య ఎన్నడూ శతృత్వంలేదని, ప్రతిభాష ఒక దానికొకటి సుసంపన్నం చేసిందని అఖిల భార మరాఠీ సాహిత్య సమ్మేళన్‌లో ప్రధాని మోడీ భాషా సంపన్నత, సొగసు గురించి అభివర్ణించారు. అన్ని భాషలను స్వీకరించి దురభిప్రాయాల నుంచి మనల్ని మనం దూరం చేసుకోవడం సామాజిక బాధ్యతయని ప్రధాని హితవు చెప్పారు. ఇవన్నీ తమిళనాడు వెర్సస్ కేంద్రప్రభుత్వం మధ్య ఏర్పడిన అగాధాన్ని పూడ్చటానికి వీలౌతుందన్న యోచనలో ఆయన ప్రసంగం సాగింది. 1960ల్లో తమిళనాడులో పెద్దఎత్తున భాషా ఉద్యమం జరిగింది. ఆనాటి నుంచి హిందీ భాషపై వ్యతిరేకత పెరిగింది. త్రిభాషా సూత్రాన్ని అన్ని రాష్ట్రాల్లోనూ తప్పనిసరిగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఏనాడో హుకుం జారీ చేసింది. అయినా ఇటు డిఎంకె, అటు కేంద్ర ప్రభుత్వం ఎవరి పట్టు వారువిడవకుండా ఉన్నారు. ఒకరి వాదనను ఒకరు వినే పరిస్థితిలో లేరు. కొంత కర్ణాటకలోనూకన్నడ కంఠీరవ రాజ్‌కుమార్ నేతృత్వంలో కన్నడ భాషాభిమానులు ఉద్యమించారు. కానీ ఎందుకో చల్లారిపోయింది. తెలుగు ప్రజలు తమ భాషాభిమానాన్ని మరో రూపంలో చాటుకుని మూలాల్లోకి తమ వాదనను తీసుకెళ్లి నెగ్గించుకున్నారు. తెలుగు వెలుగును దశదిశలా చాటాలనుకునే రీతిలో తెలుగును ప్రాచీన భాషగా గుర్తించాలనే డిమాండ్‌తో ఆందోళనలు చేసింది. ప్రాచీన భాషాహోదా సాధించుకుంది. దాంతో తెలుగు భాషాభిమానుల ఆకాంక్ష తీరినట్లే కనపడుతోంది. త్రిభాషా సూత్రం పట్ల తాము సానుకూలంగా లేమనే సాకుతో కేంద్రం తమకు ఇవ్వదగిన నిధులలో కోత పెట్టిందని తమిళనాడు ముఖ్యమంత్రి చెప్పకనే చెబుతున్నారు. కాగా 2014 నుంచే ఇంతవరకు తమిళనాడుకు నిధుల కేటాయింపులో ఎలాంటి వివక్ష చూపలేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వివరిస్తున్నారు. అయినప్పటికీ వచ్చే యేడాది తమిళనాడులో ఎన్నికలురానున్న దృష్ట్యా ఒకరిపై ఒకరు ఆరోపణలు ఇలాగే ఉంటాయని సరిపెట్టుకోవచ్చు. కానీ హిందీ భాష అమలు విషయంలో తమిళనాడు, కేంద్రాల మధ్య చిచ్చుమాత్రంఈనాటిది కాదు. హిందీ భాషను ఒత్తిడి చేసి తమ మీద రుద్దరాదన్న ఆందోళనల విషయంలో తమిళనాడు ప్రజలుకూడా సమ్మతించే స్పష్టమైన విధానం ఉన్నందున డిఎంకె ఇప్పటికీ ఆ విధానాన్ని విడనాడలేదు. ఈ వివాదంపై కేంద్రం ప్రస్తావన తెచ్చినప్పుడల్లా రాష్ట్రాలు మెళకువలోకి వస్తున్నాయి. ప్రస్తుతం కన్నడ, తెలుగు రాష్ట్రాలకు హిందీ భాష ఒత్తిడి లేనందువల్ల ఈ వివాదంలో ఆయా రాష్ట్రాలు జోక్యం చేసుకునే పరిస్థితి లేదు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం నిధుల కేటాయింపులో అన్యాయం చేస్తోందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవలనే విమర్శలు గుప్పించారు. తమిళనాడులో జాతీయ విద్యావిధానం2020ని పూర్తిగా అమలు చేసి త్రిభాషా విధానాన్ని ఆమోదించే వరకు తమిళనాడుకు సమగ్ర శిక్షా పథకం కింద నిధులు మంజూరు చేయలేమని కేంద్ర విద్యాశాఖ మంత్రి ఖరాఖండిగా చెప్పడంతో పాత వివాదం మళ్లీ చెలరేగిందని చెప్పాలి. 2024-25సంవత్సరానికి తమిళనాడుకు అందాల్సిన రూ.2152 కోట్లను విడుదల చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ రాసిన లేఖ తదనంతర పరిణామాలివి. సమగ్ర శిక్షా పథకం నిధులు విడుదల చేయకుంటే ఉపాధ్యాయులకు వేతనం, విద్యార్థులకు సంక్షేమ పథకాలు ఆగిపోతాయని స్టాలిన్ ప్రధానికి రాసిన లేఖ అనంతరం మంత్రి స్పందించారు. 'వడ్లగింజలో బియ్యపుగింజ'న్నట్లు తమిళనాడు, కేంద్రం మధ్య వివాదంలో 'త్రిభాషా' వ్యవహారానికి సంబంధించి, నిధుల విడుదల నిలిపి వేతకు తోడుగా త్వరలో జరుగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో తమ రాష్ట్రంలో నియోజకవర్గాలు తగ్గిపోతాయని ముఖ్యమంత్రి స్టాలిన్ తాజా ఆవేదనకూడా చోటుచేసుకుంది. దీనిని జవాబుగా దామాషా విధానంలో చేపట్టే పునర్వ్యవస్థీకరణ వల్ల తమిళనాడులో లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య తగ్గే అవకాశమే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. తమిళనాడుకే ఇదిలా ఉండగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త పల్లవి అందుకోవడంతో దానికి కూడా అమిత్‌షా సమాధానం ఇచ్చినట్లయింది. దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగబోదంటూ ప్రధాని మోడీ పార్లమెంట్‌లోనే ప్రకటించినా దక్షిణాదిన ఎన్డీయేతర పార్టీలకు పలుసందేహాలున్నాయి. జనాభా ప్రాతిపదికన జరిగే పునర్విభజనవల్ల లోక్‌సభ స్థానాలు తగ్గుతాయనే అంశంలో ఇతర దక్షిణాది రాష్ట్రాలకూ ఆందోళన ఉంది. డీలిమిటేషన్ వల్ల తమిళనాడు లోక్‌సభ సీట్లసంఖ్య 39నుంచి 31కి తగ్గిపోతుం దని స్టాలిన్ ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 'దక్షిణాదికి అన్యాయం' అనే నినాదంతో తమిళనాడు ప్రభుత్వం మార్చి 5న ఆల్‌పార్టీ సమావేశం ఏర్పాటు చేయనున్నందున కేంద్రం నష్టనివారణ చర్యలకు సంకల్పించింది.

నౌకకు అండగా నిల్చే నీళ్లే ఒక్కోసారి నౌకను తల్లకిందులు కూడా చేయగలవు.




తిరుక్కురళ్

పని చేయడానికి లంచం అడగడమే అవినీతి కాదు. జీతం తీసుకొని సక్రమంగా పనిచేయకపోవడం కూడా అవినీతే.



హెన్రీఫోర్డ్

## ప్రజావాక్కు



### ఐక్యత ముఖ్యం

రెండువేల ఇరవై నాలుగు లోక్‌సభ ఇండియా కూటమి పార్టీలు ఐక్యంగాపనిచేసి మంచిఫలితాలను సాధించాయి. అధికారంలోకి రాలేకపోయినా బిజెపిని నిలువరించగలిగాయి. ఆపార్టీకి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే పరిస్థితులు లేకుండా చేశాయి. అదే అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి ఆ పార్టీ విచ్ఛిన్నమైపోయింది. పరస్పరం విమర్శించుకున్నాయి. ఎవరికి వారు ఒంటరిగా పోటీ చేసి బిజెపికి అవకాశం కల్పించాయి. వీరి తీరుమారకుంటే భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ బిజెపికే అవకాశం కలుగుతుంది. ఇండియా కూటమిలోని పార్టీలకు పుట్టగతులు లేకుండాపోతాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### బస్సులకు అనుమతి ఇవ్వాలి

హన్మకొండ జిల్లా నయీమ్‌నగర్ పెద్ద మోరీపై ఏడు కోట్లతో నిర్మితమైన బ్రిడ్జి పనులు పూర్తయి ఆటోలు, కార్లు, ప్రైవేట్ వాహనాలు నెలరోజులనుండి రాకపోకలు సాగిస్తున్నాయి. కానీ అధికారులు ఆర్టీసీబస్సులను ఈ బ్రిడ్జి మీద నుండి నడపకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. హనుమకొండ నుంచి నిజామాబాద్, ఆదిలాబాద్, సిద్ధిపేట, సిరిసిల్ల, కరీంనగర్ వేములవాడకు వెళ్లే బస్సులు వయా ములుగు రోడ్డు పెద్దమ్మ గడ్డ హనుమాన్ నగర్ నుండి వెళ్లడం వల్ల అదనంగా డబ్బులు చెల్లించడంతోపాటు సమయం అంతా వృధా అవుతుంది. బ్రిడ్జి పనులు పూర్తయి అన్ని వాహనాలు నడుస్తుంటే ఆర్టీసీ బస్సులు ఎందుకు అనుమతించడం లేదో అర్థంకావడం లేదు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి నయీమ్ నగర్ బ్రిడ్జి మీద నుండి బస్సులు నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలి.

- కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### చెట్లను పెంచాలి

మనదేశంలో ఏడుగురికి ఒక చెట్టు ఉండాల్సి ఉండగా ఏడువందల మందికి ఒకటి ఉంది. దీన్నిబట్టి పరిస్థితి ఎంత తీవ్రంగా ఎంతదారుణంగా ఉందో అందరూ ఊహించుకోవాలి. ఇకనైనా పర్యావరణ పరిరక్షణ కోసం పచ్చదనాన్ని పెంపొందించడం కోసం అందరూ చెట్లను పెంచాలి. వచ్చేది ఎండాకాలం.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

### తస్మాత్ జాగ్రత్త

అవినీతి మరకలు అంటిన నాయకులను ప్రజలు ఎప్పటికిప్పుడు తిరస్కరిస్తున్నారు. ఓటు ఆయుధంతో సమాధానం చెబుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలను యేడాది క్రితం కెసిఆర్‌ను నిన్నగాక మొన్న కేజ్రీవాల్‌ను పదవుల నుంచి దింపేసి ఇంటి ముఖం పట్టించారు. ఇప్పుడు పాలన చేస్తున్న కొన్ని ప్రభుత్వాలు వీరిని చూసి బుద్ధి తెచ్చుకోవాలి. తమ హయాంలోఅవినీతి జరక్కుండా జాగ్రత్త పడాలి. అధికారంలో ఉన్నాం కదా అందినంతా దండుకుందాం అనుకుంటే కుదరదు. చేసిన అవినీతి పనులు ఎప్పుడో అప్పుడు బయటపడక తప్పదు. ప్రజలు అన్ని గమనిస్తుంటారనే విషయాన్ని రాజకీయ నాయకులు మరిచిపోకూడదు.

-మిథునం, హైదరాబాద్

### పెరుగుతున్న మధుమేహం

దేశంలోపెరిగిపోతున్న మధుమేహం ,గ్యాస్ట్రిక్ వ్యాధుల తగ్గుదలకువాడుతున్న స్టెరాయిడ్,అసిడిటీ వగైరా మందులు నాణ్యత పరీక్షల్లో నిర్ణీత ప్రమాణాలు లేవని సంబంధిత సంస్థ తేల్చి చెప్పింది. దీనితో 84రకాల ఇతర మందులు కూడా ఉన్నవి. జీవిత కాలం వాడాల్సిన మందు కారణం ఏదైనా నాణ్యత లేనిది వాడకం జరిగితే ,ఉన్న రోగం తీవ్రత తగ్గక కొత్త రోగం రావొచ్చు. క్లినికల్ ట్రయల్స్ పక్కగా ఉండాలి. తర్వాతే వాటి విడుదల. ధర ఎక్కువైనా మందు పనితీరు బాగుంటే దేవుని వరం పొందినట్లు. కొత్త మార్గదర్శకాలు అన్ని స్థాయిలలో సరిగా ఉంటేనే తప్ప శాస్త్రజ్ఞులు కనుగొన్న మందుకోసం, కృషి ,కష్టము, ఖర్చు మనకు సద్వినియోగం అయినట్లు. ఆ రీతిలో ముందు జాగ్రత్తలు అత్యవశ్యకం.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### ప్రజాధనం వృధా

రాజ్యసభ, శాసనమండలి వలన ప్రజాధనం వృధా అని లోక్‌సభ సభ్యులుశశిథరూర్ పేర్కొన్నారు. ఎగువ సభలు రాజకీయ నిరుద్యోగులకు పునరావాసం కేంద్రంగా మారాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో శాసన మండలి వ్యవస్థ లేదు. తెలివైన వారు శాసన మండలి వ్యవస్థను కోరుకోరు అని ప్రొ. సాల్క్ క్రిస్టల్ నాథన్ పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి ఎగువ సభ వ్యవస్థని రద్దు చేయాలి. ప్రజాధనాన్ని కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఎంతో ఉంది. పాలకులే ఇలా ప్రజాధనాన్ని ఖర్చు చేస్తే ప్రజలను పట్టించుకునేదెవరు?

- పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)


# యువత విజ్ఞాన శిఖరాలను అధిరోహించాలి

*సైన్స్ ప్రపంచ గమనాన్ని మార్చేసింది. మూఢ నమ్మకాల వలన అభివృద్ధి అడుగంటుతుందని, శాస్త్ర విజ్ఞానం సమాజాన్ని పురోగతిలో నడిపిస్తుందని నిరూపిత మైనది. ఎంతో మంది తమ ప్రాణాలను బలిపెట్టి, సైన్స్‌కు పట్టిన గ్రహణాన్ని తొలగించారు. తమ పరిశోధనా ఫలితాలతో జన జీవనాన్ని సమూలంగా మార్చేశారు. సైన్స్ కారణంగా ప్రపంచంలో ఎన్నో ఆవిష్కరణలు జరిగాయి. సౌకర్యవంతమైన జీవన విధానం అలవడింది. భారత దేశంలో సైన్స్ సాధించిన ప్రగతి, ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక యుగం వరకు భారతీయ శాస్త్రవేత్తలు సాగించిన కృషి, పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమైనది.*



సుంకవల్లి సత్తిరాజు

మన చుట్టూ ఎంతో విజ్ఞానం నిగూఢమై ఉంది. ఆసక్తి వలన మాత్రమే విజ్ఞానం వెలికి తీయబడుతుంది. అన్ని విషయాలను కూలంకషంగా పరిశీలించి, పరిశోధించి, మస్తిష్కంలో జనించే ప్రశ్నలకు అర్థవంతమైన సమాధానాలు రాబట్టి, పరిశోధనా ఫలితాలను అర్థవంతంగా అన్వయించి,పలు ఆవిష్కరణలతో మానవ జీవితాన్ని సౌకర్యవంతంగా మార్చే ప్రక్రియను'సైన్స్' లేదా 'విజ్ఞాన శాస్త్రం'గా నిర్వచించవచ్చు. అనుభవాల ద్వారా,అధ్యయనం ద్వారా,వాస్తవాల ద్వారా అజ్ఞానాన్ని ఛేదించి, జ్ఞానాన్ని వెలికితీసే ఒక ప్రయోగాత్మక పద్ధతి సైన్స్. వంటచేయడం, గృహాలు నిర్మించుకోవడం, ఆయుధాలను తయారు చేయడం... ఇలా ఒకటేమిటి ప్రతీ ఆలోచన అర్థవంతమైన ఫలితాలకు దారితీసిన క్రమంలో సైన్స్ కీలక భూమిక పోషించింది. సైన్స్‌అంటే నిజం. మన కళ్లెదుట కనిపించే ప్రత్యక్ష సాక్ష్యం సైన్స్. వర్తమాన ప్రపంచంలో మనం అనుభవిస్తున్న సౌకర్యవంతమైన జీవితానికి మూలం సైన్స్. నింగి, నేల, నిప్పు, నీరు, కాంతి అన్నింటా విజ్ఞానమే అగుపిస్తుంది. ప్రతీ విషయాన్ని ఆకళింపు చేసుకుంటే అంతా జ్ఞానమే. పరిశోధిస్తే అంతటా విజ్ఞానమే తాండవమాడుతుంది. వెయ్యి సంవత్సరాల పాటు భూమి ఈ విశ్వానికి కేంద్రమని నమ్మడమే కాకుండా, సూర్యుడితో పాటు గ్రహాలు,నక్షత్రాలుకూడా భూమి చుట్టూ తిరుగుతాయని పేర్కొంటూ ఈజిప్టుకు చెందిన ఖగోళశాస్త్రవేత్త టోలెమీ "జియో సెంట్రిక్ థియరీ" ని ప్రతిపాదించాడు. 16 వ శతాబ్దం వరకు మనం నివసిస్తున్న భూమి ఈ విశ్వాన్ని శాసిస్తున్నదని నమ్మడం జరిగింది. కాలక్రమంలో ఈ ప్రతిపాదన అవాస్తవమని, సూర్యుడు విశ్వానికి కేంద్రమని నికోలస్ కోపర్నికస్ "హీలియో సెంట్రిక్ థియరీ" ద్వారా నిరూపించాడు. నేడు నిజమనుకునినమ్మిన అంశం కొంతకాలానికి నిజం కాకపోవచ్చు. పరిశోధనలు, ఆధారాలు సత్యాసత్యాలకు కొలమానాలు. ఒకప్పుడు భూమి బల్లపరుపుగా ఉందని భావించేవారు. కాలక్రమంలో భూమి గుండ్రంగా ఉందని నిరూపితమైనది. సూర్యుడు ఒక పెద్ద నక్షత్రమని, నవగ్రహాలు లేవని కేవలం ఎనిమిది గ్రహాలే విశ్వంలో తిరుగుతున్నాయని సైన్స్ నిరూపించింది. ప్లూటోను నవ గ్రహాల జాబితాలో నుంచి తొలగించి, అదొక మరుగుజ్జు గ్రహంగా అభివర్ణించారు. ఎన్నో పరిశోధనల ద్వారా కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిరంతర పరిశోధనా ఫలితాలే సైన్స్ మనుగడను సుస్థిరం చేస్తున్నాయి. మనిషికీ, జంతువుకీ మధ్య వ్యత్యాసం లేని రాతి యుగం నాటి మానవ ప్రస్థానం నుండి ఆధునిక మానవ పరివర్తనం వరకు అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. నేడు మనం అనుభవిస్తున్న సైన్స్ ఫలాల వెనుక ఎంతటి చరిత్ర ఉందో గమనించాలి. నాటి మూఢవిశ్వాసాల నుండి దుర్మార్గాల నుండి ప్రజలను కాపాడడానికి ఎంతో మంది శాస్త్రవేత్తలు అహరహం శ్రమించారు. తమ జీవితాలను పణంగా పెట్టి ప్రజల జీవితాల్లో విజ్ఞాన కాంతులను విరబూయించారు. సైన్స్‌కు, మౌఢ్యానికి మధ్య జరిగిన సంఘర్షణలో ఎంతోమంది శాస్త్రవేత్తలు ఎన్నోశిక్షలకుగురైనారు. ఎంతో మంది నిర్దాక్షిణ్యంగా హతులైనారు. నిజం చెబితే ద్రోహంగా పరిగణించడం,పరిశోధనలు చేస్తే కఠిన శిక్షలు అమలు చేయడం వంటి అత్యంత దారుణమైన పరిస్థితులున్న నాటికాలంలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలేసి,శాస్త్రీయ ఫలితాలతో రాబోయే తరాలకోసం శ్రమించిన, అలనాటి శాస్త్రవేత్తల చరిత్రను పరిశీలించి, శాస్త్రీయ కోణంలో ఆలోచించడం అలవాటు చేసుకోవాలి. టెలిస్కోప్‌ను కనిపెట్టి, కోపర్నికస్ సూర్య కేంద్ర సిద్ధాంతానికి





మద్దతునిచ్చాడనే అభియోగంతో గెలిలియోకు నాటిసమాజం దైవద్రోహం పేరుతో, యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. వాస్తవాలను వివరించిన గెలిలియో శిక్షాకాలం లోనే మరణించాడు. విశ్వం అనంతమైనదని, ఇతర గ్రహాల్లో కూడా జీవం ఉండే అవకాశాలున్నాయని, సూర్యుడు విశ్వానికి కేంద్రమని ఆధునిక విజ్ఞానానికి పునాదులు వేసిన 'బ్రూనో' నాటి మత పెద్దల కోపాగ్నికి గురయ్యాడు. శాస్త్రీయ దృక్పథానికి ప్రాధాన్యత నిచ్చే కోణంలో ఆలోచించాలని పేర్కొంటూ, సత్యం కోసం పోరాడిన బ్రూనో ఒక గొప్ప తత్వ, గణిత శాస్త్రవేత్త. ఆయన సత్యశోధనకు అప్పటి మతమౌఢ్యం అనేక సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. అయినా సత్య పథాన్ని విడనాడక పోరాడిన బ్రూనోను కర్కశంగా సజీవ దహనం చేసారు. బ్రూనో సజీవ దహనమైనా అతని ఆలోచనలు సజీవంగానే ఉన్నాయి. గ్రీకు తత్వ వేత్త, విజ్ఞానగని సోక్రటీస్‌ను కూడా నిజాలను నిర్భయంగా చెప్పినందుకు విషమిచ్చి చంపారు. ఇలా ఒకరుకాదు, ఎందరో,మరెందరో నాటి మత పెద్దల మూఢనమ్మకాలకు బలైపోయి, ప్రపంచానికి తమ త్యాగాల ద్వారా సైన్స్ వెలుగులను ప్రసాదించారు. శాస్త్రీయ పరిశోధనా ఫలితాలను అనుభవిస్తూ, సైన్సును తప్పుబట్టడం అవివేకం,అజ్ఞానం. భారతీయ ప్రతిభ అణగ ద్రొక్కబడుతున్న కాలంలో తన ఆలోచనా పరిధిని సైన్స్‌కు జతపరచి, ఆధునిక శాస్త్రవిజ్ఞానంలో, భౌతికశాస్త్రంలో అంతుబట్టని విషయాలను తన మేథస్సుతో,అతి తక్కువ ఖర్చుతో పరిశోధనలు చేసి సత్ఫలితాలు సాధించి భారత ఖ్యాతిని ఇనుమడింప చేసిన చంద్రశేఖర్ వెంకటరామన్ చిన్న వయసులోనే భౌతికశాస్త్రంలో బంగారు పతకంసాధించి, భౌతిక శాస్త్రంపట్ల మొక్కవోని మక్కువ ప్రదర్శించాడు. భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా పని చేసిన తన తండ్రిప్రభావం రామన్ పై విశేషంగా చూపించింది. చిన్న వయసులోనే కాంతికి సంబంధించిన వివిధ అంశాలపై, తీవ్రంగా అధ్యయనం చేసి, కాంతి ధర్మాలను విశ్లేషించి "రామన్ ఎఫెక్ట్"కు ఊపిరి పోసాడు. సముద్రాలు నీలిరంగు సంతరించుకోవడానికి కారణం సముద్రపు నీటిపై పడే కాంతి కిరణాల్లో నీలిరంగు అధికంగా పరిక్షేపం చెంది,మన కంటికి చేరడమే. సర్. సి.వి రామన్ పరిశోధనల్లో వెల్లడైన ఈ వాస్తవాన్ని రామన్ ఎఫెక్ట్ లేదా రామన్ స్కాటరింగ్ అంటారు. మొదట్లో రామన్ ఆలోచనలను,సిద్ధాంతాలను హేళన చేసిన శాస్త్ర ప్రపంచం తుదకు ఆయన పరిశోధనలను ధృవీకరించడం జరిగింది. భారతీయ శాస్త్ర ప్రతిభ ప్రపంచ పటంలో సగర్వంగా తలెత్తుకు తిరిగింది. నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయ శాస్త్రవేత్తగా చరిత్ర సృష్టించాడు. ఇంతటి ప్రతిభగల శాస్త్రవేత్తను స్మరించుకోవడం మన కనీసబాధ్యత. ఒకప్పటికీ, ఇప్పటికీ సైన్స్‌ను గుర్తించడంలోను,సైన్స్‌ద్వారా చేకూరిన ఫలితాలను అనుభవించడంలోను గణనీయమైన మార్పులొచ్చాయి. సైన్స్ లేనిదే మానవ మనుగడ లేదు. ఇది అక్షర సత్యం. అయితే విజ్ఞాన శాస్త్ర ఫలాలను ఆరగిస్తూ, అందుకు కారణమైన శాస్త్రవేత్తల కృషిని మరవడం క్షంతవ్యం కాదు. సైన్స్ ప్రపంచ గమనాన్ని మార్చేసింది. మూఢనమ్మకాల వలన అభివృద్ధి అడుగంటుతుందని, శాస్త్ర విజ్ఞానం సమాజాన్ని పురోగతిలో నడిపిస్తుందని నిరూపితమైనది. ఎంతో మంది తమ ప్రాణాలను బలిపెట్టి, సైన్స్‌కు పట్టిన గ్రహణాన్ని తొలగించారు. తమ పరిశోధనా ఫలితాలతో జన జీవనాన్ని సమూలంగా మార్చేశారు. సైన్స్ కారణంగా ప్రపంచంలో ఎన్నో ఆవిష్కరణలు జరిగాయి. సౌకర్యవంతమైన జీవన విధానం అలవడింది. భారత దేశంలో సైన్స్ సాధించిన ప్రగతి, ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక యుగం వరకు భారతీయ శాస్త్రవేత్తలు సాగించిన కృషి, పోషిస్తున్నపాత్ర అనిర్వచనీయమైనది. ఎంతో మంది శాస్త్రవేత్తలు భారతీయ ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పి, గుర్తింపు తెచ్చారు. యువతను సైన్స్‌దిశగా ప్రోత్సహించడానికి, శాస్త్ర విజ్ఞానం పట్ల అవగాహన పెంపొందించడానికి రామన్ చేసినస్ఫూర్తి ఎంతగానో దోహదం పడుతుంది. జీవించి,మరణించడం సహజ ప్రక్రియ. మరణించినా చరిత్రలో సజీవంగా మిగలడం కొంతమందికే సాధ్యం. అటువంటి ప్రతిభావంతుల్లో సర్.సి.వి. రామన్ అగ్రగణ్యుడు. భౌతిక శాస్త్రంలో అవిశ్రాంత కృషిసల్పి దేశానికి ఎనలేనికీర్తిప్రతిష్టలు సంపాదించి పెట్టిన సి.వి.రామన్‌స్ఫూర్తి యువవిద్యార్థులకు, వర్తమాన యువ శాస్త్రవేత్తలకు ఆదర్శం కావాలనే ధ్యేయంతో రామన్ పరిశోధనలను ప్రపంచం అధికారికంగాగుర్తించిన ఫిబ్రవరి 28 వ తేదీని భారత ప్రభుత్వం "నేషనల్ సైన్స్ డే" గా నిర్వహిస్తున్నది. దేశం ఆర్థికంగా ఎదగాలంటే యువత విజ్ఞాన శాస్త్ర రంగంలో పురోగతి సాధించాలి. ●

# ఢిల్లీ కాలుష్య చెరువులో కమలం వికసించేనా!


పూసాల సత్యనారాయణ

దేశ రాజధానిని కాలుష్య కొండచిలువ చుట్టేసి ఎముకలు పిండి పిండి చేసి ధారపడుతుంటే చావు కేకలు వినిపించడంలేదా! ఈ దృశ్యం భూగోళమంత స్క్రీన్‌పై మనుషులంతా శతాబ్దాలుగా వీక్షించుతున్న మన పాలకులకు మాత్రం పట్టడం లేదు. గతంలో సుప్రీం కోర్టు సీరియస్‌గా తీసుకొని ప్రభుత్వాలకు చురకలంటించినా కదలిక లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం. కాలుష్య రహితవాతావరణంలో జీవించడం ప్రతి భారతీయుడి ప్రాథమిక హక్కు. అందుకు తగిన చర్యలు చేపట్టాల్సినఅవసరం ఎంతేని ఉంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాలను పాటించింది ఎక్కడా ! కాలుష్య నివారణ చర్యలకు ఖర్చు చేయవలసిన నిధులు దారులు తప్పుతున్నాయని సోషల్‌మీడియా కోడై కూసినా, జనం ఫిర్యాదు చేసినా పాలకులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. ప్రార్థనా మందిరాలకు మహాకుంభ మేళాలకు కోట్లు ఖర్చుపెట్టడానికి నిధులు మాత్రం ఊటలు ఊరుతాయి. మనిషి జీవిత కాలం తగ్గించడం తప్ప పెరిగింది అంత కన్నా లేదు. గుడ్డి మూఢనమ్మకాలను విడనాడి విజ్ఞాన స్పృహ కలిగి ఉంటే నిప్పు లాంటి నిజాలు తెలుస్తాయి. ఆర్థిక క్రమశిక్షణ తుంగలోతొక్కి జనాకర్షణ ఉచిత పథకాలు ప్రవేశపెట్టి ఆదాయానికి మించిన ఖర్చులుచేసి ప్రభుత్వ ఖజానా ఖాళీచేయడమే కాకుండా అప్పులు చేసి మోయలేనంత వివిధరకాల పన్నులు ప్రజలపై రుద్ది అధికారంకొరకు రాజకీయాలు చేస్తున్నారు. అర్జంట్ పనులుపక్కకు పెట్టి అన్‌వాంటెడ్ పనులపై ఎగబడుతున్నారు. శ్వాస ఆడకుండా చేసే కాలుష్యాన్ని ఎందుకు తరిమికొట్టడడంలేదు. అందుకే 'ఇది యదార్థవాది లోకవిరోధి' అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఎందుకు ఉన్నట్లు. సంస్కృతి ,సంప్రదాయాల ముసుగులో కులమతాలలో చిచ్చురగిలించి మూఢనమ్మకాలను చిగురింప చేసే ప్రభుత్వ రథసారథులు ఉన్నంతవరకు మానవీయ విలువలు తగ్గడమేకాక దేశంలో ఆకలి చావులు కూడా తప్పడం లేదు. క్రిమినల్ కేసులలో జైల్‌కుపోయి వచ్చినోట్లతో ఓట్లనుకొని చట్టసభలోకి అడుగుపెట్టిన వారికి రాజ్యాంగం గురించి ఏమితెలుసు! ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసే వారికి శాస్త్రీయ దృక్పథం ఎక్కడా! పిల్లికి ఎలుకమీద కన్నుఉన్నట్లు నాయకులకు డబ్బు సంపాదనపైనే దృష్టిఅంతే మరి. ప్రజాసంక్షేమం వారికెందుకు? మేడ్ ఇన్ ఇండియా అన్న నినాదంతో ముందుకెళ్లే ప్రధానమంత్రిపరిశోధనసంస్థలకు నిధులెందుకు కేటాయించడం లేదు. యువతను ప్రోత్సహించి కొత్తఆవిష్కరణలకు శ్రీకారం చుడుతున్నారా? భూగోళంపై నివసించే మానవాళినీ కాలుష్యం నుండి రక్షించితే అంతకంటే ఇంకేముంది. సంక్షేమం, పార్ల మెంట్ భవనాలను,రాష్ట్రపతి నిలయాలను, గేట్ వే ఆఫ్ ఇండియాను ఎర్రకోటను కాలుష్యం చుట్టుముట్టి ఊపిరి ఆడకుండా చేస్తున్నా ఇవేమీ పట్టించుకోవడం లేదు. భారతదేశ గొప్పతనాన్ని చాటడానికి ఏముంది? హిందూ భావజాలంతప్ప. సామాన్య మానవుడికి కావల్సింది రోటీ, కపడా, ఔర్‌మఖాన్. అంతేకాని సంస్కృతి సంప్రదాయం లేకుండా బతకలేమా! గుడ్డివానికి కళ్లుకావాలి విలాసాలు వారికెందుకు? స్వచ్ఛమైన దేశంలో స్వచ్ఛమైన గాలిపీల్చుకొంటే కొంతకాలమైన ఊపిరి ఉంటుం దేమో అన్న చిన్నిఆశ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేయాలి. అప్పుడే కమలాలు వికసించి కన్నుల పండుగగా దేశమంతా ఆనంద నాట్యం చేస్తాయి. ●

# వ్యవస్థ ఏదైనా ధనవంతులే పాలకులా?

పుల్లెంల గణేష్

నేటి ఆధునిక సమాజంలో ఏ దేశ చరిత్ర చూసిన ధనవంతులే పాలకవర్గంలో ఉంటున్నారు. నిరుపేదలు పాలితులుగానే ఉంటున్నారు. అది పెట్టుబడిదారీ వ్యవస్థతో కూడిన దేశమైనా, ప్రజాస్వామ్య దేశమైనా, కమ్యూనిస్టు భావాలు కలిగిన దేశమైనా ఏ సిద్ధాంత విలువలతో ప్రభుత్వాలు నడిచినా ఆఖరికి పాలకులుగా మాత్రం కోటీశ్వరులే. తమ అధిపత్యాన్ని చూపిస్తున్నారని సమకాలిన రాజకీయ పరిస్థితులను బట్టి నిరూపణ కాబడుతుంది. మొన్నటికి మొన్న ప్రపంచానికి పెద్దన్నగా పేరుగాంచిన అమెరికా దేశ ఎన్నికలను చూస్తే ప్రతి అభ్యర్థి కూడా లక్షల కోట్ల ధనం ఉన్న వ్యక్తులే పోటీచేశారు. అమెరికా నూతన అధ్యక్షుడైన డొనాల్డ్ ట్రంప్ కోట్ల ధనం ఉన్న బడా వ్యాపార వర్గం నుండి వచ్చిన వ్యక్తి కావడం గమనార్హం. ఇక అభివృద్ధిలో రెండో అతి పెద్ద దేశమైన చైనా పాలన వ్యవస్థని పరిశీలిస్తే చైనాలో కమ్యూనిజం సిద్ధాంతంతో పాలన ఉన్నప్పటికీ లక్షల కోట్లు ఉన్న జిన్ పింగ్ అధ్యక్షుడిగా ఉండి, చైనా పాలన వ్యవస్థ కొనసాగుతూ సామాన్యులు పాలితులుగా ఉంటున్నారు. ఇక మరో అతి పెద్ద కమ్యూనిస్టు దేశమైన రష్యాని తీసుకుంటే అక్కడ కూడా లక్షలకోట్లు ఉన్న వ్లాదిమిర్ పుతిన్ దేశ అధ్యక్షుడు ఎన్నో యేండ్లుగా తన ఆధిపత్యాన్ని చూపిస్తున్నాడు. ఇలా ఏ ఆధునిక దేశ రాజకీయాల్ని పరిశీలించిన అతి కటిక పేదరిక దేశమైన పాలకులు మాత్రం కోట్లధనం ఉన్న వ్యక్తులే. ఆయా దేశ పాలనవ్యవస్థలో అధిపత్యాన్ని చూపిస్తున్నారు. ఇక ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశ రాజకీయాల్ని క్షుణ్ణంగా గమనిస్తే మనదేశంలో రెండు వైరుధ్యాలతో కూడిన పాలకులు చలమనవుతున్నారు. భారతీయ సామాజిక కులవ్యవస్థలో జనాభాలో అత్యల్ప శాతం ఉన్న అగ్రవర్ణ సమాజం నుండి కోటీశ్వరులుగా ఉన్న వ్యక్తులే పాలకులుగా అవుతున్నారు. తాజాగా జరిగిన ఢిల్లీ ఎన్నికల ప్రక్రియని గమనిస్తే పోటీ చేసినఅభ్యర్థులంతా కోట్ల ధనం ఉన్నవారే కావడం గమనార్హం. అంతే కాకుండా ఢిల్లీమంత్రిమండలిలో మొత్తం కోటీశ్వరులైన వ్యక్తులే ఉన్నారు. కానీ భారతదేశం ఏమో ఉన్నతమైన విలువలతో కూడిన అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన ప్రజాస్వామ్య గణతంత్ర దేశం. ప్రజాస్వామ్యం అనగా ఏంటి? మాజీ అమెరికా అధ్యక్షుడు అబ్రహం లింకన్ ప్రకారం ప్రజలకొరకు ప్రజల చేత ప్రజలే ఎన్నుకునే వ్యవస్థని ప్రజాస్వామ్య దేశంగా భావిస్తారు. ఇక గణతంత్రదేశం అనగా దేశ సమస్త సంపదలో రాజ్యంలో భూభాగంలో ప్రతి తలకి సమాన వాటా పంపిణీ చేసుకునే విలువలు కలిగిన రాజ్యాన్ని గణతంత్ర రాజ్యాంగా భావిస్తాము. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలో ఏ దేశానికి లేని అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని రాసి మనకి అందించారు. కానీ దేశంలో తరతరాలుగా సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా అత్యల్ప శాతం ఉన్న అగ్రవర్ణాలచేత దోపిడికి గురవుతున్న కటిక పేదలైన సామాన్యులైన 90శాతం పైగా ఉన్న బీసీ ఎస్సీఎస్టీలే రాజ్య సింహాసనం మీద కూర్చోవలని పాలకులుగా నాయకులుగా



కావాలని భారత రాజ్యాంగ ఆత్మ తెలుపుతుంది. అందుకు నిదర్శనమే లక్షల కోట్ల ధనవంతులు అయినప్పటికీ కూడు, గుడ్డ, ఇల్లు లేని నిరుపేదలైనవారికి కూడా సరి సమానంగా ఓటు ఉంటుంది. అంటే కోటీశ్వరుడైన, నిరుపేద వ్యక్తి ఐన ఒక మనిషికి ఒకటే ఓటు, ఒకటే విలువ ఉంటుంది. కాబట్టి ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశంలో సామాన్యులు కూడా సింహాసనం మీద కూర్చోని రాజ్యపాలన చేయొచ్చనని అంబేద్కర్ రాజ్యాంగం తెలుపుతుంటే, అందుకు పూర్తి విరుద్ధంగా దేశాన్నిపాలిస్తున్న ఏపార్టీ వ్యక్తులైన లక్షల కోట్లు ఉన్న భూస్వామ్య పెట్టుబడిదారీ ఆధిపత్య భావజాలాన్ని సమర్థించే వారే నాయకులుగా పాలకులుగా అవుతున్నారు. మరి అంబేద్కర్ భారత రాజ్యాంగం ఏమో సామాన్యులే సింహాసనం మీద కూర్చొని పాలించాలని చెప్తుంటే అందుకు పూర్తి వ్యతిరేకంగా లక్షల కోట్లు ఉన్న భూస్వామ్య పెట్టుబడిదారీ ఆధిపత్య భావజాలం ఉన్న వ్యక్తి పాలకుడు ఐతే నిరుపేదలైన సామాన్యులైన తరతరాలుగా దోపిడీకి గురవుతున్న అత్యధిక శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీల మేలు కోరుతారా.? సామాన్యులకి మౌలిక సదుపాయాలు ఐన విద్య వైద్యం ఉపాధి ఇల్లు భూమి దొరకకుండా నిరుపేదల్ని మరింత పేదరికంలోకి నెట్టివేసేలా ప్రణాళికలు రచిస్తాడు. ఎందుకనగా పెట్టుబడిదారి భూస్వామ్య అధిపత్య భావాలని సమర్థించే అమలు చేసే వ్యక్తి సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరివర్తనకి బద్ధ వ్యతిరేకిగా ఉంటాడు కాబట్టి, నిరుపేదల జీవితాలు అభివృద్ధి పరచడంలోనిబద్ధతని మానవత్వాన్ని చూపించలేడు. ఎందుకంటే లక్షలకోట్లు ఖర్చుపెట్టి ఎన్నికల్లో గెలిచిన వ్యక్తి తాను ఖర్చు చేసిన లక్షల కోట్లు ఏ విధంగా తిరిగి సంపాదించుకొని తన వ్యాపార సామ్రాజ్యాన్ని కాపాడుకోవడానికి ప్రణాళికలు పథకాలు రచిస్తాడు కానీ నిరుపేదలని సింహాసనం మీద కూర్చోబెట్టడానికి ప్రణాళికలు రచించడు కదా! నిరుపేదలని సింహాసనం మీద కూర్చోబెట్టే వ్యక్తిఐతే భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య, గణతంత్ర భావాలకి వ్యతిరేకంగా ఎన్నికల్లోనే పోటీ చేయడుకదా..! భారత దేశంలో వర్గబేధం కన్న అన్ని తారతమ్యాలని అత్యధికంగా ప్రభావితం చేసేదిమొదటి సామాజిక రుగ్మత మాత్రం కులం అనేది జగమెరిగిన సత్యం. మరి భారతదేశంలో రాజ్యం సంపద భూమి సమస్త రంగాల్లో ఆధిపత్యం ఎవరిది ఉన్నది అనేది క్షుణ్ణంగా పరిశీలిస్తే, ఎవరు అవునన్నా కాదన్నా లక్షల కోట్లుఉన్న భూస్వామ్య పెట్టుబడిదారి ఆదిపత్య భావజాలం ఉన్న అగ్రవర్ణాలదే అనేది అనేక సర్వేల ప్రకారం నిరుపితమవుతుంది. ఏదో అంబేద్కర్ భారత రాజ్యాంగ పుణ్యమా ఎస్సీఎస్టీలకి రాజకీయ రిజర్వే షన్లు ఉండబట్టి కొందరు నిరుపేదలైన ఎస్సీఎస్టీ వ్యక్తులు ఎమ్మెల్యే,ఎంపీలుగా గెలువ గలుగుతున్నారు. ఇక సామాన్యులైన నిరుపేదలైన ఒబిసిలు భారతీయ సమాజంలో దా దాపు 60శాతం ఉన్నప్పటికీ రాజకీయ రిజర్వేషన్లు లేకపో వడం మూలంగా వారి జనాభా దామాషా ప్రకారంఎమ్మెల్యే, ఎంపీ సీట్లలో తగిన వాటాని పొందలేకపోతున్నారు. ఓటుబలం లేని అగ్రవర్ణాలు ధనబలంతో ఓటు బలమున్న బీసీ, ఎస్సీ, ఎస్టీల ఓట్లు కొనుగోలుచేసి ఎన్నికల్లో గెలిచిన తర్వాత అదేఅగ్రవర్ణ నాయకులు బీసీ,ఎస్సీ,ఎస్టీల అభివృద్ధికి వ్యతిరేకంగానే తమ ప్రణాళికలు రచిస్తారు. ఎందుకంటే నిరుపేద లైన బీసీ ఎస్సీ ఎస్టీలు ఎల్లప్పుడు ఓట్లు అమ్ముకుంటేనే కోటీశ్వరులైన దేశంలో సామాజిక రాజకీయఆర్థికసాంస్కృతిక విప్లవం వచ్చేలా అత్యున్నత చట్టాలు రాగలవు తద్వారామాత్రమే సామాజిక పరివర్తన సాధ్యమవుతుంది. అప్పుడే దేశంలో సామాజిక అసమానతలు పోయి భారత రాజ్యాంగ ఆత్మచెప్తున్న విధంగా స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువలతో కూడిన మానవ అభివృద్ధి సూచీలో,అభివృద్ధిలో ముందుండే విధంగా భారతదేశాన్ని చూడగలం. ●

## గృహ రుణాలకు అవసరమైన పొజిషన్ సర్టిఫికేట్, కులధృవీకరణ పత్రాలు సకాలంలో అందించాలి

- ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాల కోసం అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలి
- మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

**టంగుటూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



గృహ రుణాలకు అవసరమైన పొజిషన్ సర్టిఫికేట్, కుల ధృవీకరణ పత్రాలు ఇబ్బందులు లేకుండా ప్రజలకు సకాలంలో అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ 6 మండలాల తహశీల్దార్లు, ఒంగోలు, కనిగిరి ఆర్డీఓలు, హౌసింగ్ పీడీఓ మంత్రి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాల కోసం అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. భూరీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరిశ్రమలకు భూములు కేటాయించే అంశంలో రైతులు, కలెక్టర్‌తో సంప్రదించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కేటాయింపులు జరపాలని సూచించారు. గృహ రుణాలకు అవసరమైన పొజిషన్ సర్టిఫికేట్, కుల ధృవీకరణ పత్రాలు సకాలంలో అందజేయాలని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. అనంతరం గ్రామ సచివాలయ యానిమల్ హస్బండ్రీ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అటెండెన్స్ ఆప్షన్ అధర్ ఆప్షన్‌ని పునరుద్దరించాలని మంత్రిని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు.

## దాడులు,అరెస్టులతో రాష్ట్రంలో ఆటవిక పాలన

- మాజీ మంత్రి మేరుగ, జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి

**చీమకుర్తి, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త**



రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో భాగంగా, అరెస్టులు, దాడులతో సీఎం చంద్రబాబు నాయుడు ఆటవిక పాలనకు తెర తీసారని మాజీ మంత్రి, బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, సంతనూతలపాడు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మేరుగు నాగార్జున విమర్శించారు. చీమకుర్తి పట్టణంలోని వైయస్సార్సీపీ కార్యాలయం లో గురువారం జరిగిన చీమకుర్తి మండల మరియు పట్టణము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు,క్రిష్టిపాటి శేఖర్ రెడ్డిలు అధ్యక్షత వహించారు. మాజీ మంత్రి డాక్టర్ మేరుగ తో పాటుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. డాక్టర్ మేరుగ మాట్లాడుతూ గత తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో శాంతి పద్ధతులు లోపించాయని, టిడిపి గూండాలు బరితెగించి దాడులకు పాల్పడుతున్నారని, పోలీసుల ద్వారా తప్పుడు కేసులు పెట్టి కార్యకర్తలను సోషల్ మీడియా కార్యకర్తలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. నటుడు పోసాని కృష్ణ మురళిని అరెస్టు చేసిన తీరు ప్రజాస్వామ్యానికి మచ్చగా మిగిలిందన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు బూచేపల్లి కుటుంబం నాయకత్వంలో కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ అందరూ ఐక్యంగా చేయి చేయి కలిపి కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీని జిల్లాలో కంచుకోటగా తీర్చిదిద్దు తామన్నారు. తాము చేసిన పనులను చూసి కొందరు ఓర్వ లేక బూచేపల్లి పేరుతో ఉన్న అక్షరాలను తొలగించారన్నారు. తమ బూచేపల్లి కుటుంబం ప్రజలకు మేలు చేసే వారి మేనని, ఇంతవరకు ఎవరిని ఇబ్బంది పెట్టలేదని అన్నారు.





సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రివర్యులు డాక్టర్ మేరుగు నాగార్జున గారి ఆధ్వర్యంలో చీమకుర్తి మండల వైసీపీ నూతన కమిటి కూర్పు, మున్సిపాలిటీ నూతన కమిటి, అనుబంధ విభాగాలలో నియామకాల కొరకు .. చీమకుర్తి మండల, పట్టణ వైస్సార్సీపీ నాయకుల, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల అభిప్రాయాలు తెలిసికొని అర్హత గల ప్రతి ఒక్కరికి కమిటీలలో సముచిత స్థానం కల్పిస్థామని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు, ప్రతి ఒక్కరు పార్టీ కొరకు కష్టపడి పని చేసి పార్టీని విజయ పదంలో నడిపించాలని కోరారు. నూతనముగా జిల్లా కమిటీలో మరియు సంతనూతలపాడు నియోజకవర్గ అనుబంధ శాలువాలు కప్పి పూల బొకేలు ఇచ్చి సత్కరించారు.విభాగాలలో పదవులు పొందిన వారు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ గారిని,. మాజీ మంత్రివర్యులు, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున గారిని శాలువాలు కప్పి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, చీమకుర్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి శేఖర్ రెడ్డి, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, చీమకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మీ చంద్ర, చీమకుర్తి పట్టణ కౌన్సిలర్లు, మరియు వైయస్సార్సీపి వివిధ అనుబంధ విభాగాల నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో సంపూర్ణంగా ముగిసిన మహాశివరాత్రి ఉత్సవాలు

- *సంతపేట షిర్డీ సాయిబాబా కన్నుల పండుగగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం...*
- *బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి అర్చకత్వంలో కమనీయంగా సాగిన కార్యక్రమం....*
- *తన్మయత్వంలో శివయ్య అనుభూతి పొందిన భక్తులు...*

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు పట్టణంలోని సంతపేట శిరిడి సాయిబాబా మందిరంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చేపట్టిన పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది, బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి అర్చకత్వంలో గత మూడు రోజుల నుంచి జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలు నేటి పూర్ణాహుతి కార్యక్రమంతో సంపూర్ణంగా ముగిసాయి, ఈ సందర్భంగా మందిర ప్రాంగణంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు,ముందుగా వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన వేదిక పైన స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను కొలువు తీర్చారు, ఆపై అర్చకుల మంత్రోచ్చారణ మంగళ వాయిద్యాలు భక్తుల శివనామ స్మరణ నడుమ సాగిన స్వామి వారి కళ్యాణ ఘట్టం ఆద్యంతం కమనీయంగా సాగింది,పార్వతి పరమేశ్వరుల కళ్యాణ ఘట్టాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు,ఈ నేపథ్యంలో స్వామి అమ్మవార్లకు విశేష హారతులను సమర్పించారు,కళ్యాణ ఘట్టంలో పాల్గొన్న స్వామివారి అనుగ్రహం పొందారు,అనంతరం భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు,అనంతరం బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం సందర్భంగా గత మూడు రోజుల నుంచి సంతపేట శిరిడి సాయిబాబా మందిర ప్రాంగణంలో కొలువుదీరినటువంటి చతుర్ముఖ ద్వారా శివాలయంగా పేరుగాంచిన గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు, స్వామివారి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు, కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మిక గాయకులు మిరియాల సాయి ఆలపించిన స్వామివారి భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి.





# ప్రకాశం



వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

## కొణిజేడు గ్రామ రీ సర్వేను తనిఖీ చేసిన జేసి

**టంగుటూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



రీ సర్వేలో మొదటగా విలేజ్ బౌండరీ బ్లాక్ బౌండరీ, ప్రభుత్వ భూముల బౌండరీ పూర్తి చేసిన తర్వాత మాత్రమే పట్టా భూముల గ్రౌండ్ ట్రూథింగ్ పని మొదలు పెట్టాలి. ప్రభుత్వ భూములలో ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకోవాలి. పట్టాదారుల సమక్షంలో మాత్రమే సర్వే చేయాలి. సుదూర ప్రాంతాలలో హైదరాబాద్, బెంగుళూరులో నివసిస్తున్న రైతుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకొని వారికివాట్సాప్ ద్వారా సమాచారం అందించి వారిని రీ సర్వేలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి. రైతులకు ఇచ్చిన నోటీసులకి సంబంధించి రసీదులతో కూడిన రిజిస్టర్ కొనసాగించాలి.

## అనంతపురం గుంటూరు జాతీయ రహదారి విస్తరణతో

# భూముల ధరలకు రెక్కలు



- *సంతమాగులూరు బైపాస్ నమూనా ప్రతిపాదనలు రావడంతో పెరిగిన భూముల ధరలు*
- *మూడు ప్రతిపాదనలతో మూడు ముక్కలాడుతున్న రియల్ బ్రోకర్లు*



**అద్దంకి రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

అనంతపురం-గుంటూరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలంలో మండల కేద్రమైన సంతమాగులూరుతో పాటు పాతమాగులూరు మీదుగా బైపాస్ ప్రతిపాదన ఉండటం అందుకు అనుగుణంగా ఇటీవల హైవే అధారిటీస్ పేరుతో శాటిలైట్ బైపాస్ రోడ్డు నమూనా ప్రతిపాదనలు రావడంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. నిన్న మొన్నటివరకు ఎకరం రూ.10 లక్షలు కూడా పలకని భూములు గత పదిరోజులుగా ధరలు ఊపందుకుని రోజురోజుకు పెరుగుతున్నాయి. కాగా శాటిలైట్ ప్రతిపాదిత బైపాస్‌కు మూడు ప్రతిపాదనలు రావడంతో ఇప్పుడు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు మూడు ముక్కలాట ఆడుతున్నారు. ప్రతిపాదనల్లో సంతమాగులూరు, పాత మాగులూరు గ్రామాలకు తూర్పు దిక్కుగా ప్రతిపాదనకు మెదటి ప్రాధాన్యతనివ్వగా ప్రస్తుతం గ్రామంలో నుండి ఉన్న మర్గానికి రెండవ ప్రాదాన్యత, సంతమాగులూరు, పాతమాగులూరు గ్రామాలకు పడమరగా మూడవ ప్రతిపాదన ఏండటంతో చివరికి ఏ ప్రతిపాదనకు ఆమోదం లభిస్తుందోననే టెన్షన్ అందరిలోనూ ఉంది.కాగా సంతమాగులూరు, పాతమాగులూరు గ్రామాలకు తూర్పుగా ఉన్న ప్రతిపాదన రెండు మూడు ప్రతిపాదనలకన్నా దూరం ఎక్కువ 5 కిలో మీటర్లు వస్తున్నప్పటికి ఈ ప్రతిపాదిత సూచికలో 50 శాతం భూముల వరకు ప్రభుత్వ భూములు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఉన్నమార్గం కాని , మూడవ ప్రతిపాదిత సంతమాగులూరు, పాతమాగులూరు గ్రామాలకు పడమరగా చూపుతున్న ప్రతి పాదనలో దూరం 4కిలోమీటర్లు కాగా ఈ ప్రతిపాదనలో ప్రభుత్వ భూములు తక్కువగా ఉండటం, సంతమాగులూరు సాగునీటి చెరువు కు దగ్గరగా ఉండటం, దానితోపాటు భూములు చదునుగాకాకుండా బాగా పల్లుగా ఉండటం తదిత కారణాల వల్ల ఈనమూనాకు ఆమోదం తెలిపే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు విశ్లేషకుల అంచనా. ఇక ప్రస్తుతం ఉన్న మార్గం లో సంతమాగులూరు వద్ద ప్రమాదకర మలుపులు ఉండటం రోడ్డు ప్రక్కన విద్యా సంస్థలు ఉండటం తో ఈ మార్గాన్ని యధావిధిగా విస్తరించే అవకాశాలు కూడా తక్కువే అంటున్నారు.

**ఒక్కసారిగా భూముల ధరలకు రెక్కలు..**

అనంతపురం గుంటూరు జాతీయ రహదారి విస్తరణకు 219.80 కిలోమీటర్ల విస్తరణకు గాను రూ.5,417 కోట్లతో ప్రతిపాదనలు రావడం అందులో 15 బైపాస్‌లు ఉండగా వాటిలో బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలంలో సంతమాగులూరు ,పాతమాగులూరు రెండు గ్రామాల మీదుగా బైపాస్ ప్రతిపాదనలు ఉండటంతో సంతమాగులూరు, పాతమాగులూరు ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. గత నెల వరకు ఎకరం రు.10 లక్షలు కూడా పలకని సంతమాగులూరు తూర్పున ఉన్న భూముల ధరలు రోజు రోజుకు పెరుగుతూ ప్రస్తుతం ఎకరా రు.25 నుండి 30 లక్షలకు చేరాయి. బైపాస్ కు మూడు ప్రతిపాదనలు ఉండటంతో రియల్ బ్రోకర్లు అన్ని ప్రతిపాదిత ట్రైన్లకు తమకు అనుకూలంగా మలచుకుంటూ వారి మాయాజాలం ద్రర్శిస్తున్నారు.



## సర్వేలలో స్పష్టమైన పురోగతి ఉండాలి

- *సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండకుడదు*
- *ఫి.-4 సర్వేపకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్*

**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కట్టుకథలు చెబుతూ కాలక్షేపం చేస్తామంటే చూస్తూ ఊరుకోబోనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. కేవలం సచివాలయ ఉద్యోగులు ఇచ్చే నివేదికలపైనే ఆదారపడుకుండా మండల స్థాయి అధికారులు కూడా గ్రామల్లో పర్యటించాలని ఆమె స్పష్టం చేశారు. గురువారం యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఆమె సూడిగాలి పర్యటన చేశారు. కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాద్‌తో కలిసి ఆమె పర్యటించారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెంది అధికారులతో సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పరిస్దితిని బట్టి డిప్‌బోర్లు, ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని ఆమె అన్నారు. నీటి సరఫరాలో అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసు కుంటానని కలెక్టర్ హెచ్చరించారు. తాగునీటి నాణ్యత నిర్వహణలో నిర్లక్ష్యం ఉండరాదని క్లోరినేషన్‌తో పాటు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామల్లో తమకు తాగునీళ్ల లేవని ప్రజలు ఫిర్యాదులు ఆందోళన చేసే పరిస్దితి తలెత్తితే ఆయా మండలాల ఆర్.డబ్యూ.ఎస్.ఏ.ఈ.లతో పాటు ఎంపిడివోలపైనా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వం కూడా ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ఫిడ్ బ్యాక్ తీసుకుంటున్న విషయాన్ని అమె గుర్తు చేశారు.చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్ట చేశారు. అన్నిచోట్ల ఆయా కేంద్రాలను పదిరోజుల్లోగా పూర్తిస్దాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. పి-4సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కుబడిగా కాకుండా ఈ సర్వే ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. ఫారం పాండ్స్ ఆదేవిధంగా ఇంకుడుగుంతల ప్రాధాన్యాన్ని కూడా రైతులకు, ప్రజలకు వివరించి వీటిని నిర్మించుకునేలా చర్యలు తీసు కోవాలని ఆమె ఆదేశించారు. ఫారంపాండ్స్ నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించకుండా కచ్చితంగా పాటించాలని ఆమె అన్నారు. ఈ విషయంలో ఏపిఓలు,టెక్నికల్ అసిస్టెంట్లు



నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. మిస్సింగ్ సిటిజన్స్ సర్వే ఆధార్ కార్డులేని బాలలను గుర్తించి వారికి ఆధార్ కార్డులను మంజూరు చేసేలా తీసుకోవలసిన చర్యలను కూడా వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అన్ని మండల స్దాయి అధికారులు పాల్గొన్నారు.

## నగర పాలనతో పాటు ఇతర శాఖల్లో

# ఆప్కాస్ కలవరం

- *ఉద్యోగ భద్రత ఉండదని భయం*
- *ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్లో ఆందోళన*
- *మెరుగైన అవకాశం కల్పించాలని డిమాండ్*

**ఒంగోలు, ప్రభాతవార్త**

మున్సిపల్, పంచాయతీ రాజ్, ఇతర శాఖల్లోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులను ఎప్పుడు తొలగిస్తారో వారి స్థానంలో కొత్త వారిని ఎవరిని తెచ్చుకుంటారో, ఎన్ని నెలలకు జీతాలో ఇస్తారో అర్థమయ్యేది కాదు. కాంట్రాక్టు ఏజెన్సీల చేతుల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నందున వారికి ఉద్యోగ భద్రత గాలిలో దీపంలా మారింది. అయితే వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక గుడ్డిలో మెల్ల అన్నట్లుగా ఆప్కాస్(ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఆఫ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్) లో వారిని చేర్చారు. గతంలో కార్మికులకు ప్రైవేటు ఏజెన్సీలతో జీతాలు వస్తుండటంతో ఆప్కాస్ చేర్చాక ట్రెజరి నుంచి ప్రతి నెల టెంచన్‌గా వారి ఖాతాల్లో జీతాలు పడుతున్నాయి. పీఎఫ్, ఈఎస్ఐలు కూడా ప్రతి నెల సక్రమంగా వాటి ఖాతాలకు జమ అవుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు రాకపోయినా మిగతా వసతులన్ని సమకూరుతున్నాయి. ఆప్కాస్‌లో చేరిన వారికి ఒక వెబ్‌సైట్ క్రియేట్ చేసి ప్రతి నెల వారు పని చేస్తున్న ప్రభుత్వ శాఖ లఅధికారులు వారి జీతాల బిల్లులను అందులో నమోదు చేసి సీఎఫ్ఎంఎస్‌కు పంపి అక్కడ పాస్ చేసిన తరువాత ట్రెజరికి పంపగా ట్రెజరీ నుంచి నేరుగా వారికి జీతాలు ఇచ్చే వారు. వీరిని తొలగించాలన్నా, వారి స్థానంలో కొత్త వారిని చేర్చుకోవాలన్నా స్థానిక అధికారుల నుంచి, కలెక్టర్, ఇన్‌ఛార్జ్ మంత్రుల అనుమతులు తీసుకోవాల్సి ఉన్నందున ఉద్యోగ భద్రత ఏర్పడింది. దీనికి తోడు పర్మినెంట్ ఉద్యోగుల జీతాలతో వీరి జీతాలు లింక్ పెట్టి తొలుత ఆప్కాస్‌లోని వారి జీతాల బిల్లు పెట్టి అది ఆమోదం పొందిన తరువాతనే ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు చెల్లించేలా నిబంధనలు పెట్టడంతో ప్రతి నెల జీతాలు రావడంతో వారు ఆనందంగా విధులు నిర్వహించే వారు. ఆప్కాస్‌ను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం లోని మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో కలవరం మొదలైంది. ఇప్పటి వరకు తమ ఉద్యోగాలకు డోకా లేదు, ప్రతి నెల జీతాలువస్తుండగా ఆప్కాస్‌ను రద్దు చేస్తే తమకు ఉద్యోగ భద్రత ఉండదని ఆందోళన మొదలైంది. రాజకీయ



నాయకుల జోక్యంతో ఎప్పుడు ఎవరిని ఉంచుతారో, ఎవరిని తొలగిస్తారో, తమ జీతాలు సక్రమంగా వస్తాయా రావా అన్న ఆందోళనతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు దశల వారీగా ఆందోళన చేపడుతున్నారు. ఆప్కాస్ రద్దు చేస్తే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, లేదంటే ఆప్కాస్ కన్నా మెరుగైన విధానం ఏదైనా ఉంటే దానిని అమలు చేయాలని కోరుతున్నారు. అలా కాకుండా ఆప్కాస్ రద్దు చేసి కాంట్రాక్టు లైసెన్సులకు అప్పగిస్తే తమ ఉద్యోగానికి భద్రత ఉండదని, కాంట్రాక్టర్లకు అప్పగించకుండా అధికారుల పర్యవేక్షణలోనే ఉండాలని లేకపోతే దీనిపై ఇంతవరకైనా పోరాటాలు చేయకతప్పదంటున్నారు. ఒంగోలు నగర పాలక సంస్థలో సుమారు 400 మందికి పైగా ఆప్కాస్ ఉద్యోగులు ఉన్నారు. అందులో 70 మంది మేస్త్రీలను ఇటీవల తొలగించినట్లు సమాచారం. ఆప్కాస్‌లో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై స్థానిక అధికారుల నియంత్రణలో లేకుండా పోవడంతో చిన్నపాటి తప్పులు జరిగినా వారిని పై స్థాయిలో సరిచేయాల్సి ఉన్నందున అది వీలు పడటం లేదని కింది స్థాయి అధికారులు వాపోతున్నారు. కార్మికులు ఎవరైనా చనిపోయినా, లేక అనారోగ్యంతో విధులు నిర్వహించలేకపోయినా వారి స్థానంలో వారి వారసులకు అవకాశం ఇచ్చేందుకు ఆప్కాస్‌లో అవకాశం ఉండటం లేదు. జీతాలు తగ్గినా, పేర్లల్లో తప్పులు వచ్చినా వాటిని స్థానికంగా సరిచేయలేకపోతున్నందున ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే నష్టపోతున్నారని చెప్తున్నారు. ఆప్కాస్‌ను తొలగించ వద్దని, నేడో రేపో విజయవాడలో భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఆప్కాస్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు గత వైసీపీలో దళారుల వ్యవస్థకు అడ్డుకట్ట వేసి ఆప్కాస్ వ్యవస్థను పెట్టి డైరెక్టుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జీతాలు పడే విధంగా చర్యలు తీసుకున్నారు. గతంలో కాంట్రాక్ట్ ఏజెన్సీల ద్వారా ఉద్యోగ నియామకాల్లో వారి ద్వారా జీతాలు చెల్లించే వారు, వారు ఉద్యోగాన్ని బట్టి రూ.2వేల నుంచి రూ.5వేల వరకు ఒక్కో ఉద్యోగి దగ్గర ఏజెన్సీలు వసూళ్లు చేసేవారు, ఆ పద్ధతికి స్వస్తి చెప్పి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆప్కాస్ విధానాన్ని తెచ్చింది. దానిని కూటమి ప్రభుత్వం రద్దు పరిచి, మంత్రి మండలిలో రద్దు పరచాలని నిర్ణయం తీసుకోవడం మంచిది కాదని, పునరాలోచన చేయాలని, ఆప్కాస్ కన్నా మెరుగైన విధానం ఉంటే అమలు చేయాలి గాని, ఆప్కాస్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఏదీ ఏమైనా ఆప్కాస్ విధానం రద్దు చేస్తే జిల్లాలో సుమారు 25వేలకు పైగా ఉద్యోగులు రోడ్డున పడతారని తమను మానవతా దృక్పధంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లకు విన్నవించుకున్నారు.

## విద్యావంతులారా, మేధావులారా సమాజ శ్రేయస్సు కోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోండి - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

నరసరావుపేటలో మున్సిపల్ హైస్కూల్ నందు బూత్ నెంబర్ 373లో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ,టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ గురు వారం ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ఆరేళ్ల రాష్ట్రఅభివృద్ధి భవిష్యతుకు మీ ఓటు ఉత్తమిస్తుందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యావంతులైన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు విలువ తెలుసుకొని ప్రతి ఒక్కరు ఓటు వేయాలని అభివృద్ధికి బాటలువేయాలని ఆమె పిలుపునిచ్చారు.



# 6714 మంది రైతులకి పీఎం కిసాన్



దొనకొండ,ఫిబ్రవరి 28,(ప్రభాతవార్త
దొనకొండ మండలంలోని 6714 రైతు కుటుంబాలకి 19 వ విడత పీఎంకిసాన్ రెండవేల రూపాయల చొప్పున 1కోటి 34 లక్షల ఇరవై ఎనిమిది వేల రూపాయలు రైతుల బ్యాంకు అకౌంట్లకి జమ అయ్యినట్లు మండల వ్యవసాయ అధికారి యన్. లక్ష్మీ నారాయణ తెలియజేశారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా దొనకొండ లోని రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ ఈ విషయం తెలియజేశారు. రాని వారు ఆధార్ కార్డు లింక్ అయిన బ్యాంకు ఖాతా చెక్ చేసుకోవాలని కోరారు. ఇంకా జమ కానీ వారు ఒక వారం తరువాత ఆధార్ కార్డు తీస్కొని రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు. రైతుల ప్రయోజనార్థం రైతుల జాబితాని రైతుసేవా కేంద్రం లోని గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద ఉంచినట్టు తెలిపారు. ఇప్పుడు జమ అయిన రైతులందరు ఫార్మర్ ఐడి లు పొందాలని లేనిచో తర్వాత విడత డబ్బులు జమ కావని తెలిపారు.తర్వాత రైతులతో కలిసి మిరప, పొగాకు పంటల్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు రవి తేజ, కమల పాల్గొన్నారు.

# శివతత్వం, శివరాధన వల్ల కలిగే ఫలితాలు

**- వ్యాఖ్యాత పొన్నూరి వేంకట శ్రీనివాసులు**





ఒంగోలు ,ఫిబ్రవరి 27,(ప్రభాతవార్త
దేశంలోని శైవక్షేత్రాల్లో ఎక్కడ జరగని విధంగా భూకైలాసం అయిన శ్రీశైల పుణ్యక్షేత్రం మాత్రమే పాగాలంకరణ కార్యక్రమం జరుగుతుందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. శ్రీశైలంలో మహాశివరాత్రి సందర్భంగా అర్ధరాత్రి జరిగే పాగాలంకరణ మహోత్సవంలో ఆయన వ్యాఖ్యాతగా పాల్గొని శివతత్వం, శివరాధన వల్ల కలిగే ఫలితాలు, శ్రీశైల మహత్యం గురించి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తనతోపాటు ప్రముఖ వ్యాఖ్యతలు మహంతయ్య, హయగ్రీవాచార్యులు, గొగ్గి బలరామాచార్యులు పాల్గొని లింగోద్భవం, శివపార్వతుల కల్యాణం, నాలుగు యుగాలలో శివారాధన తదితర అంశాలపై వ్యాఖానం చేశారు. శివరాత్రి మహోత్సవాల స్పెషల్ అధికారి చంద్రశేఖర ఆజాద్ అనుసంధానంలో జరిగిన ఈ కార్యక్రమంలో బుట్టే పంచాంగ రచయిత బుట్టే వీరభద్ర దైవజ్ఞ, శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ మెంబరు మఠం విరూపాక్షయ్య పాల్గొని మాట్లాడారు. శ్రీశైల దేవస్థానం ఇ.ఒ ఎం.శ్రీనివాసరావు, శ్రీశైలప్రభ ఎడిటర్ అనిల్‌కుమార్, ప్రజాసంబంధాల అధికారి టి.శ్రీనివాసరావు కార్యక్రమాలను పర్యవేక్షి ంచారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా బ్రహ్మాచార్యులు వ్యవహరించారు.

# పోలీసు స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ




కొనకనమిట్ల, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త
మండల కేంద్రం కొనకనమిట్ల పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పలు రికార్డులను నిశితంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని ఏఎస్పై ముల్లా మహిముద్ కు సూచించారు. మహిళా సహాయక కేంద్రం, ఫిర్యాదుల స్వీకరణ విధానం , తదితర అంశాలను పరిశీలించారు. స్టేషన్ ఆవరణ పరిసరాల శుభ్రతపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కొనకనమిట్ల బస్టాండ్ సెంటర్లో దాతలు సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు చెడిపోయాయని వాటిని మరమ్మత్తులు చేస్తే ప్రయోజనం ఉంటుందని విలేకర్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాలు మరమ్మత్తులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ ట్రానన్స్ఫార్మర్ల చోరీలు మండలంలో అనేకం జరిగాయని విలేకర్లు చెప్పగా ఇప్పటికే వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో ఎస్సైలు దొంగల్ని గుర్తించి కేసులు నమోదు చేసినట్లుఆయన పేర్కొన్నారు. చోరీలు అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు



కొనకనమిట్ల, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త
కొనకనమిట్లలో గురువారం ఈవోఆర్డీ శ్రీదేవి పర్యవేక్షణలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా మురుగు కాలువల పక్కన, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించే పనులను పారిశుధ్య కూలీల ద్వారా చేపట్టారు. ఈ సందర్భంగా ఈవోఆర్డీ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని సూచించారు. వీరితో పాటు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఉన్నారు. పెద్దారికట్లలో కూడా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు.

# మార్చి 2 మండల సర్వసభ్య సమావేశం



వెలిగండ్ల, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త
మార్చి 2వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రామనబోయిన మహాలక్ష్మీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు శాఖల వారీగా పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి జడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు హాజరవుతారని తెలిపారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఉప్పుమాగులూరు, సోమవరప్పాడులో పొలం పిలుస్తోంది




బల్లికురవ, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త
మండలంలోని ఉప్పుమాగూరు, సోమవరప్పాడు గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యవసాయాధికారి కుమారి మొక్కజొన్న, నువ్వు పొలాలను సందర్శించి పలు సూచనలు చేయడం జరిగింది. తదుపరి రైతులతో మాట్లాడుతూ రబీ ఈపంట గడువు మార్చి3 వ తేదీతో ముగుస్తున్నందున ఈ కేవైసీ చేయని రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి పంట వివరాలు చేసుకొని, ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు. పీఎం కిసాన్ లబ్ది దారులై ఉండి రైతు గుర్తింపు సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ చేయించుకొనని రైతులు వీఏఏ లను కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధికి ఈ గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు హరికృష్ణ, హనుమనాయక్ పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు



పెద్దదోర్నాల, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త
మార్కాపురం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈనెల 27వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిస్తుంది. అందులో భాగంగా గురువారం దోర్నాల మండలం అయినముక్కల గ్రామ నందు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్లు, వెలుగు ఆఫీసు ఏపీఎం దర్శనం పోలయ్య పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ గృహబడ్జెట్, బ్యాంకు ఖాతా తెరవడం, సూక్ష్మ పొదుపు గురించి మాట్లాడటం జరిగింది. సేవింగ్ పథకాలైన పీపీఎఫ్, ఏపీవై, సుకన్య సమృద్ధి యోజన, ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌టీఏసీఎఫ్ఎల్ కౌన్సిలర్లు చాట్ల, యెహెజ్కేలు, ఆదం రవిబాబులు సిబిల్ స్కోర్, బాధ్యతాయుతమైన రుణాలు, డీఐసీజీసీ గురించి తెలియజేయడం జరిగింది. ఇద్దరు మహిళలు నెలవారి ఆదాయం కుటుంబ ఖర్చులు, ఖాతా తెరవడం గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని బ్యాంకులు మేనేజర్‌లు పాల్గొనడం జరిగింది. బిజినెస్ కరస్పాండెంట్, గ్రామంలోని సీసీలు, వీఓఏలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించండి

**- మున్సిపల్ టాక్స్ పేయర్ అధ్యక్షుడు ఓరుగంటి**






మార్కాపురం, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త
తాగునీటి సమస్య పరిష్కారానికి ముందు గానే ప్రణాళికలను రూపొందించి సమస్య తీవ్రతరం కాకుండా చూడాలని మార్కాపురం మున్సిపల్ టాక్స్ పేయర్ అండ్ వినియోగదారుల సంఘం అధ్యక్షుడు ఓరుగంటి మల్లిక్ మున్సిపల్ కమీషనర్ నారాయణరావుకు విన్నవించారు.న ద్వితీయ శ్రేణి మున్సిపాలిటీ కేంద్రంగా ఉన్న మార్కాపురం పట్టణం అభివృద్దిలో అన్ని రకాలుగా వెనుకబడి ఉందని అయినప్పటికి ప్రధానమైన తాగునీటి సమస్య మాత్రం పీడల వెంటాడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏడాది వేసవిలో తాగునీటి ఎద్దడి తీవ్రతరం కాకుండా పరిపాటిగా మారిందని, అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోర్డు పైపులైన్లు పూర్తి స్థాయిలో పని చేయడం లేదని కమీషనర్‌కు అందజేసిన వినతిపత్రంలో వివరించారు. గత ప్రభుత్వం ఆస్తి పన్నులను విపరీతంగా పెంచిందని, అయినప్పటికి పురప్రజలు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని 90 శాతం మంది ప్రజలు పన్నులను చెల్లిస్తున్నారని తెలిపారు.అన్ని రకాల పన్నులను ముక్కుపిండి వసూళ్ల చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు కనీస సౌకర్యాలు అయినటువంటి వీధి దీపాలు సైడు కాలువలు, రహదారులు, పైపులైన్ల ఏర్పాటు లాంటి కనీస సౌకర్యాలు కూడా ప్రజలకు కల్పించడం లేదని, కనీసం వేసవి ముదురుతున్న దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకొని మొరాయిస్తున్న బోర్లను బాగు చేయించి పైపులైన్లు మరమ్మత్తులు చేయించాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. మార్కాపురం మున్సిపాలిటీ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చే నాగార్జున సాగర్ జలాల దూపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు సమృద్ధిగా నీరు లేక అడుగంటిపోయిందని, గుండ్లకమ్మ నది నీరు కూడా ఇంకిపోయే దశలో ఉందని, తాగునీటి అవసరాల సమకూర్చే వనరులలో ముందుగానే గుర్తించి ఎదురయ్యే నీటి కష్టాలను తీర్చే దిశగా చర్యలు తీసుకోవాలని ఓరుగంటి మల్లిక్ సూచించారు.కొత్త ప్రభుత్వం కొలువుతీరి 9 నెలల కాలం గడుస్తుందని మార్కాపురం ప్రజలనీటి కష్టాలను తీర్చేవిషయంలో మొదటి నుండి దృష్టి సారించి పరిష్కారానికి కృషిచేయాలని ఆయన కోరారు.

# పొగాకులో అన్యపదార్థాల నిర్మూలనపై శిక్షణా కార్యక్రమం



పొన్నలూరు, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త
పొగాకు బోర్డు కందుకూరు ఒకటో వేలం కేంద్రం పరిధిలోని చవటపాలెం గ్రామంలో ఆకు రెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్, పొగాకులో అన్య పదార్థాల నిర్మూలన వంటి అంశాలపై రైతులకు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి ఎం.కిరణ్ మాట్లాడుతూ అడుగు ఆకులు వొదిలేసి పక్కానికి వచ్చిన వాటిని మాత్రమే రెలచాలి అని అన్నారు. ఆకు అల్లిక సమయంలో టార్పాలిన్ పట్టలు విడిగా వాడాలన్నారు. గ్రేడింగ్ సమయంలో బుట్టలను అందుబాటులో ఉంచుకొని అన్యపదార్థాలను అందులో వేయాలని చెప్పారు. బ్యారన్‌లో కురోమీటర్ వాడాలని, దీని వలన అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఇంకా బ్యారన్‌లో క్యూరింగ్ సమయంలో తీసుకోవాల్సిన మెలుకువలు, జాగ్రత్తల గురించి తెలియజేశారు. సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ శివకుమార్ మాట్లాడుతూ క్యూరింగ్‌ల వారీగా పొగాకు మండెలు పెట్టుకోవాలని, సంవత్సరం గ్రేడ్‌ల వారీగా మార్కెట్ ఉంటుంది. కాబట్టి బేల్స్ కూడా అలానే కట్టుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీపీఐ మేనేజర్ కుమారి, శ్రీలేఖ, పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అందాల రాముడు - అందువలన దేవుడు



ఒంగోలు కల్చరల్ ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)
తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రకాశం జిల్లా చీమకుర్తి సీతారామస్వామి మందిరంలో ప్రవచనంలో భాగంగా రామాయణం గురించి గురువారం సాయంత్రం ఏడుగంటలకు శ్రీరాముడు రామరాజ్యం విశిష్టతను అనే అంశం ప్రసంగించారు... మానవ జన్మ సార్థకతకు అనుసరించవలసిన ఆధ్యాత్మిక మార్గాలు, మోక్ష సాధనలో హనుమంతుడు ఆరాధన ప్రాముఖ్యత, నిశ్చల భక్తితో ఆరాధిస్తే భక్తవత్సలుడైన శ్రీరాముడుతన భక్తులను ఏ విధంగా అనుగ్రహిస్తాడు. శుభకరుడైన శ్రీరామచంద్రుడు లోకాలను ఉపద్రవాల నుండి ఎలా రక్షి ంచాడు. తనను రామభక్తులకు మోక్షమిచ్చి,తనలోఎలా లయం చేసుకొన్నాడు.ఇత్యాది అంశాలపై ఉదాహరణల సహితంగా వివరించారు.అనంతరం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ రామకృష్ణ సీతారామ మందిర కమిటి సభ్యులు రాము శర్మను సత్కరించారు.

# గ్రామాల్లో ఉపాధి పనులను వేగవంతం చేయండి



సంతనూతలపాడు, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త
సంతనూతలపాడు మండలంలో ఉపాధి పనులు నిర్వహనను వేగవంతం చేయాలని ఎంపీడీఓ డి.సురేష్‌బాబు ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి ఉపాధి సిబ్బందితో ఏరాపటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు సంప్రదించి ఉపాధి పనులను గుర్తించాలని ఎంపీడీఓ సురేష్‌భాబు వెల్లడించారు. ఉపాధి కూలీలను పనుల్లో పెంచాలన్నారు. ఎస్ఎస్ఎస్ గ్రూపులు ఏర్పాటు చేయాలన్నారు. మండలానికి 60 రైతు వారి కుంటలు మంజురైనట్లు వాటి స్టిమేట్‌లు సిద్ధం చేయాలన్నారు. గోకులం, పశువుల షెడ్డు నిర్మాణాలను నూరుశాతం పూర్తి చేయాలని ఎంపీడీఓ సురేష్‌బాబు వెల్లడించారు. గ్రామాల వారీగా ఉపాధి పనులపై ఎంపీడీఓ సురేష్‌భాబు ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ మండల ఏపీవో వాసంతి, ఈసీ బాబు, టీఏ, ఎఫ్ఏలు, సీఓఏలు పాల్గొన్నారు.

# రేషన్‌ను సక్రమంగా పంపిణీ చేయకపోతే చర్యలు







సంతనూతలపాడు, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త
నిత్యవసర వస్తువులను రేషన్ డీలర్లు ఎండీయు ఆపరేటర్లు కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయకపోతే ఈ మేరకు చర్యలు తీసుకోనున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ బి.రాజ్యలక్ష్మీ హెచ్చరించారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సంతనూతలపాడు మండల స్థాయి రేషన్ డీలర్లు, ఎండీయు ఆపరేటర్‌ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రేషన్ షాపులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ రాజ్యలక్ష్మీ పేర్కొన్నారు. అధిక ధరలకు రేషన్‌ను విక్రయిస్తే చర్యలు తీసుకోనున్నట్లు డీటీ హెచ్చరించారు. నాణ్యత లేని రేషన్‌ను కార్డులకు ఇవ్వరాదన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ ఉదయాన్నే ఆయా వాహనాల్లో ఎండీయు ఆపరేటర్లు రేషన్‌ను విక్రయించాలన్నారు. సంబంధిత డీలర్ వివరాలతో రేషన్‌కు సంబంధించి బోర్డులను విధిగా ఏర్పాటు చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ రాజ్యలక్ష్మీ పేర్కొన్నారు. రేషన్ షాపులకు సంబంధించి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకోనున్నట్లు డీటీ రాజ్యలక్ష్మీ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎఫ్ఐ వంశీ, రేషన్ డీలర్లు, ఎండీయు ఆపరేటర్లు పాల్గొన్నారు. మండలంలో 37 మంది రేషన్ డీలర్లు, 9 మంది ఎండీయు ఆపరేటర్లు ఉన్నారు. వీరిలో పర్మినెంట్లు రేషన్ డీలర్లు 12 మంది మాత్రమే ఉన్నారు.

# మైనంపాడులో పి-4ను పరిశీలించిన ఎంపీడీఓ సురేష్‌బాబు



సంతనూతలపాడు, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త
సంతనూతలపాడు మండలం మైనంపాడు సచివాలయం పరిధిలో బీసీ కాలనీలో గురువారం ఎంపీడీఓ డి.సురేష్‌బాబు పి-4 సర్వేను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయం, సిబ్బందికి ఎంపీడీఓ సురేష్‌బాబు పలు సూచనలు ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి రవికుమార్, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా పార్వతీ మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం



బల్లికురవ, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త
కైలాస వాసుడు, భక్తజన బాంధవుడు, దేవదేవుడైన మహాదేవుని కళ్యాణం కన్నుల పండుగగా కొనసాగింది. మండల కేంద్రమైన బల్లికురలో వేంచేసి ఉన్న పార్వతి మల్లేశ్వరస్వామి వారి కళ్యాణం మహోత్సవం గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహాశివరాత్రి ముగిసిన మరుసటి రోజు స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా స్వామివారి మూల విరాట్‌ను, ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకం అలంకరించారు. వేద పండితులు సుధీర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు కొనసాగాయి.ఈ సందర్భంగా మహాదేవుని భక్తులు చల్లగుండ్ల రాంబాబు, బైరపునేని అజయ్ కుమార్‌ల ఆధ్వర్యంలో 1500 మందికి అన్న సంతర్పణ కొనసాగింది.ఈ కార్యక్రమంలో బల్లికురవ, నక్కబొక్కలపాడు, కొత్తపాలెం,గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# అంగరంగ వైభవంగా నిర్మామహేశ్వరుని రథోత్సవం

**- పొదిలిలో పోటెత్తిన భక్తజనం - రథోత్సవంలో పాల్గొన్న ఎస్పీ దామోదర్**

**- దాతల సహకారంతో అన్నదానం - మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ కార్యక్రమం**



కొనకనమిట్ల, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త
దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పొదిలి పార్వతి సమేత నిర్మామహేశ్వర దేవస్థానంలో వమాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారాం మధ్యాహ్నం 1.30 గంటల నుండి ప్రారంభమైన రథోత్సవం 3గంటల వరకు అంగరంగ వైభవంగా జరిగింది. తొలుత మంత్రోచ్ఛరణలతో అర్చకులు పూజలు చేశారు. రథ చక్రాల కిందగుమ్మడి కాయలు పెట్టి రథాన్ని లాగే కార్యక్రమాన్ని ప్రారంబించారు. పూజా కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ దామోదర్, తహశీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డితో కలిసి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లకొండ విజయలక్ష్మి పాల్గొన్నారు. వీవో నర్రా నారాయణరెడ్డి ఆలయ మర్యాదలతో ఎస్పీకి స్వాగతం పలికారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఆలయ చైర్మన్ శామంతపూడి నాగేశ్వరరావు, టీడీపీ మండల పట్టణ కన్వీనర్లు మీగడ ఓబుల్‌రెడ్డి, కుద్దూస్, మాజీ టీడీపీ కన్వీనర్ ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాటూరి నారాయణ ప్రతాప్, కాటూరి పెద్దబాబు, ముస్లిం మైనార్టీ నాయకులు రసూల్, జనసేన నాయకులు వి.నాగరాజు పలువురు నాయకులు పాల్గొన్నారు. హర హరా అంటూ భక్తులు రథాన్ని లాగేందుకు పోటీ పడ్డారు. మహిళలు కూడా రథాన్ని లాగి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పొదిలి సెంటర్లో రథోత్సవానికి వచ్చిన భక్తులకు దాతలు మజ్జిగ, మంచినీళ్లు అందజేశారు. విశ్వనాథపురం, పాత బస్టాండ్, రథం రోడ్డు, చిన్న బస్టాండ్ సెంటర్లో కూడా అన్నదానం, అల్పాహారం కార్యక్రమాలు ఉచితంగా ఏర్పాటు చేశారు. గునుపూడి భాస్కర్, ఎరువులు పురుగు మందుల దుకాణదారులు, అఖిల గాండ్ల తెలుకుల సంఘం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పులిహోర, పెరుగన్నం భక్తులకు పంపిణీ చేశారు. దర్శి డీఎస్పీ లక్ష్మీ నారాయణ, సీఐలు 8 మంది ఎస్సైలు, పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పూజ కార్యక్రమంలో బీజేపీ మార్కాపురం ఇన్‌ఛార్జి పీవీ కృష్ణారావు, పొదిలి మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు. కాంతారా నృత్య ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది.

# మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



అర్ధవీడు, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త
అర్ధవీడు మండలం యాచవరం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. యాచవరం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో బ్రహ్మశ్రీ గురిజేపల్లి వెంకటేశ్వరశర్మ రచించిన శ్రీ రామలింగేశ్వరస్వామి దివ్య చరిత్ర అనే పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో యాచవరం సర్పంచ్ కారుమంచి పీరయ్య, బోయపాటి వెంకటేశ్వర్లు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పసి హృదయాన్ని ఆకట్టుకున్న 'వార్త' పత్రిక



అద్దంకి రూరల్ పిబ్రవరి 27, ప్రబాతవార్త
సరిగ్గా మూడు దశాబ్దాల క్రితం పురుడు పోసుకుని నాడు సంచలనాలకు వేదికగా ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో అత్యంత సర్కులేషన్ కలిగిన జాతీయ తెలుగు దినపత్రిక 'వార్త' ఆ తరువాత సమాచార వ్యవస్థలలో వచ్చిన వప్లవాత్మక మార్పుల నేపధ్యంలో కూడా నేటికి సమాజంలోని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతుంది. అద్దంకి బస్టాండులో ఐదేళ్ళ పసిపాప వార్త దిన పత్రికను చూడగానే అందులోని చిత్రాలను చూసేందుకు ముచ్చట పడిందంటే నేటికీ 'వార్త'కు ప్రజల్లో ఉన్న ఆదరణకు నిదర్శనంగా చెప్పడంలో ఎటువంటి సందేహంలేదు.

# రైతులకు నోటీసులు ఇచ్చిన వారి సమక్షంలోనే భూరీ సర్వే జరపాలి

**- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా**





పెద్దదోర్నాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త
రైతులకు నోటీసులు ఇచ్చి నిర్ణయించిన తేదీలలో వారి సమక్షంలోనే భూ రీ సర్వే నిర్వహించి నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా రెవెన్యూ అధికారులకు సూచించారు. పెద్దదోర్నాల మండలం చిన్న గుడిపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మార్కాపురం సబ్ కలెక్టరన సహదిత్ వెంకట్ త్రివినాగ్ కలిసి గురువారం రెవెన్యూ అధికారులు చేపట్టిన భూ రీ సర్వే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ వివాదస్పద భూములు, ఆన్‌లైన్‌లో ఉన్న భూములు, క్షేత్ర స్థాయిలో అనుభవ దారుల భూములను ఎలా సర్వే చేస్తారని, సర్వే విధానం ఏమిటని మండల తహశీల్దార్ కిన్నెర శాంతి, డిప్యూటీ తహశీల్దార్ సాలమ్మ, మండల సర్వేయర్లు పనిబేర సురేష్, కాశి రాములు, వెంకట్, రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వెబ్ ల్యాండ్‌లో ఒకరి పేరు, భూమి లో అనుభవం మరొకరు ఉన్నప్పుడు ఎలా సర్వే చేస్తారని, వారికి ఏ నోటీసు ఇస్తారని అడిగారు. సర్వే డిపార్టుమెంట్ అధికారులు భూములు గుర్తించి సర్వే త్వరగా పూర్తి చేయడానికి కృషి చేయాలని సర్వే ఏడి గౌస్ భాషను ఆదేశించారు. ముందస్తుగా రైతులకు నోటీసులు ఇవ్వాలి, నిర్ణయించిన తేదీలలో రైతుల సమక్షంలో భూ సర్వే జరగాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. నేషనల్ హైవే టోల్‌గేట్ స్థలాన్ని పరిశీలించారు. టోల్‌గేట్ నిర్మాణానికి సేకరించిన భూమిని రియల్ ఎస్టేట్ కోసం భూమిని కన్వర్షన్ చేసుకున్నప్పటికి వ్యవసాయ భూమి కింద తక్కువ ధరలతో నష్టపరిహారం మంజూరు చేశారని, అక్కడ టోల్‌గేట్ నిర్మాణం జరగకుండా ఆ భూ యజమానులు కోర్టులో కేసు వేశారు. దీంతో అక్కడ టోల్‌గేట్ నిర్మాణం ఆగిపోయింది. నిర్మాణం ఆగిపోయిన టోల్‌గేట్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం చిన్న దోర్నాల గ్రామానికి చేరుకున్న కలెక్టర్, సబ్ కలెక్టర్‌లు అక్కడ ట్యాంకర్ల ద్వారా మహిళలు బిందెలతో నీళ్లు పట్టుకుంటున్న కష్టాలను చూశారు. తాగునీటికి కష్టాలు లేకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అదికారులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న మంచినీటి పథకాలు ఎండిపోయాయని, ఇక్కడ రెండు వేల జనాభా ఉన్నారని, నాలుగు ఏజెన్సీల ద్వారా 20 మంచి నీటి ట్యాంకులను సరఫరా చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ప్రస్తుతం జాతీయ రహదారి విస్తరణ పనుల వలన మంచినీటి పైపులు ఏర్పాటు చేయడంలో జాప్యం జరుగుతుందని, ఆ పైపులైన్ త్వరగా వేస్తే సాగర్ జలాలను ఈ గ్రామానికి తీసుకురావచ్చునని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ బాల శంకరరావు, జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై కలెక్టర్ తమీమ్ అన్సారియా స్పందిస్తూ జాతీయ రహదారి ప్రాదికారిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ కన్నెర శాంతి, డిప్యూటీ తహశీల్దార్ సాలమ్మ, ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భ్రమరాంబికాదేవి, నేషనల్ హైవే నిర్మాణ సంస్థ మేనేజర్ రవీందర్‌రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పులిపాడు, ఉల్లగల్లు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

ముండ్లమూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త




ముండ్లమూరు మండల వ్యవసాయాధికారి ఎండీ ఫారూక్ ఆధ్వర్యంలో పులిపాడు, ఉల్లగల్లు గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ఫారూక్ మాట్లాడుతూ ఈ పంట రబీ 2024-25కు సంబంధించి మార్చి 3వ తేదీ వరకు నమోదు చేయడం జరుగుతుందని, మార్చి 5 నుండి 10వరకు గ్రామ సభలు నిర్వహించి సామాజిక తనిఖీ కొరకు రబీ పంట నమోదు జాబితాలను ప్రదర్శిస్తారని తెలియజేశారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మొదలు పెట్టిన రైతు విశిష్ట సంఖ్యలో అందరూ నమోదు చేసుకోవాలని తెలియజేశారు. కందులు కొనుగోలు కొరకు రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాల వద్ద రిజిస్టర్ చేసుకోవాలని తెలియజేశారు. పసుపుగల్లు పీఏసీఎస్ నందు ప్రభుత్వం వారు కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించారని రైతులు సరైన తేమ శాతంతో ఉన్న కందులను కొనుగోలు కేంద్రం వద్ద అమ్ముకోవచ్చని రైతులకు తెలియజేశారు. ఇందులో భాగంగా గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వరి మాగాణుల్లో అపరాలు, చిరుదాన్యాలను సాగు చేసుకోవాలి

దర్శి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త




రైతులు సాగు చేసిన పంటల దిగుబడులను నమోదు చేయాలని జిల్లా వ్యవసాయాదికారి ఎస్.శ్రీనివాసరావు సూచించారు. స్థానిక కేవీకేలో గురువారం వ్యవసాయ పరిశోధన స్థానం, దర్శి ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి అధ్యక్షతన వ్యవసాయాధికారులకు శిక్షణ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు వ్యవసాయ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. వేసవిలో వేసికో దగ్గ పంటల గురించి రైతులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వ్యవసాయ పరిశోధనాస్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.సంధ్యారాణి మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో నీటి ఎద్దడి సమస్య లేకుండా నీటి తడులు అందించాలని సూచించారు. వరి కోతల అనంతరం నీటి వసతి, నాగార్జున సాగర్ ఆయకట్టు ప్రాంతాలోన అపరాలు లేదా చిరు ధాన్యాల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. మొక్కజొన్న, నువ్వుల పంటల్లో చీడపీడల ఉధృతి గమనించి సకాలంలో సస్యరక్షణ చేపట్టాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన ఉద్యాన పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్రబాబు మిరప, కూరగాయల పంటల్లో ఆశించేచీడపీడలు, తెగుళ్ళ యాజమాన్యం గురించి వివరించారు. మామిడి తోటల్లో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతి, పురుగు తెగుళ్ళ నివారణ గురించి, చర్యల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాదరావు, జిల్లా వనరుల కేంద్రం, అదనపు వ్యవసాయ సంచాలకులు పి.రామమోహన్, దర్శి కేవీకే ఫోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, కృషి విజ్ఞాన కేంద్రం గృహ శాస్త్రవేత్తడాక్టర్ మానసలు మాట్లాడారు. గిద్దలూరు, మార్కాపురం, దర్శి, సింగరాయకొండ, ఒంగోలు అదనపు వ్యవసాయ సంచాలకులు వారి వ్యవసాయ సబ్ డివిజన్‌లో ఉన్న పంటల యొక్క విస్తీర్ణం, వర్షపాతం వివరాలు చీడపీడల సమస్యల గురించి వివరించా శాస్త్రవేత్తల ద్వారా సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే దర్శి శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ లీలా కృష్ణ,ప్రజనన శాస్త్రవేత్త హరిత,వివిధ వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట గుర్తింపు నమోదు కార్యక్రమం తనిఖీ

దర్శి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



దర్శి మండలంలోని దర్శి-4 రైతు సేవ కేంద్రాలను జిల్లా వ్యవసాయాధికారి ప్రకాశం జిల్లా వారు ఎస్.శ్రీనివాసరావు రైతు విశిష్ట గుర్తింపు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాదికారి వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వాలని నిర్ణయించడంతో రైతులందరూ నమోదు చేయించుకొనుటకు భూమి ఉన్న గ్రామాలకు వెళ్లి రైతు సేవ కేంద్రంలో విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఆ విధంగా చేయించుకున్న రైతులు మాత్రమే వివిధ ప్రభుత్వం పథకాలను అర్హులు తెలిపారు. ఈనెల 28వ తేదీ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు ఆఖరి తేదీ అని తెలిపారు. రైతు సేవ కేంద్రం సిబ్బందిని రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయలని సూచించారు. అలాగే పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు కే.బాలాజీ నాయక్ పాల్గొని రైతులు రైతు విశిష్ట సంఖ్య పొందాలని తెలిపారు. ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్‌బాబు, మండల వ్యవసాయాధికారి వి.బాలకృష్ణ నాయక్, రైతు సేవ కేంద్రం సిబ్బంది కంట కరుణ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేందర్ గెలుపు తథ్యం

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు

పామూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆళ్ల పేట రాజేంద్ర ప్రసాద్ గెలుపు నల్లేరు మీద నడకని ఎన్ని జరిగినా తీరు యువత అభిప్రాయం మేరకు ఉమ్మడి ఇండియా అభ్యర్థికి గెలుపుకు విశేషం కృషి చేశారని ఆయన తెలిపారు. మండలం బోట్ల గూడూరు చెందిన ప్రముఖ పారిశ్రామి కవేత్త జే ఆర్ కే ఫౌండేషన్ అధినేత రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ జనార్దన్ రావు వార్తా ప్రతినిధితో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికని నిన్నే ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధికి నిరుద్యోగ యువతకు చేపడుతున్న సంక్షేమ పథకాలు రాష్ట్రానికి అవసరమైన కార్పొరేట్ సంస్థలు రాబడికి విశేషం కృషి చేస్తుంటాం. నిరుద్యోగ యువతలో ఆలోచన మొదలైంది అన్నారు ఈనాడు చంద్రబాబు నాయుడు గవర్నమెంట్‌లో పల్లె సీమలు అన్ని రకాలుగా అభివృద్ధి చెంది కళకళలాడుతున్నాయన్నారు. గత ప్రభుత్వం బటన్ నొక్కి అమ్మఒడి నాన్న బుడ్డి అని మొత్తం దోచుకోవడం జరిగిందని కోటపాటి జనార్దన విమర్శించారు. అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు నాయుడికేచెదు చెందన్నారువిజనరీ కలిగిన సీనియర్ నాయకుడు రాష్ట్రాన్నిప్రగతిపదంలో నడిపించగల సత్తా ఉన్న ఏకైక నాయుడుగా జనార్దన్‌రావు చంద్రబాబు నాయుడిని అభివంచారు.

## చిన్నారి శరీరంపై వాతలు పెట్టడమా - డిబిఎస్ షీలా ఆగ్రహం


ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

స్కూల్లో చెప్పిన పాఠాలను చదివించేందుకు, హోమ్‌వర్క్ చేయించేందుకు ట్యూషన్ పెట్టించుకోవడం సహజం. స్థానికంగా ఓ ట్యూషన్ టీచర్ హోమ్ వర్క్ సరిగా చేయటలేదని చిన్నారి శరీరంపై వాతలు పెట్టడం సంచలనం రేపింది. ఇదే విషయమై డిబిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు షీలా మీడియాతో మాట్లాడుతూ కార్పొరల్ పనిష్‌మెంట్‌పై నిషేధం ఉన్నప్పటికి టీచర్‌లు పిల్లలపై ప్రతాపం చూపించడం శోచనీయమని, చిన్నారిపై వాతలు పెట్టిన ట్యూషన్ టీచర్‌ను పోక్సో చట్టం ప్రకారం కఠినంగా ఉంచాలన్నారు. ప్రైవేట్ ట్యూషన్స్ నిర్వహించే వారికి చట్టాలపై అవగాహన కల్పించాలని సంఘ పక్షాన కోరుతున్నామన్నారు.

## రైతాంగంపై దుష్ప్రచారం తిప్పికొట్టాలి

### - సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు

ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



దేశంలో రైతాంగ ఉద్యమాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుష్ప్రచారం తిప్పికొట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. స్థానిక మాదాల నారాయణస్వామి భవనంలో ఎస్‌కెఎం, కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో కె.హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని తాము డిమాండ్ చేస్తుంటే కేంద్రం అసంబద్ధంగా వ్యవహరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సాగిల పడటం శోచనీయం అన్నారు. రైతాంగ ప్రయోజనాలను దెబ్బతీయడం నిరసిస్తూ మార్చి 5న జిల్లా కేంద్రాలలో, 10న గుంటూరులో ధర్నా చేపడుతున్నామన్నారు. ఏపి రైతు సంఘం (సిపిఐ) జిల్లా కార్యదర్శి కె.వీరారెడ్డి మాట్లాడుతూ తగ్గిన జామాయిల్, సుబాబుల్ కర్ర ధరలకు నిరసనగా మార్చి 3న ఖమ్మంలో జరిగే ధర్నాకు మద్దతుగా ప్రకాశం, కృష్ణా, గుంటూరు జిల్లాల రైతులు ఉద్యమించాలన్నారు. సమావేశంలో ఏపి రైతు సంఘం (సిపిఎం) జయంతిబాబు, పమిడి వెంకట్రావు, ఎఐఎఫ్‌టియు ఎంఎస్ సాయి, విప్లవ రైతు సంఘం భీమవరపు సుబ్బారావు, అఖిల భారత రైతు కూలీ సంఘం సాగర్, పిడిఎస్‌యు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హౌస్ వైరింగ్ ఉచిత శిక్షణ

ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రూడ్ సెట్ నందు మార్చి 12 నుండి హౌస్ వైరింగ్ నందు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు శిక్షణకు అర్హులని, నెల రోజుల శిక్షణా కాలంలో ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పించబడుతాయని తెలిపారు. ఆసక్తి గల వారు 8309915577 సెల్ నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## అంగరంగ వైభవంగా స్వామి శాంతి కల్యాణం

చీమకుర్తి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పలు శివాలయాలలో బుధవారం రాత్రి స్వామివారి శాంతి కళ్యాణం ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగాయి. రామతీర్థం పుణ్యక్షేత్రంలోని మోక్ష రామలింగేశ్వర స్వామి దేవస్థానం, చీమకుర్తిలోని హరిహర క్షేత్రం, సాక్షి రామలింగేశ్వర స్వామి దేవస్థానం, నగరేశ్వర స్వామి దేవస్థానంలో ఈ వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. జ్యోతి లింగార్చన,లింగోద్భవ పూజలు నేత్ర శోభితంగా దేవ దేవుని కళ్యాణం జరిగాయి. హరిహర క్షేత్రంలో స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాలను శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు సమర్పించారు. రాత్రి జ్యోతిర్లింగార్చన,లింగోద్భవ



కాలంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహా రుద్రాభిషేకాలు వేద పండితులు వైభవంగా నిర్వహించారు. తదుపరి, మంగళహారతి, మంత్ర పుష్పము, అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితులు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జ్యోతి లింగార్చన వేద మంత్రాల ఘోషతో,శివ నామ స్మరణతో తో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శిద్దా పాండురంగ రావు దంపతులు, శి ద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సుధీర్ దంపతులు కుటుంబ సభ్యులతో కలసి జ్యోతి లింగార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జ్యోతి లింగార్చన కార్యక్రమంలో పాల్గొనడానికి భక్తులు పోటీలు పడ్డారు. దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. శిద్దా పాండురంగరావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు, స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాలు సమర్పించారు. శిద్దా పెద్ద బాబు దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు,చీమకుర్తికి చెందిన పలువురు దంపతులు స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు. సిద్ధ వారి వీధిలోని నగరేశ్వర స్వామి దేవస్థానం నందు స్వామి వారి కళ్యాణంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. అన్నదాన సంతర్పణ గావించారు. గురువారం సాయంత్రం ఈ ఆలయం నుంచి దేవుని ఉత్సవమూర్తులను ఉంచిన రథయాత్ర సిద్ధ వారి వీధి మెయిన్ రోడ్డు, ఇసుక వాగు సెంటర్ల మీదుగా కర్నూలు పండుగ సాగింది. మహిళలు కోలాటం వేసి,పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## నల్లబంగారం తరలించుకుపోతున్న స్మగ్లర్లు

పామూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

పామూరు మండలంతో పాటు సీఎస్‌పురం, వెలిగండ్ల మండలాల్లో బొగ్గు కేంద్రాలను అనుమతులు లేకుండా నిర్వహిస్తూ లక్షలు గడిస్తున్నారు. ఇందుకు స్థానిక ఫారెస్టు అధికారులు సహకారం అందిస్తున్నారు. నెలకు రూ.20వేల, రూ.25వేల వరకు లోడ్‌ను బట్టి వదిలేస్తున్నారు. ప్రతి బొగ్గు లోడ్‌కు పరిమిట్లు ఉండాల్సి ఉండగా నామమాత్రంగా ఒక లారికి పర్మిమిట్లు ఇస్తూ నిర్ధేశించిన ప్రదేశంలో కాకుండా ఇబ్బమొబ్బడిగా ఎక్కడబడితే అక్కడ చిల్లకర్ర, తుమ్మకర్రను తెగనరుకుతూ బొగ్గుగా చేసి లారీ లోడ్ లక్షలకు విక్రయిస్తున్నారు. బొగ్గు తయారికి పని చేసే కూలీలకు నామమాత్రంగా చెల్లిస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారు. పామూరు మండలంలో ఎన్ని బొగ్గు పర్మిట్లు ఉన్నాయి అని అడిగితే డీఆర్‌ఓలు నోళ్లు నమలుతున్నారు. ప్రతి నెల మామూళ్లు తీసుకుంటూ లక్షలాది రూపాయల చిల్లకర్రను స్థానిక పంచాయతీలకు, మండలాలకు చెందకుండా దోపిడికి గురి చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా మేల్కొని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చిల్లకర్రను వేలం పాట వేసి ఆయా పంచాయతీల అభివృద్ధికి వినియోగించుకోవాలని, పర్మిషన్ లేని బొగ్గు కాల్చే కేంద్రాలను పర్యవేక్షించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## కొబ్బరిబోండాల సుబ్బారావును సన్మానించిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కొబ్బరిబోండాల సుబ్బారావును ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం ఘనంగా అమరావతి మైదానంలో సన్మానించి అభినందించారు. కొబ్బరిబోండాల సుబ్బారావుకు రెండో వార్డులో ఎటువంటి పదవి లేకపోయినా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో 500 సభ్యత్వాలు చేయటం అభినందనీయం. తెలుగుదేశం పార్టీ నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీ ఉన్నతికి కృషి చేయాలని ఉగ్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు పాల్గొన్నారు.

## వీడియో గ్రాఫర్లు ఫొటోగ్రాఫర్ల యూనియన్ సమావేశం

టంగుటూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మండల కేంద్రమైన టంగుటూరు లోని కొండపి గ్రూప్లో గల కిరణ్ స్టూడియో నందు పొటోగ్రాఫర్ల సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా వీడియో గ్రాఫర్ సీనియర్ భాషా సలహాలు సూచనలే ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఫొటో గ్రాఫర్‌లు నైట్ ఫొటో ఫోగ్రాలు చేసుకుని వచ్చేటప్పుడు వారికి ఒక షెల్టర్ ఏర్పాటు చేసినట్లయితే మళ్ల ఈవెంట్ సమయానికి వెళ్ళడానికి ఫ్రెష్ అప్ అవ్వడానికి బయట ఊర్లో నుండి వచ్చే వారికి గాని బస్సు సౌకర్యం లేని వారికి గాని అలిసిపోయి ఉన్న వారికి సేద తీర్చుకొని మళ్లవెళ్ళడం ఉపయోగపడుతుందని ఈ సమావేశంలో తెలిపారు. అదే విధంగా ఫొటోగ్రాఫర్లందరికి ఇళ్ల స్థలాలు గ్రూపుల వారీగా రుణాలు తీసుకోవడానికి యూనియన్ ఉపయోగపడతాదని తెలియజేశారు. అనంతరం ప్రెసిడెంట్ రమేష్ మాట్లాడుతూ ఈ విషయం చర్చించుకుని అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకెళ్లి మన సమస్యను చెప్పుకున్నట్లయితే అది ఇచ్చే సలహాలు పాటించి రూములో ఏర్పాటు చేసుకుంటూ ప్రజా ప్రతినిధులను అధికారులకు జీ రూపంలో అందజేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు మదన్, వైస్ ప్రెసిడెంట్ శ్రీహరి అనిల్, సుధాకర్, సుబ్బారావు, లక్కం తోటి, పి.దేవదాసు, నాగరాజు, సాయి ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## అంగాల పరమేశ్వరి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు

టంగుటూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త





రావూరి సోమయ్య కాలనీలో ఉన్న అంగాల పరమేశ్వరి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పరిశీలించుకొని అందులో భాగంగా గురువారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించి నగరోత్సవం ప్రత్యేక పూజలు దామచర్ల సత్య ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదిశంక భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి పరమశిలయ్యారు. కోలాటాలు కేరళ నుంచి ప్రత్యేక బృందం విచ్చేసి కన్నులు ఆలపించేలాగా చెవులు ఆహ్లాదంగా వినీలాగా మేళ తాళాలు తోటి కార్యక్రమాలు కొనసాగించారు. అంగాల పరమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆదిశంకలో భక్తుల మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, బెల్లం ఓటయ్యలు పాల్గొన్నారు.

## ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సహకరించరా - టీచర్స్ గిల్డ్ ఆగ్రహం

ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

పాఠశాలల విలీనం తరువాత ఎయిడెడ్ ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏపి టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.వెంకట్రావు, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో వాపోయారు. మార్కాపురం ఆజాద్ ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఇద్దరు ఉపాధ్యాయులు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తుండగా ఎంఇఓ రిలీవ్ చేసి తర్లుపాడు ఎయిడెడ్ పాఠశాలలకు పంపగా యాజమాన్యం చేర్చుకోకపోవడం శోచనీయమన్నారు. ఎంఇఓ పరిధిలో సమస్యలు డిఇఓ వద్దకు తీసుకెళ్లడం సరికాదని, తీరు మార్చుకోకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

## గ్రామాభివృద్ధికి పూనుకున్న యువకులు.. శరవేగంగా సాగుతున్న పోలేరమ్మ తల్లి గుడి పనులు

ముండ్లమూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



ముండ్లమూరు మండలంలోని పూరిమెట్ల గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా నిర్మాణ దశలో ఆగిపోయిన గ్రామదేవత అయిన పోలేరమ్మ తల్లి గుడి పనులు వేశవేగంగా జరుగుతున్నాయి. గుడి నిర్మా పనులు ఎలాంటి ఆటకం లేకుండా సాగేందుకు ఆ గ్రామంలో ఉన్న విద్యావంతులు గ్రామ పెద్దలందరికిని ఏకం చేసి పనులు మొదలు కావడానికి ఆధ్యులయ్యారు. చదువుకున్న వారు తలచుకుంటే ఎలాంటి పనులు అయినా సరే చక్కబెట్టగలరని నిరూపించారు. రాజకీయాలకు ఆస్కారం లేకుండా గ్రామ పెద్దలు కూడా యువకులకు సహకరిస్తూ పెద్దరికాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారు. చుట్టు పక్కల గ్రామాల వారికి పూరిమెట్ల గ్రామం యువకులు ఆదర్శంగా నిలవడం ఆనందంగా ఉందని గ్రామస్తులు కొనియాడటం యువకులకు మరింత ఉత్సాహాన్ని నింపింది. ప్రభుత్వం తరుపున కూడా ప్రతి గ్రామంలో ఉన్న గుడుల నిర్మాణానికి 20 లక్షల నుంచి రూ.30లక్షల వరకు ఆర్థిక భరోసా ఇవ్వాలని గ్రామస్తులు, యువకులు కోరారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉచిత పరీక్ష సామాగ్రి పంపిణీ

కనిగిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత పరీక్ష సామాగ్రిని గురువారం పంపిణీ చేశారు. సుమారు పది వేల రూపాయల విలువైన ఎగ్జామ్ రైటింగ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్స్, ఎరేజర్లు, పాచులు మొదలైన పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరిలో ఉద్యోగ విరమణ చేస్తున్న సివిక్స్ అధ్యాపకులు చెన్నకేశవులు సౌజన్యంతో నిర్వహించారు. విద్యార్థులకు ఉపయోగపడే ఈ సహాయాన్ని అందించడం అభినందనీయమని ప్రిన్సిపాల్ రమణారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షలకు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా రాయాలని, పరీక్ష కేంద్రానికి ఉదయం 8.30గంటలకు చేరుకోవడం ద్వారా ఆందోళన తగ్గుతుందని సూచించారు. కళాశాల తరుపున సివిల్స్ అధ్యాపకుడు చెన్నకేశవులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు షేక్ కాశీం పీరా, కుమ్మరకుంట సురేష్, వి.రామరాజు, కోటి సాహెబ్, పీవీ రమణ, గురవమ్మ, సాయి, ఉమ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి గ్రౌండ్స్‌లో టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

కనిగిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం అమరావతి గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని బూత్ ఇన్‌ఛార్జీలకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్‌చార్జీలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఒక్కటై ముందుకు సాగుదాం, పార్టీని మరింతబలంగా నిలబెట్టుదాం అని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా పార్టీ బలోపేతం అవుతుందని, సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు సభ్యత్వ కార్డు అందజేయాలని సూచించారు. అలాగే మీకు ఎల్లవేళలా అండగా ఉంటాను, కనిగిరిని కనకపట్టణంగా తీర్చిదిద్దుకుందాం అని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సభ్యత్వం పొందిన వారందరికి కార్డులు పంపించడం జరిగిందని, వీటిని వెంటనే వారికి అందించాలనే విషయాన్ని మండల పార్టీ అధ్యక్షులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, మాజీ కౌన్సిలర్ బుల్ల బాలబాబు, మైనార్టీ నాయకులు గుడిపాటి ఖాదర్, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి, చింతం కిరణ్, దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, రాచమల్ల శ్రీనివాస్‌రెడ్డి, అంబటి శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ఎస్‌టీఆర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నిమ్మతోటలను పరిశీలించిన ఉద్యానశాఖాధికారిణి అంజలిబాయి

కనిగిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



కనిగిరి మండలం తుమ్మగుంట గ్రామంలో నిమ్మతోటలను ఉద్యానశాఖాధికారి ఎం.అంజలిబాయి గురువారం పరిశీలించారు. నిమ్మలో ఎక్కువగా వచ్చే ఆకుముడత, తెల్లపోలుసు, నల్లి పురుగుల గురించి వివరించారు. ఆకు ముడత ఆశించిన ఆకు పై తెల్లటి పొరలు వంకర తినకరాగా ఏర్పడి గజ్జి తెగులు ఆశించి ఆకులు రాలిపోతాయన్నారు. దీని నివారణకు వేపనూనె 10000 పీపీఎం 5 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఉధృతి కొనసాగినప్పుడు ప్రొఫెనోఫాస్ 2.మి.లీలీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. తెల్లపోలుసు పురుగులు నిమ్మచెట్ల కాండంపై వేల సంఖ్యలో ఆశించి సున్నం పూసినట్లుగా కనపడతాయి. వీటి నివారణకు కాండాన్ని కొమ్మలను గోనాపట్టతో రుద్ది, డైమిథోయేట్ 2.మిలీ లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.5 మి.లీ నీటికి కలిపి కాండం, కొమ్మలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే మంగు నివారణకు 3 గ్రాములు నీటిలో కరిగే గంధకం లేదా స్పైరోమేసిఫిన్ 0.8 మి.లీ గోళికాయ దశలో ఒక సారి, 20 రోజుల తరువాత రెండో సారి పిచాకిర చేయాలన్నారు. గజ్జి తెగులు నివారణకు గజ్జిని తట్టుకునే బాలాజీ రకాన్ని నాటుకోవాలన్నారు. తెగులు సోకిన కొమ్మలను కత్తిరించి స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము, బ్లైటాక్స్ 30 గ్రాములు 10 లీటర్ల నీరు వంతున కలిపి 20 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలన్నారు. అలాగే వేరుకుళ్ళు నివారణకు 1 శాతం బోర్డ మిశ్రమం లేదా మంకోజీబ్ లేదా క్యాబేండజిమ్ 1 గ్రాము లీటరు నీటిలో కలిపి చెట్ల మొదల్లో పోయాలన్నారు. వారం పది రోజుల తరువాత పశువుల ఎరువులో చేసిన ట్రైకోడెర్మాను 10 కిలోలు ప్రతి చెట్టుకు వేసుకోవడం వల్ల వేరుకుళ్ళు నుండి చెట్లను కాపాడుకోవచ్చన్నారు. అలాగే చెట్ల కాండంను బోర్డపేస్ట్‌ను పూయాలన్నారు. అలా పూయడం ద్వారా బంక కారు, కాండం పగుళ్ళను నివారించవచ్చన్నారు. ఇలా మిరప, నిమ్మ పంటలో సస్యరక్షణ చేయడం వల్ల పంటను కాపాడుకోవచ్చన్నారు. అలాగే వేసవిలో నీటి యాజమాన్య పద్దతులు పాటించాలని చెప్పారు. తేలికపాటి నీటి తడులు తక్కువ వ్యవధితో ఎక్కువ సార్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ఎస్‌కే మహబూబ్ ప్యారి, రైతులు పాల్గొన్నారు.

## పి-4 సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

### - ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య


పామూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు జరుపుతున్న పి-4 సర్వేను సమర్థవంతంగా నిర్వహించి పామూరు మండలాన్ని అగ్రస్థానంగా నిలపాలని ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య కోరారు. గురువారం నాడు మండలంలోని రావిగుంటపల్లి, మార్కొండపురం, భూమిరెడ్డిపల్లి ప్రాంతాల్లో పి-4 సర్వే జరుగుతున్న తీరుపై సందర్శించారు. సచివాలయ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ సర్వే వల్ల ప్రతి కుటుంబ వాస్తవ స్థితిగతులు తెలుసుకోవచ్చన్నారు. తద్వారా ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలకు పేద కుటుంబాలు అర్హత సాధిస్తారని అన్నారు. ఈయన వెంట ఒగ్గంపల్లి కార్యదర్శి ఇండ్లా హరినారాయణ ఉన్నారు.

## సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి - ఎంపీడీఓ

పామూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



సచివాలయ ఉద్యోగులు ప్రజలకు జావాబుదారిగా ఉంటూ బాధ్యతగా ఉంటూ ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య కోరారు. మండలంలోని వగ్గంపల్లి, చట్టుమడుగు సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పిల్లలను ఆధార్ నమోదులో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సచివాలయ రికార్డులను పరిశీలించి హాజరును ప్రత్యేకంగా పరిశీలించారు. సమయానికి సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో లేని పక్షంలో చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. మధ్యాహ్నం 3గంటల నుంచి 5 వరకు ఎన్ని పనులు ఉన్నా గ్రీవెన్‌సెల్‌లో అందుబాటులో ఉండాలని సూచించారు. సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం సచివాలయాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు పనితీరు మెరుగుపరుచుకోవాలని కోరారు. అంగన్‌వాడీ పనితీరు మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఇండ్లా హరినారాయణ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన జెసి

చీమకుర్తి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



చీమకుర్తి పురపాలక సంఘం పరిధిలో గల అన్న క్యాంటీన్ ను జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాంటీన్ లోని ఆహారం నాణ్యతను పరిశీలించి, అక్కడికి వచ్చిన ప్రజలను నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్ని గంటలకు క్యాంటీన్ ప్రారంభించాలి, క్లియరెన్స్ వంటి ఫీడ్ బ్యాక్ లను క్యూ ఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణ, మరియు చీమకుర్తి ఎమ్మార్వో బ్రహ్మయ్య అధికారులు వెంట ఉన్నారు.

28-2Pg5fBGOL.qxd:28-2Pg5fBGOL.qxd 01/01/01 9:44 AM Page 1



# అక్రమవలసదారులంతా క్రిమినల్సే: కేంద్రమంత్రి ఖట్టర్



**ఛండీగర్, ఫిబ్రవరి 27:** అమెరికాలో అక్రమ వలసదారులుగా ముద్రపడి ఆదేశ విమానంలోనే భారత్‌కు వచ్చిన వలసదారులను నేరస్తులని వారంతా క్రిమినల్స్ అని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు సర్వత్రా విమర్శలు ఎదురవుతున్నాయి. వారిపట్ల మనం ఎంతమాత్రం సానుభూతి చూపించ కూడదని కూడా చేసిన వ్యాఖ్యలు వైరల్ కావడంతో ఆయనపై మండిపడుతున్నారు. ఎవరు ఏదేశంలో అక్రమంగా ప్రవేశించినా వారంతా క్రిమినల్సే నని వారిపట్ల మనం సాను భూతి చూపించాల్సి న అవసరం లేదన్నారు. మనం వారిస్తున్న కొందరు ఆదేశానికి ఇలా అక్రమ రూట్లలో వెళుతున్నారని ఇదొక డ్రగ్స్ అలవాటులా మారిందని అలాంటివారిపట్ల మనం ఎందుకు సానుభూతి చూపించాలని మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రశ్నించారు. అమెరికాలో అక్రమవలసాదరులపట్ల అక్కడి పోలీసులు అనుసరించిన వైఖరిపై ప్రశ్నించిన మీడియాకు మంత్రి ఈతరహాలో వ్యాఖ్యలు చేయడం విస్మయం కలిగించింది. తిరిగి వచ్చిన వారికి ఎలా పునరావాసం కల్పించాలన్నది కూడా ఇపుడు చిక్కుసమస్యగానే ఉంటుందన్నారు. ఏ రూటులో వారిని వెనక్కి పంపించినా ఇపుడు వారికి పునరావాసం కల్పించడం మన బాధ్యత అని ఖట్టర్ అన్నారు. అమెరికాలో పత్రాలులేని భారతీయులపట్ల అనుసరిస్తున్న ఆమానవీయ చర్యలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జోక్యంచేసుకోమని చెప్పడంపై నిరసనలు వ్యక్తం అవుతున్న సంగతి తెలిసిందే.

ఈక్రమంలోనే మంత్రి ఖట్టర్‌చేసిన వ్యాఖ్యలు ఇపుడు బిజెపిపై వ్యతిరేకతను పెంచుతున్నాయి. మొత్తం ఇప్పటి వరకూ 333 మంది అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపించేసింది. వీరిపట్ల అమెరికా మానవహక్కుల ఉల్లంఘనకు పాల్ప డిందని, అయినా కేంద్రంజోక్యం చేసుకో లేదన్న వాదనలు వస్తున్నాయి. హర్యానాలోని కర్నాల్ ప్రాంతం సమీపంలోని డబ్రీ గ్రామం నుంచే 300 మంది యువత ఇలా డంకీ రూటులోనే వెళ్లారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో తాను ఆగ్రామం సందర్శించి ఆశ్చర్యానికి లోనయ్యానన్నారు. ఆగ్రామంలో ఒకే ఒక్క వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నాడన్నారు.

ఇలా డంకీ రూట్లలో వెళ్లడం అనేది చట్ట విరుద్ధమని, తిరిగి వస్తారన్న గ్యారంటీ కూడా ఉండదన్నారు. వచ్చేనెల 2వ తేదీ మున్సిపల్ ఎన్నికల ఓటింగ్‌ఉన్న క్రమంలో ఖట్టర్ వ్యాఖ్యలు ప్రభావం చూపిస్తాయని బిజెపి భావిస్తోంది. మొత్తం 113 మంది అక్రమంగా వలసలు వెళ్లా రని వారంతా వెనక్కి వచ్చారు. హర్యానాలోని అంబాలా, కురు క్షేత్ర, కర్నాల్, కైథాల్, హిసార్ ప్రాంతాలకు చెందినవారే ఉన్నారు. ఒక్కొక్కరూ 40 లక్షలు, 70 లక్షలుకూడా వెచ్చించారు. ఇద్దరు మైనర్ల కోసం కురుక్షేత్రలోని ఒక కుటుంబం 1.20 కోట్లరూపాయలు వెచ్చించిం దంటే అమెరికా పిచ్చి ఏస్థాయిలో ముదిరి పోయిందోనని తెలుస్తోంది.



# చంద్రునిపైకి డ్రోన్!

## ఓ ప్రైవేటు కంపెనీ అరుదైన ప్రయోగం

**కేప్ కెనవెరాల్, ఫిబ్రవరి 27:** అంతరిక్ష రేసులో ప్రైవేటు భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసేందుకు అమెరికా కీలక చర్యలు చేపడు తోంది. మరోసారి మానవసహిత జాబిల్లి యాత్ర చేపట్టేందుకు సిద్ధమైన నాసా.. అంతకంటే ముందు చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్‌కు వరుసగా ప్రయోగాలు చేస్తోంది. తాజాగా చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద దిగేలా ఓ ప్రైవేట్ కంపెనీ అభివృద్ధి చేసిన లూనార్ ల్యాండర్‌ను ప్రయోగించింది. దీని ద్వారా జాబిల్లిపై సూర్య కిరణాలు ఎన్నడూ పడని ఓ బిలంపైకి డ్రోన్‌ను పంపించేందుకు ప్రణాళిక చేసింది.

ఇంట్యూటివ్ మెషీన్స్ సంస్థ అభివృద్ధి చేసిన అథీనా ల్యాండర్‌ను స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్‌లో పంపించింది. నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి దూసుకెళ్లిన ఈ రాకెట్.. మార్చి 6న చంద్రుడి ఉపరితలంపై దిగేలా రూపొందించారు. 15 అడుగుల ఎత్తయిన ఈ అథీనా ల్యాండర్.. దక్షిణధ్రువానికి 100మైళ్ల దూరంలో ల్యాండ్ అయ్యేలా లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ ప్రాంతం జెట్ బ్లాక్ బిలానికి కేవలం 400 మీటర్ల దూరంలోనే ఉంటుంది.

చంద్రుడిపై సూర్యకిరణాలు ఎన్నడూ పడని ప్రాంతంగా జెట్ బ్లాక్ బిలాన్ని అభివర్ణిస్తారు. ఈ బిలంపైకి 'గ్రేస్' అనే డ్రోన్‌ను పంపించడమే అథీనా ల్యాండర్ మిషన్ లక్ష్యం. కంప్యూటర్ ప్రోగ్రామింగ్ దిగ్గజం గ్రేస్ హోపర్ గుర్తుగా ఈ డ్రోన్‌కు ఆయన పేరు పెట్టారు. మూడు అడు గులు ఉంటే ఈ డ్రోన్.. జాబిల్లి ఉపరితలంపై మూడు కీలక పరీక్షలు నిర్వహించనుందట. ఇందులో హైడ్రోజన్ ఫ్యుయెల్డ్ థ్రస్టర్లను ఉపయోగించారు. దీంతో డ్రోన్ ఎగురుతుంది. నావిగేషన్ కోసం కెమెరా, లేజర్లను ఏర్పాటు చేశారు. డ్రోన్ ఎగురుతుండగా దీనిలోని పరికరాలు జాబిల్లి ఉపరితలాన్ని అన్వేషిస్తాయి.

ఈ ల్యాండర్‌తోపాటు ఫాల్కన్ 9 రాకెట్‌లో లూనార్ ట్రయల్‌బ్లేజర్ స్పేస్‌క్రాఫ్ట్‌ను కూడా నాసా చంద్రుడిపైకి పంపించింది. ఇది చంద్రుడి కక్ష్యలో తిరుగుతూ జాబిల్లిపై నీడ జాడను అన్వేషిస్తుందని నాసా వెల్లడించింది.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమాలో భారతీయ విద్యార్థిని

## అత్యవసర వీసా కోసం తండ్రి దరఖాస్తు

## అనుకూలంగా స్పందించిన అమెరికా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** కోమాలో ఉన్న భారతీయ విద్యార్థిని కుటుంబం అభ్యర్థనపై అమెరికా నుంచి స్పందన వచ్చింది. భారత ప్రభుత్వం సంప్రదింపుల నేపథ్యంలో వీసా ఇంటర్వ్యూకు యూఎస్ అవకాశం కల్పించింది. వీసా కోసం బాధితురాలి తండ్రి చేస్తోన్న ప్రయత్నాలు తమ దృష్టికి రావడంతో భారత విదేశాంగ శాఖ అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అగ్రరాజ్యం సానుకూలంగా స్పందించింది. వీసా లేక అత్యవసర ప్రయాణానికి అనుమతి ఇవ్వాలంటూ భారత విదేశాంగశాఖకు చెందిన అమెరికా విభాగం అక్కడి ప్రభుత్వాన్ని సంప్రదించినట్లు సమాచారం. కాలిఫోర్నియా యూనివర్సిటీలో పిజీ చేస్తోన్న నీలమ్ శిండే ఫిబ్రవరి 14న రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. కారు ఢీ కొనడంతో శిండే తల, ఛాతి భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఉంటున్న ఆమె కుటుంబానికి ఫిబ్రవరి 16న ఈ విషయం తెలిసింది. నీలమ్ తండ్రి వెంటనే వీసా కోసం దరఖాస్తు చేసుకున్నా అది ఇంకా పెండింగ్‌లోనే ఉంది. ఎన్‌సిపి ఎంపి సుప్రియాసూలె చేసిన పోస్టు ద్వారా ఆ కుటుంబం ఆవేదన అందరి దృష్టికి చేరింది. నీలమ్ శిండే అనే విద్యార్థి యుఎస్‌లో ప్రమాదానికి గురై అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా కుమార్తె వద్దకు వెళ్లేందుకు ఆమె తండ్రి ప్రయత్నిస్తున్నారు. ఆయన అత్యవసర వీసా కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయనకు సహాయం చేయాలని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్, భారత దౌత్య కార్యాలయాన్ని కోరుతున్నా అని ఎంపి సుప్రియా సూలె ఎక్స్ వేదికగా కోరారు.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 266 | | | పట్టా | 0.06 | ఇతరులు | 681 | 676 | 681/బి | 678 | |
| 267 | 679-2 | 0.57 | పట్టా | 0.41 | నల్లవుల రాముడు (తిరుపతి) | 681 | 676 | 681/బి | 678 | |
| 268 | | | పట్టా | 0.16 | ఇతరులు | 681 | 676 | 681/బి | 678 | |
| 269 | 680 | 0.78 | పట్టా | 0.05 | నల్లవుల యర్రయ్య (వెంకట సుబ్బయ్య) | 681/ఎ | 772/సి | 733 | 681/ఎ | |
| 270 | | | పట్టా | 0.40 | ఇతరులు | 681/ఎ | 772/సి | 733 | 681/ఎ | |
| 271 | 681/B | 0.42 | పట్టా | 0.21 | కొల్లిలింగమ్మ (నాగులు) | 681/ఎ | 679 | 681/ఎ | 682 | |
| 272 | | | పట్టా | 0.21 | కొల్లి అధినారాయణ (జంగయ్య) | 681/ఎ | 679 | 681/ఎ | 682 | |
| 273 | 685-1 | 0.52 | పట్టా | 0.52 | ఇతరులు | 686 | 674 | 684 | 704 | |
| 274 | 685-2 | 1.88 | పట్టా | 0.33 | వనపాల వెంకమ్‌రాజు (పిచ్చిరాజు) | 686 | 674 | 684 | 704 | |
| 275 | | | పట్టా | 0.21 | గడ్డగుంట మాలకొండయ్య (చిన మాలకొండయ్య) | 686 | 674 | 684 | 704 | |
| 276 | | | పట్టా | 1.34 | ఇతరులు | 686 | 674 | 684 | 704 | |
| 277 | 686-1 | 0.62 | పట్టా | 0.62 | మేకల శ్రీదేవి | 686 | 674 | 684 | 704 | |
| 278 | 686-2 | 1.78 | పట్టా | 0.70 | నిమకాయల హజరతమ్మ | 686 | 674 | 684 | 704 | |
| 279 | | | పట్టా | 1.08 | ఇతరులు | 686 | 674 | 684 | 704 | |
| 280 | 689 | 0.29 | పట్టా | 0.16 | స్వర్ణ చెంచమ్మ (కొండయ్య) | 690 | 694 | 688 | 693 | |
| 281 | | | పట్టా | 0.13 | బొల్లాపల్లి మల్లికార్జున (కొండయ్య) | 690 | 694 | 688 | 693 | |
| 282 | 690-1 | 0.67 | పట్టా | 0.67 | స్వర్ణ చెంచమ్మ (కొండయ్య) | 719 | 689 | 720 | 691 | |
| 283 | 690-2 | 0.24 | పట్టా | 0.24 | బొల్లాపల్లి మల్లికార్జున (కొండయ్య) | 719 | 689 | 720 | 691 | |
| 284 | 690-3 | 0.20 | పట్టా | 0.20 | బొల్లాపల్లి మల్లికార్జున (కొండయ్య) | 719 | 689 | 720 | 691 | |
| 285 | 690-4 | 0.13 | పట్టా | 0.13 | బొల్లాపల్లి మల్లికార్జున (కొండయ్య) | 719 | 689 | 720 | 691 | |
| 286 | 692-1 | 0.66 | పట్టా | 0.66 | షేక్రసూల్ సాహెబ్ (ఖాజా సాహెబ్) | 691 | 693 | 693 | 697 | |
| 287 | 692-2 | 0.26 | పట్టా | 0.26 | నిమ్మకాయల సుశీలమ్మ (రమణయ్య) | 691 | 693 | 693 | 697 | |
| 288 | 698 | 0.58 | పట్టా | 0.40 | నిమ్మకాయల శిరీష (రవికుమార్) | 691 | 699 | 693 | 717 | |
| 289 | | | పట్టా | 0.15 | నల్లవుల వెంకటేశ్వర్లు (సోమయ్య) | 691 | 699 | 693 | 717 | |
| 290 | | | పట్టా | 0.03 | ఇతరులు | 691 | 699 | 693 | 717 | |
| 291 | 716 | 4.10 | పట్టా | 2.05 | చవల శివకుమారి (శివప్రసాద్) | 713 | 715 | 718 | 714 | |
| 292 | | | పట్టా | 1.025 | బొల్లాపల్లి మనోజ్ కుమార్ (మాలకొండయ్య) | 713 | 715 | 718 | 714 | |
| 293 | | | పట్టా | 1.025 | బొల్లాపల్లి శ్రీలక్ష్మి (రమణయ్య) | 713 | 715 | 718 | 714 | |
| 294 | 721 | 3.64 | పట్టా | 0.33 | నల్లవుల వెంకటేశ్వర్లు (వెంకట సుబ్బయ్య) | 722 | 684 | 682 | 720 | |
| 295 | | | పట్టా | 0.20 | నల్లవుల యానాదులు (వెంకట రామయ్య) | 722 | 684 | 682 | 720 | |
| 296 | | | పట్టా | 0.07 | ఇతరులు | 722 | 684 | 682 | 720 | |
| 297 | | | పట్టా | 0.99 | ఇతరులు | 722 | 684 | 682 | 720 | |
| 298 | 724-1 | 0.75 | పట్టా | 0.66 | ఇతరులు | 723 | 647 | 722 | 725 | |
| 299 | 724-2 | 2.48 | పట్టా | 0.08 | పర్రే మురాజ్ (కొండయ్య) | 723 | 647 | 722 | 725 | |
| 300 | | | పట్టా | 0.41 | ఇతరులు | 723 | 647 | 722 | 725 | |
| 301 | | | పట్టా | 0.30 | దేవబోయిన పుష్పమ్మ (సుబ్బయ్య) | 723 | 647 | 722 | 725 | |
| 302 | | | పట్టా | 0.26 | మరుబోయెన కమలమ్మ (యానాది) | 723 | 647 | 722 | 725 | |
| 303 | | | పట్టా | 0.37 | ఇతరులు | 723 | 647 | 722 | 725 | |
| 304 | 724-3 | 0.36 | పట్టా | 0.36 | గడ్డగుంట వెంకయ్య (పెద్ద మాల కొండయ్య) | 723 | 647 | 722 | 725 | |
| 305 | 725 | 2.74 | పట్టా | 0.50 | పర్రే యానధమ్మ (రమణయ్య) | 726 | 724 | 723 | 725 | |
| 306 | | | పట్టా | 0.52 | సమ్మాని జయమ్మ (శ్రీరామాచారి) | 726 | 724 | 723 | 725 | |
| 307 | | | పట్టా | 0.29 | ఇతరులు | 726 | 724 | 723 | 725 | |
| 308 | 726-1 | 0.61 | పట్టా | 0.25 | దేవబోయిన కృష్ణమూర్తి (వెంకయ్య) | 727 | 647 | 725 | 728 | |
| 309 | | | పట్టా | 0.15 | కుట్టుబోయిన లక్ష్మీకాంతమ్మ (వెంకటేశ్వర్లు) | 727 | 647 | 725 | 728 | |
| 310 | | | పట్టా | 0.21 | పొంకం శేషమ్మ (రమణయ్య) | 727 | 647 | 725 | 728 | |
| 311 | 726-2 | 0.85 | పట్టా | 0.32 | ఇతరులు | 727 | 647 | 725 | 728 | |
| 312 | | | పట్టా | 0.07 | కుట్టుబోయిన లక్ష్మీకాంతమ్మ (వెంకటేశ్వర్లు) | 727 | 647 | 725 | 728 | |
| 313 | 726-3 | 1.60 | పట్టా | 0.27 | దేవబోయిన కృష్ణమూర్తి (వెంకయ్య) | 727 | 647 | 725 | 728 | |
| 314 | | | పట్టా | 0.10 | దేవబోయిన సుబ్బారావు (వెంకయ్య) | 727 | 647 | 725 | 728 | |
| 315 | | | పట్టా | 0.28 | ఇతరులు | 727 | 647 | 725 | 728 | |
| 316 | | | పట్టా | 0.37 | కుట్టుబోయిన లక్ష్మీకాంతమ్మ (వెంకటేశ్వర్లు) | 727 | 647 | 725 | 728 | |
| 317 | | | పట్టా | 0.10 | ఇతరులు | 727 | 647 | 725 | 728 | |
| 318 | 727 | 0.11 | ఇనామ్ | 0.08 | ఇతరులు | 727 | 647 | 725 | 728 | |
| 319 | 729 | 0.23 | ఇనామ్ | 0.23 | వేజళ్ల సత్యవతి (సాంబమూర్తి రాజు) | 730 | 728 | 728 | 641 | |
| 320 | 730-1 | 1.02 | పట్టా | 0.25 | కామంచి నిర్మల (సుబ్బారావు) | 731 | 728 | 723 | 641 | |
| 321 | | | పట్టా | 0.26 | దేవబోయిన శంకరయ్య (పున్నయ్య) | 731 | 728 | 723 | 641 | |
| 322 | | | పట్టా | 0.51 | ఇతరులు | 731 | 728 | 723 | 641 | |
| 323 | 730-2 | 0.32 | పట్టా | 0.04 | దేవబోయిన శంకరయ్య (పున్నయ్య) | 731 | 728 | 723 | 641 | |
| 324 | | | పట్టా | 0.24 | ఇతరులు | 731 | 728 | 723 | 641 | |
| 325 | 730-3 | 0.27 | పట్టా | 0.27 | ఇతరులు | 731 | 728 | 723 | 641 | |
| 326 | 731-1 | 0.42 | పట్టా | 0.42 | మాలపాటి నాగమల్లేశ్వరి (రమణారావు) | 732 | 730 | 733/బి | 640 | |
| 327 | 731-2 | 0.31 | పట్టా | 0.21 | కామంచి నిర్మల (సుబ్బారావు) | 732 | 730 | 733/బి | 640 | |
| 328 | | | పట్టా | 0.10 | ఇతరులు | 732 | 730 | 733/బి | 640 | |
| 329 | 731-3 | 0.97 | పట్టా | 0.24 | మద్దెన సుబ్బారావు (వెంకట స్వామి) | 732 | 730 | 733/బి | 640 | |
| 330 | | | పట్టా | 0.18 | ఇతరులు | 732 | 730 | 733/బి | 640 | |
| 331 | 732-1 | 1.14 | పట్టా | 0.04 | ఇతరులు | 922 | 731 | 733/బి | 640 | |
| 332 | | | పట్టా | 1.10 | గడ్డగుంట సుశీల (గడ్డగుంట) | 922 | 731 | 733/బి | 640 | |
| 333 | 732-2 | 0.72 | పట్టా | 0.46 | వర్ధినేని మహేష్ కుమార్ (వర్ధినేని) | 922 | 731 | 733/బి | 640 | |
| 334 | 732-3 | 0.81 | పట్టా | 0.10 | వర్ధినేని మహేష్ కుమార్ (వర్ధినేని) | 922 | 731 | 733/బి | 640 | |
| 335 | 734 | 0.17 | పట్టా | 0.17 | లింగాబత్తిన కొండమ్మ (మాలకొండయ్య) | 923 | 737/ఎ | 735 | 733/బి | |
| 336 | 735 | 0.26 | పట్టా | 0.26 | స్వర్ణ కోటేశ్వరరావు (జిట్టయ్య) | 923 | 737/ఎ | 737/బి | 733/బి | |
| 337 | 737A-1 | 0.28 | పట్టా | 0.14 | స్వర్ణ జిత్తయ్య (కోటయ్య) | 735 | 738 | 737/బి | 733/బి | |
| 338 | | | పట్టా | 0.11 | చిట్టా బత్తిన వీరబాబు (కొండయ్య) | 735 | 738 | 737/బి | 733/బి | |
| 339 | | | పట్టా | 0.03 | ఇతరులు | 735 | 738 | 737/బి | 733/బి | |
| 340 | 737A-2 | 0.38 | పట్టా | 0.12 | స్వర్ణ జిత్తయ్య (కోటయ్య) | 735 | 738 | 737/బి | 733/బి | |
| 341 | | | పట్టా | 0.19 | చిట్టా బత్తిన వీరబాబు (కొండయ్య) | 735 | 738 | 737/బి | 733/బి | |
| 342 | | | పట్టా | 0.04 | ఇతరులు | 735 | 738 | 737/బి | 733/బి | |
| 343 | 737-3 | 0.12 | పట్టా | 0.12 | స్వర్ణ జిత్తయ్య (కోటయ్య) | 735 | 738 | 737/బి | 733/బి | |
| 344 | 737-4 | 0.19 | పట్టా | 0.19 | స్వర్ణ జిత్తయ్య (కోటయ్య) | 735 | 738 | 737/బి | 733/బి | |
| 345 | 737-5 | 0.22 | పట్టా | 0.22 | స్వర్ణ జిత్తయ్య (కోటయ్య) | 735 | 738 | 737/బి | 733/బి | |
| 346 | 739 | 0.09 | ఇనామ్ | 0.09 | వేజళ్ల సత్యవతి (సాంబమూర్తి రాజు) | 738 | 741 | 737/బి | 738 | |
| 347 | 747-1 | 1.53 | పట్టా | 0.71 | ధన్యాసి మాలకొండయ్య (చెంచు రామయ్య) | 736 | 733/ఎ | 748 | 681/ఎ | |
| 348 | | | పట్టా | 0.71 | ఇతరులు | 736 | 733/ఎ | 748 | 681/ఎ | |
| 349 | | | పట్టా | 0.11 | ఇతరులు | 736 | 733/ఎ | 748 | 681/ఎ | |
| 350 | 747-2 | 0.15 | పట్టా | 0.15 | ఇతరులు | 736 | 733/ఎ | 748 | 681/ఎ | |
| 351 | 749 | 0.48 | పట్టా | 0.14 | ఇతరులు | 748 | 750 | 750 | 762 | |
| 352 | | | పట్టా | 0.04 | వానపాల వెంకమ్రాజు (పిచ్చి రాజు) | 748 | 750 | 750 | 762 | |
| 353 | | | పట్టా | 0.13 | వానపాల వెంకటేశ్వర్లు (కృష్ణంరాజు) | 748 | 750 | 750 | 762 | |
| 354 | | | పట్టా | 0.17 | ఇతరులు | 748 | 750 | 750 | 762 | |
| 355 | 751 | 1.36 | పట్టా | 0.20 | వానపాల వెంకమ్రాజు (పిచ్చి రాజు) | 752 | 750 | 752 | 748 | |
| 356 | | | పట్టా | 0.36 | వేజళ్ల సత్యవతి (సాంబమూర్తి రాజు) | 752 | 750 | 752 | 748 | |
| 357 | | | పట్టా | 0.20 | వేజళ్ల శ్రీనివాసరాజు (వెంకటేశ్వరరాజు) | 752 | 750 | 752 | 748 | |
| 358 | | | పట్టా | 0.20 | వానపాల సంజీవ రాజు (వెంకట కృష్ణం రాజు) | 752 | 750 | 752 | 748 | |
| 359 | | | పట్టా | 0.20 | వానపాల వెంకటేశ్వర్లు (కృష్ణంరాజు) | 752 | 750 | 752 | 748 | |
| 360 | | | పట్టా | 0.20 | ఇతరులు | 752 | 750 | 752 | 748 | |
| 361 | 761 | 3.16 | పట్టా | 0.33 | వానపాల వెంకమ్రాజు (పిచ్చి రాజు) | 752 | 750 | 753 | 748 | |
| 362 | | | పట్టా | 0.28 | వేజళ్ల సత్యవతి (సాంబమూర్తి రాజు) | 752 | 182 | 753 | 750 | |
| 363 | | | పట్టా | 0.50 | వానపాల సంజీవ రాజు (వెంకట కృష్ణం రాజు) | 752 | 182 | 753 | 750 | |
| 364 | | | పట్టా | 0.37 | నల్లావుల ప్రేమిలమ్మ (వెంకటస్వామి) | 752 | 182 | 753 | 750 | |
| 365 | | | పట్టా | 0.27 | వేజళ్ల శ్రీనివాసరాజు (వెంకటేశ్వరరాజు) | 752 | 182 | 753 | 750 | |
| 366 | | | పట్టా | 0.75 | ఇతరులు | 752 | 182 | 753 | 750 | |
| 367 | | | పట్టా | 0.66 | వానపాల వెంకటేశ్వర్లు (కృష్ణంరాజు) | 752 | 182 | 753 | 750 | |
| 368 | 764 | 2.34 | పట్టా | 0.10 | దేవబోయిన కృష్ణమూర్తి (వెంకయ్య) | 752 | 766 | 765 | 768 | |
| 369 | | | పట్టా | 0.10 | దేవబోయిన సుబ్బారావు (వెంకయ్య) | 763 | 766 | 765 | 768 | |
| 370 | | | పట్టా | 0.29 | వానపాలసంజీవ రాజు (వెంకట కృష్ణం రాజు) | 763 | 766 | 765 | 768 | |
| 371 | | | పట్టా | 1.85 | ఇతరులు | 763 | 766 | 765 | 768 | |
| 372 | 765 | 1.47 | పట్టా | 0.98 | నల్లవుల కామాక్షి (వెంకట సుబ్బయ్య) | 762 | 766 | 766 | 764 | |
| 373 | | | పట్టా | 0.49 | నల్లావుల వెంకట సుబ్బయ్య (వెంకట స్వామి) | 762 | 766 | 766 | 764 | |
| 374 | 767 | 1.82 | పట్టా | 1.82 | ఇతరులు | 768 | 766 | 764 | 770 | |
| 375 | 768 | 2.13 | పట్టా | 0.14 | పొంకం రామయ్య (జంగయ్య) | 762 | 767 | 764 | 769 | |
| 376 | | | పట్టా | 0.21 | దేవబోయిన కృష్ణమూర్తి (వెంకయ్య) | 762 | 767 | 764 | 769 | |
| 377 | | | పట్టా | 1.78 | ఇతరులు | 762 | 767 | 764 | 769 | |
| 378 | 769 | 0.48 | చుక్కల భూమి | 0.48 | ఇతరులు | | | | | |
| 379 | 771-A | 0.56 | పట్టా | 0.56 | షేక్ రసూల్ సాహెబ్ (ఖాజా సాహెబ్) | 772/ఎ | 773/ఎ | 772/బి | 772/ఎ | |
| 380 | 771-B | 2.70 | పట్టా | 0.20 | వానపాల సంజీవ రాజు (వెంకట కృష్ణం రాజు) | 772/సి | 773/బి | 770 | 772/బి | |
| 381 | | | పట్టా | 0.22 | ఇతరులు | 772/సి | 773/బి | 770 | 772/బి | |
| 382 | | | పట్టా | 0.35 | మాలెపాటి రమణారావు (వెంకట నరసయ్య) | 772/సి | 773/బి | 770 | 772/బి | |
| 383 | | | పట్టా | 0.11 | వేజళ్ల సత్యవతి (సాంబమూర్తి రాజు) | 772/సి | 773/బి | 770 | 772/బి | |
| 384 | | | పట్టా | 0.25 | మాలెపాటి రమణారావు (వెంకట నరసయ్య) | 772/సి | 773/బి | 770 | 772/బి | |
| 385 | | | పట్టా | 0.33 | ఇతరులు | 772/సి | 773/బి | 770 | 772/బి | |
| 386 | 773-A | 4.04 | పట్టా | 0.75 | నల్లవుల వెంకటేశ్వర్లు | 772/ఎ | 952 | 772/బి | 775 | |
| 387 | | | పట్టా | 0.50 | వానపాల వెంకమ్రాజు (పిచ్చి రాజు) | 772/ఎ | 952 | 772/బి | 775 | |
| 388 | | | పట్టా | 1.01 | షేక్ రసూల్ సాహెబ్ (ఖాజా సాహెబ్) | 772/ఎ | 952 | 772/బి | 775 | |
| 389 | | | పట్టా | 0.50 | జంగాల రమణమ్మ (పుల్లయ్య) | 772/ఎ | 952 | 772/బి | 775 | |
| 390 | | | పట్టా | 0.77 | ఇతరులు | 772/ఎ | 952 | 772/బి | 775 | |
| 391 | | | పట్టా | 0.51 | చిరితోటి అర్జునరావు (చిన్న ముసలమ్మ) | 772/ఎ | 952 | 772/బి | 775 | |
| 392 | 806 | 3.88 | చుక్కల | 2.93 | ఇతరులు | 804 | 894 | 807 | 805 | |

28-02pg6fBGOLf.qxd:28-02pg6fBGOLf.qxd 01/01/01 10:24 AM Page 1





# మెడల్స్ సాధించడమే సక్సెస్ కాదు జీవితంలోనూ ఉన్నతంగా ఎదగాలి

**మంగళగిరి,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** అంతర్జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్న ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ క్రీడల్లోను ప్రధమస్థానంలో నిలబడడం అభినందనీయమని ఒలింపిక్స్ అసోసియేషన్ ఇండియా ప్రెసిడెంట్,రాజ్యసభ సభ్యురాలు పద్మశ్రీ పిటి ఉష పేర్కొన్నారు.క్రీడలకుఎంతో ప్రాధాన్యత నిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులను అందిస్తున్న వర్సిటీ యాజ మాన్యాన్ని అభినందిస్తున్నానన్నారు. గురువారం సాయంత్రం ఏపిఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఉద్గమ్ -25 .జాతీయ క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన పి.టి.ఉష క్రీడాజ్యోతిని వెలిగించి ఉత్సవాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వైస్‌చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అధ్యక్షతన జరిగినక్రీడల ప్రారంభ వేదికపై ఆమె ప్రసంగించారు.కృషి, పట్టుదల ఏకాగ్రతతో సాదిన చేస్తే క్రీడల్లో అత్యుత్తమంగా రాణించవచ్చన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత ప్రశంసనీయమన్నారు.క్రీడల వల్ల విద్యార్ధుల్లో సంఘటిత శక్తి పెరిగి తద్వారా విజయసోపానాలు అందుబాటులోనికి వస్తాయన్నారు.మనసు పెట్టి ఆడాలి..అప్పుడే మనలోని అసలైన క్రీడాశక్తి బయటకొస్తుందని విద్యార్థులకు సూచించారు.ఎన్నో సవాళ్ళను అధిగమించి క్రీడల్లో ప్రతిభ చూపడం వల్లనే,తాను అంతర్జాతీయస్థాయిలోగుర్తింపు తెచ్చుకున్నానని పేర్కొంటూ చదువుకున్న విశ్వవిద్యాలయానికి దేశానికి పేరు తెచ్చేందుకు విద్యార్థులు శ్రమించాలి.

## అంధ యువతికి సిఎం చంద్రబాబు

# రూ.5 లక్షల ఆర్ధికసాయం



చంద్రబాబు ద్వారా రూ.లక్షల ఆర్ధిక సాయం పొందిన ఆర్.నాగమణి

**విజయవాడ. ఫిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** తన వివాహానికి సాయం కోరిన ఓ అంధ యువతికి సీఎం చంద్రబాబు రూ.5 లక్షల సాయం అందించారు. కుప్పం మండలం రాళ్లబుదుగూరుకు చెందిన ఆర్.నాగమణి దేవుడి చిన్నచూపుతో అంధురాలిగా జన్మించింది. అయినప్పటికీ ఆత్మస్థైర్యం, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంఏ వరకూ చదువుకుంది. ఆమె అంధురాలు కావడం, కుటుంబం ఆర్థికంగా బాగా ఇబ్బందుల్లో ఉండటంతో వివాహమవ్వడం భారంగా మారింది. ఆ కుటుంబ ధీన పరిస్థితిని అర్థం చేసుకుని శాంతిపురం మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన భూపతి అనే యువకుడు నాగమణిని మనువాడేందుకు ముందుకొచ్చాడు.

# ఇంద్రకీలాద్రిలో స్వామి అమ్మవార్ల రథోత్సవం



స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవ దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఏటా శివరాత్రి పర్వ దినం సందర్భంగా జరిగే కళ్యాణోత్సవం అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల నగర విహారోత్సవం, రథోత్సవం గురు వారం వైభవంగా నిర్వహించారు. శివ రాత్రి పర్వదినాన బుధవారం రాత్రి లింగోద్భవ కాలంలో నిర్వహించిన అభిషేకం అనంతరం కళ్యాణోత్సవాన్ని వేదోక్తంగా నిర్వహించారు. ముచ్చటగా ముస్తాబు చేసిన కళ్యాణవేదికపై శ్రీ స్వామి అమ్మవార్లను వేంచేపు చేసి కళ్యాణ క్రతువును పూర్తి చేశారు. గురువారం ఉదయం శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజాదికాలు, సదస్యం నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం 4 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్లను రథం సెంటర్‌కు ప్రత్యేక పల్లకీలో తీసుకొచ్చి సిద్ధం చేసిన రథంలో వేంచేపుచేశారు. అక్కడినుండి రథంపై విహరిస్తూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను కటాక్షించారు. మేళతాళాలు, మంత్రపఠనాలు, వాయిద్యాల ఘోష, భూత, ప్రేత, ఠక్కు, టమార, గోకర్ణ, గజకర్ణ విచిత్ర వేషధారణలతో శ్రీ స్వామి అమ్మవార్ల రథంకు ముందు భక్తులు ప్రదర్శనలు చేశారు. అడుగడుగునా శ్రీ స్వామి అమ్మవార్లకు టెంకాయలు, హారతులతో స్వాగతం పలికారు.

# మమ్మల్ని అడిగి హామీలు ఇచ్చారా?

## సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం


**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మమ్మల్ని అడిగి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారా? ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బిజెపి ప్రభుత్వం డబ్బులు ఇస్తేనే అభివృద్ధి పనులు చేస్తానని చెప్పారా? అంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ప్రాజెక్టులకు రూపకల్పన కేంద్రాన్ని అడిగి చేశాడా? రాష్ట్రాలు ఇలా బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేయడం ఎంతవరకు సబబు అన్నారు. లేనిది ఉన్నట్టుగా చెప్పడం అలవాటైంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అనేక ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు వివిధ విభాగాలతో మాట్లాడి, ఉత్తరాలు రాస్తూ అభివృద్ధి పనులు జరిగేలా చూస్తు న్నాను. ఇవాళ బెదిరింపు రాజకీయాలు చేస్తే ఎవరు భయపడేవారు లేరన్నారు. రేవంత్‌రెడ్డి మాటలను నమ్మేవారు ఎవరూలేరు. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డిని నమ్మి ఇపుడు ఆయన ఎలాంటి గాలిమాటలు మాట్లా డుతారో ప్రజలు అర్థం చేసుకున్నారు. నేనేం ఆయన, కాంగ్రెస్ పార్టీ దయాదాక్షిణ్యాలతో పార్లమెంట్ లోకి రాలేదు.. నేను తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారీని. రేవంత్ మాటలకు నేను జవాబుదారీని కాద న్నారు. ముఖ్యంగా ఒక్క విషయంలో అయినా ఆయనకు దమ్ము, ధైర్యం ఉంటే నేను ఒక్క ప్రాజెక్టును అడ్డుకున్నట్టు నిరూపించాలని సవాలు చేస్తున్నాను. చేతకాని ముఖ్యమంత్రి, దమ్ములేని ముఖ్యమంత్రి, మాటలు చెప్పి చేతులు దులుపు కొనే ప్రయత్నం చేస్తున్నారు. ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తే ఎలాంటి ఆర్థిక ప్రణాళిక చేస్తారో కూడా ఓ కార్యాచరణ లేదు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఎలాంటి అవగాహన లేకుండా దుందుడుకుగా మాట్లాడుతున్నారని ఇది ఎంత వరకు సమంజసమని కిషన్‌రెడ్డి అన్నారు.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | భూమి | | | | | | | |
| 393 | | | చుక్కల భూమి | 0.95 | పొనకంసరోజనమ్మ | 804 | 894 | 807 | 805 | |
| 394 | 807 | 4.18 | పట్టా | 1.00 | తుమ్మల పెదమల కొండయ్య (రామయ్య) | 809 | 892 | 817 | 893 | |
| 395 | | | పట్టా | 1.39 | పొంకం పెద సుబ్బయ్య (పోలయ్య) | 809 | 892 | 817 | 893 | |
| 396 | | | పట్టా | 0.40 | బొండుహరిబాబు (నారాయణ) | 809 | 892 | 817 | 893 | |
| 397 | | | పట్టా | 0.04 | ఇతరులు | 809 | 892 | 817 | 893 | |
| 398 | | | పట్టా | 1.35 | పొంకం సరోజనమ్మ (చిన సుబ్బయ్య) | 809 | 892 | 817 | 893 | |
| 399 | 808 | 0.94 | చుక్కల భూమి | 0.50 | నల్లావుల సుబ్బాయమ్మ (కోటయ్య) | 809 | 817 | 809 | 807 | |
| 400 | | | చుక్కల భూమి | 0.44 | ఇతరులు | 809 | 817 | 809 | 807 | |
| 401 | 811 | 0.94 | పట్టా | 0.50 | నల్లావుల తిరుపతిరావు (వెంకయ్య) | 791 | 812 | 789 | 810 | |
| 402 | | | పట్టా | 0.44 | పర్రె తిరుమలశెట్టి కోటేశ్వరి (చంద్రయ్య) | 791 | 812 | 789 | 810 | |
| 403 | 813 | 0.81 | పట్టా | 0.33 | గొల్లపోలు వెంకటేశ్వర్లు (అంకయ్య) | 812 | 814 | 786 | 817 | |
| 404 | | | పట్టా | 0.48 | నల్లావుల లక్ష్మి లావణ్య (వేణు) | 812 | 814 | 786 | 817 | |
| 405 | 815 | 1.45 | పట్టా | 1.00 | నల్లావుల వెంకట సుబ్బయ్య (వెంకట స్వామి) | 814 | 821 | 947 | 816 | |
| 406 | | | పట్టా | 0.45 | బి యలమందయ్య (జాలయ్య) | 814 | 821 | 947 | 816 | |
| 407 | 816 | 1.35 | పట్టా | 0.45 | తుమ్మల పెదమల కొండయ్య (రామయ్య) | 814 | 821 | 815 | 817 | |
| 408 | | | పట్టా | 0.90 | ఇతరులు | 814 | 821 | 815 | 817 | |
| 409 | 817 | 5.40 | చుక్కల భూమి | 0.59 | ఇతరులు | 812 | 819 | 816 | 808 | |
| 410 | | | చుక్కల భూమి | 0.59 | యేపూరి కొండమ్మ (తిరుపాలు) | 812 | 819 | 816 | 808 | |
| 411 | | | చుక్కల భూమి | 3.66 | ఇతరులు | 812 | 819 | 816 | 808 | |
| 412 | | | చుక్కల భూమి | 0.36 | ఇతరులు | 812 | 819 | 816 | 808 | |
| 413 | | | చుక్కల భూమి | 0.20 | కట్టా వెంకయ్య (యానాది) | 812 | 819 | 816 | 808 | |
| 414 | 818 | 5.52 | పట్టా | 1.00 | కట్టా వెంకయ్య (యానాది) | 817 | 825 | 819 | 892 | |
| 415 | | | పట్టా | 0.56 | సవలం కోటమ్మ (చెన్నయ్య) | 817 | 825 | 819 | 892 | |
| 416 | | | పట్టా | 0.165 | సవలం శివరామయ్య (కేశవులు) | 817 | 825 | 819 | 892 | |
| 417 | | | పట్టా | 0.165 | సవలం సిద్ధయ్య (కేశవులు) | 817 | 825 | 819 | 892 | |
| 418 | | | పట్టా | 1.17 | కట్టా వీరయ్య (నారాయణ) | 817 | 825 | 819 | 892 | |
| 419 | | | పట్టా | 1.17 | కట్టా శేషయ్య (నారాయణ) | 817 | 825 | 819 | 892 | |
| 420 | | | పట్టా | 1.18 | కట్టా జాలయ్య (నారయ్య) | 817 | 825 | 819 | 892 | |
| 421 | | | పట్టా | 0.11 | ఇతరులు | 817 | 825 | 819 | 892 | |
| 422 | 819 | 2.15 | పట్టా | 0.72 | కట్టా వెంకయ్య (యానాది) | 817 | 824 | 820 | 818 | |
| 423 | | | పట్టా | 0.62 | కుట్టుబోయిన వెంకటేశ్వర్లు (రత్తయ్య) | 817 | 824 | 820 | 818 | |
| 424 | | | పట్టా | 0.10 | దేవరాల సుభాషిణి (శ్రీనివాసులు) | 817 | 824 | 820 | 818 | |
| 425 | | | పట్టా | 0.71 | కట్టా శేషయ్య (నారాయణ) | 817 | 824 | 820 | 818 | |
| 426 | 820 | 2.46 | పట్టా | 0.15 | నల్లావుల వెంకటేశ్వర్లు (కోటేశ్వరరావు) | 821 | 822 | 822 | 819 | |
| 427 | | | పట్టా | 0.19 | నల్లావుల హరికృష్ణ (కోటేశ్వరరావు) | 821 | 822 | 822 | 819 | |
| 428 | | | పట్టా | 0.82 | కాకు వెంకయ్య (కలగయ్య) | 821 | 822 | 822 | 819 | |
| 429 | | | పట్టా | 0.93 | షేక్ రసూల్ (అబ్దుల్ సత్తార్) | 821 | 822 | 822 | 819 | |
| 430 | | | పట్టా | 0.37 | కుట్టుబోయిన అన్నపూర్ణ (పొట్టెళ్ల ప్రసాద్) | 821 | 822 | 822 | 819 | |
| 431 | 822 | 4.40 | పట్టా | 0.96 | కుట్టుబోయిన అలివేలమ్మ (వెంకట రమణ) | 821 | 824 | 823 | 820 | |
| 432 | | | పట్టా | 0.85 | నల్లావుల వెంకటేశ్వర్లు (కోటేశ్వరరావు) | 821 | 824 | 823 | 820 | |
| 433 | | | పట్టా | 0.98 | నల్లావుల హరికృష్ణ (కోటేశ్వరరావు) | 821 | 824 | 823 | 820 | |
| 434 | | | పట్టా | 0.46 | కాకు వెంకయ్య (కలగయ్య) | 821 | 824 | 823 | 820 | |
| 435 | | | పట్టా | 0.38 | షేక్ అబ్దుల్ సత్తార్ (గౌస్ మొహిద్దీన్) | 821 | 824 | 823 | 820 | |
| 436 | | | పట్టా | 0.40 | దేవరాల సుభాషిణి (శ్రీనివాసులు) | 821 | 824 | 823 | 820 | |
| 437 | | | పట్టా | 0.13 | కుట్టుబోయిన అన్నపూర్ణ (పొట్టెళ్ల ప్రసాద్) | 821 | 824 | 823 | 820 | |
| 438 | | | పట్టా | 0.06 | ఇతరులు | 821 | 824 | 823 | 820 | |
| 439 | | | పట్టా | 0.18 | షేక్ అబ్దుల్ సత్తార్ (గౌస్ మొహిద్దీన్) | 888 | 839 | 837 | 842 | |
| 440 | 840 | 10.08 | పట్టా | 1.93 | నల్లవుల సూర్యనారాయణ (వెంకయ్య) | 888 | 839 | 837 | 842 | |
| 441 | | | పట్టా | 0.10 | బత్తుల విజయకుమార్ (నరసయ్య) | 888 | 839 | 837 | 842 | |
| 442 | | | పట్టా | 0.72 | బచ్చు రమేష్ (సుబ్బరాయుడు) | 888 | 839 | 837 | 842 | |
| 443 | | | పట్టా | 0.72 | బచ్చు రమేష్ (సుబ్బరాయుడు) | 888 | 839 | 837 | 842 | |
| 444 | | | పట్టా | 1.13 | మానం వెంకటేశ్వర్లు (పోతయ్య) | 888 | 839 | 837 | 842 | |
| 445 | | | పట్టా | 1.00 | మనం మల్లికార్జున (పోతయ్య) | 888 | 839 | 837 | 842 | |
| 446 | | | పట్టా | 0.10 | నల్లవుల సూర్యనారాయణ (వెంకయ్య) | 888 | 839 | 837 | 842 | |
| 447 | | | పట్టా | 0.10 | బత్తుల విజయకుమార్ (నరసయ్య) | 888 | 839 | 837 | 842 | |
| 448 | | | పట్టా | 1.19 | నిక్కిదల సాయిప్రియ (వీర స్వామి) | 888 | 839 | 837 | 842 | |
| 449 | | | పట్టా | 2.19 | ఇతరులు | 888 | 839 | 837 | 842 | |
| 450 | 848 | 4.80 | చుక్కల భూమి | 4.80 | ఇతరులు | 581 | 849 | 579 | 586 | |
| 451 | 849 | 5.38 | చుక్కల భూమి | 5.38 | ఇతరులు | 848 | 851 | 579 | 586 | |
| 452 | 851 | 5.44 | పట్టా | 0.19 | ఇతరులు | 849 | 854 | 852 | 850 | |
| 453 | 853 | 11.70 | పట్టా | 0.39 | ఇతరులు | 852 | 858 | 859 | 854 | |
| 454 | 869 | 10.06 | పట్టా | 0.54 | ఇతరులు | 555 | 568 | 541 | 567 | |
| 455 | 892 | 3.27 | పట్టా | 3.27 | ఇతరులు | 555 | 568 | 541 | 567 | |
| 456 | 904 | 1.76 | చుక్కల భూమి | 1.76 | ఇతరులు | 619 | 615 | 620 | 619 | |
| 457 | 905 | 1.03 | పట్టా | 1.03 | వనపాల విజయలక్ష్మి (వెంకటేశ్వరరాజు) | 908 | 622 | 624 | 906 | |
| 458 | 906 | 4.20 | చుక్కల భూమి | 2.76 | వనపాల విజయలక్ష్మి (వెంకటేశ్వరరాజు) | 907 | 621 | 905 | 616 | |
| 459 | | | చుక్కల భూమి | 1.12 | కర్లపూడి యానాది రాజు | 907 | 621 | 905 | 616 | |
| 460 | | | చుక్కల భూమి | 0.32 | మెట్టి కోటేశ్వర రావు | 907 | 621 | 905 | 616 | |
| 461 | 907 | 4.05 | చుక్కల భూమి | 3.86 | కాకర్లపూడి యానాదిరాజు (శేషంరాజు) | 909 | 906 | 908 | 616 | |
| 462 | | | చుక్కల భూమి | 0.04 | వనపాల విజయలక్ష్మి (వెంకటేశ్వరరాజు) | 909 | 906 | 908 | 616 | |
| 463 | | | చుక్కల భూమి | 0.15 | వేజళ్ల శివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు) | 909 | 906 | 908 | 616 | |
| 464 | 908 | 8.90 | పట్టా | 6.57 | కాకర్లపూడి యానాదిరాజు (శేషంరాజు) | 909 | 905 | 911 | 907 | |
| 465 | | | పట్టా | 0.53 | వనపాల విజయలక్ష్మి (వెంకటేశ్వరరాజు) | 909 | 905 | 911 | 907 | |
| 466 | | | పట్టా | 1.15 | వేజళ్ల శివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు) | 909 | 905 | 911 | 907 | |
| 467 | | | పట్టా | 0.65 | పర్రిపార్వతమ్మ | 909 | 905 | 911 | 907 | |
| 468 | 909 | 6.58 | పట్టా | 6.58 | వేజళ్ల శివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు) | 615 | 908 | 910 | 616 | |
| 469 | 910 | 5.26 | పట్టా | 5.26 | వేజళ్ల శివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు) | 913 | 911 | 912 | 909 | |
| 470 | 911 | 7.18 | పట్టా | 3.35 | కాకర్లపూడి యానాదిరాజు (శేషంరాజు) | 912 | 624 | 626 | 908 | |
| 471 | | | పట్టా | 2.60 | వేజళ్ల శివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు) | 912 | 624 | 626 | 908 | |
| 472 | | | పట్టా | 1.23 | ఇతరులు | 912 | 624 | 626 | 908 | |
| 473 | 912 | 3.86 | పట్టా | 3.86 | వేజళ్ల శివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు) | 913 | 911 | 629 | 910 | |
| 474 | 916 | 4.58 | పట్టా | 1.53 | చిమ్మిరి కోటేశ్వరరావు (చిమ్మిరి) | 913 | 911 | | 910 | |
| 475 | | | పట్టా | 1.52 | చిమ్మిరి హరిబాబు (చిమ్మిరి) | 913 | 633 | 917 | 915 | |
| 476 | | | పట్టా | 1.53 | చప్పుడి బ్రహ్మయ్య (చప్పుడి) | 913 | 633 | 917 | 915 | |
| 477 | 917 | 5.24 | పట్టా | 1.75 | చిమిరి కోటేశ్వర రావు | 913 | 633 | 917 | 915 | |
| 478 | | | పట్టా | 1.75 | చిమిరి హరి బాబు | 918 | 916 | 913 | 913 | |
| 479 | | | పట్టా | 1.74 | చపిడి బ్రహ్మయ్య | 918 | 916 | 913 | 913 | |
| 480 | 918 | 8.76 | పట్టా | 3.05 | చిమ్మిరి కోటేశ్వరరావు (చిమ్మిరి) | 913 | 917 | 617 | 618 | |
| 481 | | | పట్టా | 3.05 | చిమ్మిరి హరిబాబు (చిమ్మిరి) | 913 | 917 | 617 | 618 | |
| 482 | | | పట్టా | 2.56 | చప్పుడి బ్రహ్మయ్య (చప్పుడి) | 913 | 917 | 617 | 618 | |
| 483 | 920 | 15.72 | పట్టా | 0.09 | పర్రేచీ కటిమ్మ (వెంకయ్య) | 615 | 639 | 922 | 634 | |
| 484 | | | పట్టా | 0.17 | పర్రేచీ కటిమ్మ (వెంకయ్య) | 615 | 639 | 922 | 634 | |
| 485 | | | పట్టా | 0.20 | పర్రేచీ కటిమ్మ (వెంకయ్య) | 615 | 639 | 922 | 634 | |
| 486 | | | పట్టా | 0.52 | పర్రేచీ కటిమ్మ (వెంకయ్య) | 615 | 639 | 922 | 634 | |
| 487 | | | పట్టా | 11.79 | ఇతరులు | 615 | 639 | 922 | 634 | |
| 488 | | | పట్టా | 0.30 | బొంధు వెంకయ్య (పున్నయ్య) | 615 | 639 | 922 | 634 | |
| 489 | | | పట్టా | 0.19 | కటకం సుబ్బమ్మ (వెంకటరావు) | 615 | 639 | 922 | 634 | |
| 490 | | | పట్టా | 0.20 | చేగుడి కొండమ్మ (బ్రహ్మయ్య) | 615 | 639 | 922 | 634 | |
| 491 | | | పట్టా | 0.25 | దేవనబోయిన అన్నపూర్ణమ్మ (బంగారయ్య) | 615 | 639 | 922 | 634 | |
| 492 | | | పట్టా | 1.14 | పర్రే సుశీల (వెంకటరమణయ్య) | 615 | 639 | 922 | 634 | |
| 493 | | | పట్టా | 0.28 | పర్రే కొండమ్మ (మస్తాన్) | 615 | 639 | 922 | 634 | |
| 494 | | | పట్టా | 0.54 | సెట్టిపల్లి లక్ష్మి (వేమారావు) | 615 | 639 | 922 | 634 | |
| 495 | | | పట్టా | 0.05 | పర్రే కొండమ్మ (మస్తాన్) | 615 | 639 | 922 | 634 | |
| 496 | 921 | 4.42 | చుక్కల భూమి | 4.42 | ఇతరులు | మోచెర్లా | 922 | 925 | 615 | |
| 497 | 922 | 5.12 | చుక్కల భూమి | 5.12 | ఇతరులు | 921 | 733/బి | 924 | 920 | |
| 498 | 923 | 0.64 | పట్టా | 0.64 | ఇతరులు | 921 | 923 | 924 | 920 | |
| 499 | 929 | 4.65 | పట్టా | 0.89 | మాదేన జయరావు (వెంకటస్వామి ఉరఫ్ ముసల్లయ్య) | 616 | 931 | 933 | 616 | |
| 500 | | | పట్టా | 2.51 | మాలేపాటి రమణారావు (వెంకట నరసయ్య) | 616 | 931 | 933 | 616 | |
| 501 | | | పట్టా | 0.25 | మాదేన సుబ్బారావు (వెంకటస్వామి) | 616 | 931 | 933 | 616 | |
| 502 | | | పట్టా | 1.00 | మాదేన జయరావు (వెంకటస్వామి ఉరఫ్ ముసల్లయ్య) | 616 | 931 | 933 | 616 | |
| 503 | 932 | 6.07 | పట్టా | 1.51 | స్వర్ణ తిరుపతమ్మ (తాతయ్య) | 934 | 931 | 649 | 933 | |
| 504 | | | పట్టా | 0.51 | స్వర్ణ వెంకటేశ్వర్లు (మాలకొండయ్య) | 934 | 931 | 649 | 933 | |
| 505 | | | పట్టా | 1.01 | పర్రే నారాయణమ్మ (చంద్రయ్య) | 934 | 931 | 649 | 933 | |
| 506 | | | పట్టా | 1.01 | పర్రే రంగయ్య (రోసయ్య) | 934 | 931 | 649 | 933 | |
| 507 | | | పట్టా | 1.01 | స్వర్ణ రమణమ్మ (సూర్యప్రకాశరావు) | 934 | 931 | 649 | 933 | |
| 508 | | | పట్టా | 1.01 | పర్రే అంకయ్య (రోషయ్య) | 934 | 931 | 649 | 933 | |
| 509 | 933 | 7.75 | పట్టా | 3.98 | మాదేన జయరావు (వెంకటస్వామి ఉరఫ్ ముసల్లయ్య) | 934 | 931 | 932 | 929 | |
| 510 | | | పట్టా | 1.77 | మాదేన సుబ్బారావు (వెంకటస్వామి) | 934 | 931 | 932 | 929 | |

# రైతులకు అందుబాటులో 10.36 లక్షల టన్నుల యూరియా

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ప్రస్తుత యాసంగి 2024-25 సీజన్లో ఇప్పటి వరకు 10.36 లక్షల టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉంచడం జరిగినదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు రైతులు 9.21 లక్షల టన్నుల యూరియా ఎరువులను కొనుగోలు చేసారని చెప్పారు. హైదరాబాద్ సచివాలయంలో గురువారం సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు వరకు 1.08 లక్షల టన్నుల యూరియా నిల్వ వుందని వివరించారు. రాష్ట్రానికి కావలసిన ఎరువులను ఎప్పటికప్పుడు రైతులకు సరఫరా చేసేటందుకు కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నట్టు తెలిపారు. వివిధ కంపెనీలకు చెందిన సుమారు 41 వేల టన్నుల యూరియా రాష్ట్రానికి రానుందని, అదికాకుండా, త్వరితగతిన మరో 30 వేల టన్నుల యూరియా సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు. ఎరువుల కొనుగోలు కేంద్రాలను తెరిచి రైతులకు అందుబాటులో వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ క్రమంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. రాష్ట్ర ప్రభుత్వము ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకొంటూ, పంటకాలము కంటే ముందే మార్క్ ఫెడ్ దగ్గర ప్రారంభ నిల్వలు ఉంచుకుందని వెల్లడించారు. అన్ని జిల్లాలకు రానున్న పదిరోజులకు సరిపడా యూరియాను ముందుగానే సరఫరా చేసి, పంపిణీలో నిరంతరం పర్యవేక్షి స్తున్నామన్నారు.




గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

# దుబాయ్‌లో కేదార్ మృతి.. రాష్ట్రంలో సంచలనం

## మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దుబాయ్‌లో కేదార్ మృతి రాష్ట్రంలో సంచలనంగా మారిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కేదార్ జూబ్లీహిల్స్ లో గతంలో పబ్‌లను నడిపిన వ్యక్తి అన్నారు. గతంలో డ్రగ్స్ కేసులో దొరికాడని, ఆయనతో పాటు డ్రగ్స్‌లో ఉన్న వ్యక్తులు ఎవరో తెలియాలన్నారు. తెలంగాణలో సంపాదించిన అక్రమ సంపాదన వేల కోట్లు దుబాయ్ తరలించబడ్డాయన్నారు. అక్రమ డబ్బులు ఎవరు దుబాయ్‌కి తరలించారో ప్రజలకు తెలియాలన్నారు. కేంద్ర, రాష్ట్ర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న బినామిలు ఇప్పుడు ఎక్కడికి పోయారో తెలియాలన్నారు. వేలకోట్లు విదేశాలకు తరలిపోతుంటే రాష్ట్రంలో విచారణ సంస్థలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి 14నెలలు అవుతున్నా విచారణ సంస్థలు ఇప్పటి వరకు ఒక్క హవాలా వ్యక్తి ని కూడా పట్టుకోలేదన్నారు. డ్రగ్స్ దందాలో సినీ ప్రముఖుల ప్రమేయం ఉందని ప్రచారం జరుగుతుందని, ఇప్పటికైన హవాలా దందాపై యాక్షన్ తీసుకోకపోతే భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. సినీ ప్రముఖులు, బ్రాండ్ అంబాసిడర్ పేరుతో సంపాదించిన సొమ్ము విదేశాలలో పెట్టుబడులు పెడుతున్నారని, చీటర్స్ చేతిలో సూపర్ స్టార్స్ మోసపోతున్నారన్నారు. సంపాదించిన సొమ్ముతో కొంత తెలంగాణకు కేటాయించాలని, ప్రభుత్వం విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తుందని, మీ సంపాదనలో కొంత తెలంగాణ విద్యానిధికి కేటాయించాలన్నారు. తెలంగాణ పిల్లల భవిషత్తును అందంగా తీర్చి దిద్దాడానికి సహకరించాలన్నారు.

**మాజీమంత్రి కెటిఆర్ ఎందుకు స్పందించడం లేదు?**

**పిసిసి మీడియా చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి**

ట్విట్టర్‌లో ఏ అంశంపైనా అయినా స్పందించే మాజీమంత్రి కెటిఆర్ దుబాయ్ లో చనిపోయిన సినీనిర్మాత విషయంలో ఎందుకు మాట్లాడడం లేదని పిసిసి మీడియా చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెటిఆర్ సిని నిర్మాత దుబాయ్‌లో చనిపోయినప్పుడు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నీ నమ్మిన బంటు అక్కడే ఉన్నాడట.. ఉన్నాడా లేడా?? అంటూ ప్రశ్నించారు. కేదార్ మీకు పరిచయమా కాదా, కేదార్ రాడిసన్ బ్లూ డ్రగ్స్ కేస్‌లో ఏ4గా ఉన్నారు. కేదార్‌కు మీ బావమరిది రాజ్ పాకాలకు దగ్గరి సంబంధం ఉన్నట్లు గతంలో ప్రచారం జరిగిందని, కేదార్ ఘటనపై విచారణ చేయాలని కెటిఆర్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.

# ఇందిరమ్మ ఇంటి ఖర్చు తగ్గించుకునే యోచనలో అధికారులు

## నిర్మాణ బాధ్యత మేస్త్రీలకే.. వారికి న్యాక్‌లో శిక్షణ

## ఇప్పటికే 7 జిల్లాల్లో 82 మందికి పూర్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఇండ్లు లేని పేదల కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. జనవరి 26న ఈ పథకం ప్రారంభం కాగా.. తొలి విడతగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ పథకం కింద ప్రతి లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు నాలుగు విడతల్లో ఇవ్వనున్నారు. అర్హుల ఎంపిక ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే అన్ని జిల్లాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయనున్నారు.

కాగా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ ఖర్చును సాధ్యమైనంత తగ్గించే దిశగా వారు కసరత్తు చేస్తున్నారు.అందులో భాగంగా.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మేస్త్రీలకు శిక్షణ ఇవ్వాలని గృహ నిర్మాణ శాఖ డిసైడ్ అయింది. తొలి విడతలో మంజూరు చేసిన 72,045 ఇళ్లను సత్వరం నిర్మించి పూర్తి చేయడానికి ఇండ్ల నిర్మాణంలో గట్టితనం, నాణ్యత ఉండేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం, వ్యయాన్ని తగ్గించడం. ఇంటి నిర్మాణ సామగ్రి వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవడం, భద్రత తదితర అంశాలపై మేస్త్రీలకు శిక్షణ ఇవ్వనున్నారు. తెలంగాణలోని 12,672 గ్రామాల నుంచి ఒక్కో మేస్త్రీని ఎంపిక చేసి వారికి ఇళ్ల నిర్మాణంపై ట్రైనింగ్ ఇచ్చేందుకు ప్రణాళికలు రెడీ చేశారు. హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్)లో ప్రస్తుతం ఏడు జిల్లాల పరిధిలో 82 మంది మేస్త్రీలకు మొదటి బృందంలో ట్రైనింగ్ పూర్తిచేశారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే గ్రామాలకు ఈ మేస్త్రీలను ఎంపిక చేసి ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఇక ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలపై భారం పడకుండా.. ఒక్కో ఇంటికి కావాల్సిన 8 ట్రాక్టర్ల ఇసుకను ఫ్రీగా ఇచ్చేందుకు ఇప్పటికే ప్రభుత్వం సిద్ధమైంది.

రాష్ట్రంలోని మహిళా సంఘాలకు ఉపాధి కల్పించేలా ఇటుక తయారీ యూనిట్లు ఏర్పాటు చేసి సరఫరా చేయడానికి కూడా అధికారులు చర్యలు చేపట్టారు. 400 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో ఇంటిని నిర్మించుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఇందుకోసం మూడు నమూనాలను సర్కార్ విడుదల చేసింది. తాజాగా.. ఇండ్లు నిర్మించే మేస్త్రీలకు ట్రైనింగ్ ఇచ్చే అంశంపై గృహ నిర్మాణ శాఖ దృష్టిసారించింది.

# గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్‌పై నిర్లక్ష్యం

## సంస్థను కాపాడాలని గిరిజన నేతల డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** అటవీ ఉత్పత్తులను సొంతంగా తయారు చేసిన వస్తువుల విక్రయంపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు ప్రభుత్వం నుంచి ఆదరణ కరువైందనే విమర్శలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. కాని కార్పోరేషన్‌కు ఛైర్మన్‌ను నియమంచిన ప్రభుత్వం సంస్థ బలోపేతం దిశగా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

అడవుల నుంచి సేకరించే ఉత్పత్తు లతో పాటు తాము స్వయంగా తయారు చేసిన వస్తువుల వర్కెటింగ్‌ను మాత్రం గిరిజన సంక్షేమ అధికారులు గాలికి వదిలేశారని గిరిజన బిడ్డలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ పరిధిలో గత ప్రభుత్వం 301 పైగా పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసింది. ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నది. కానీ ప్రస్తుత ప్రభుత్వం కార్పోరేషన్‌ను పట్టించుకోవడం లేదని లేదని సంస్థ ఉద్యోగులు వాపోతున్నారు.

కార్పొరేషన్‌కు నిధులు లేక పోవడంతో ఉద్యోగులు, సిబ్బంది అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.30 నుంచి 40 కోట్లు విడుదల చేస్తే కార్పొరేషన్ బలోపేతం సాధ్యమ వుతుందని, లేకపోతే సంస్థను మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గిరిజన సహకార సంస్థ పరిధిలో జీసీసీ చైర్మన్‌తో పాటు పాటు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 280 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వారి జీతాల కోసం ప్రభుత్వం ఏటా దాదాపు రూ.80 కోట్ల వరకు వెచ్చిస్తున్నది. కానీ కార్పొరేషన్ ద్వారా వచ్చే ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటోంది. ప్రభుత్వం సహకరిస్తూ, సంస్థ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయాలని, మార్కెటింగ్ పరంగా చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ నాయక్ డిమాండ్ చేస్తున్నారు.కార్పొరేషను బలోపేతం చేసి అటవీ ఉత్పత్తులు ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేసిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గురువారం జరిగిన కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంత్రితోపాటు మంత్రి భార్య, కుమారుడు, కోడలు కూడా ఓటు వేశారు. ఓటింగ్ సందర్భంగా వేరు వేరు క్యూలైన్లలో నిలబడి మంత్రి దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. హుస్నాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంత్రి ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులపై కేంద్రంతో మాట్లాడారని మంత్రి తెలిపారు. తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీ లు మమ్మల్ని సంప్రదించలేదు రాష్ట్రానికి ఏం కావాలో అడగలేదన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి, మంత్రులు ఎంపీలు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని ఫెడరల్ సిస్టంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనే సంబంధాల దృశ్య రాష్ట్రానికి అవసరమైన అన్ని ప్రాజెక్టులు అడుగుతున్నామని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ఏ ప్రాజెక్టు రాకపోయినా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యులవుతారని ప్రజలు భావించాల్సి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విభజనకు సంబంధించిన హామీలు నెరవేర్చల్సి ఉందన్నారు.



# 10లోగా యుడైస్‌లో పూర్తి వివరాలు అప్‌లోడ్ చేయాలి

## సమాచారంలో తప్పులుంటే మీరే బాధ్యత వహించాలి

## డిఇఒలకు ఆదేశాలిచ్చిన పాఠశాల విద్యాడైరక్టర్ నరసింహరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న పాఠశాలలకు సంబంధించిన పూర్తి వివరా లను మార్చి 10లోగా అప్‌డేట్ చేయాలని పాఠ శాల విద్యా డైరక్టర్ ఇవి నరసింహారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారుల(డీఈవో)ను ఆదేశించారు. విద్య శాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు మార్చి 10లోగా పూర్తి సమాచారాన్ని ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉన్నందున .. ఆ లోపుగా యుడైస్‌లో వివరాలను అప్‌లోడ్ చేయాలని డీఈవోలను ఆదేశించారు. స్కూల్స్ వివరాలు.. ఉపాధ్యాయుల వివరాలతో పాటు విద్యార్థుల వివరాలను 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన వివరాలను అప్ డేట్ చేయాలన్నారు. స్కూల్ ఇన్ఫర్మేషన్‌లో క్లాస్‌రూమ్‌లు ఎన్ని ఉన్నాయి, ఫర్నిచర్ ఎంత ఉంది, ఐసీటీ, డిజిటల్ ఇన్ఫర్మేషన్‌ను ఇవ్వాలని సూచించారు. వారు సమర్పించిన వివరాలపై థర్డ్ పార్టీ పరిశీలన చేయనున్నదని.. ఎవరైనా వివరాలను తప్పుగా అప్‌డేట్ చేసినట్టు పరిశీలనలో తేలితే వారిపై చర్యలు తప్పవని .. అందుకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని పాఠశాల విద్య డైరక్టర్ ఉత్తర్వులో స్పష్టం చేశారు. పాఠశాలలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల వివరాలను అప్‌డేట్ చేయాల్సి ఉన్నందున డీఈవోలు.. ఎంఈవోలు, హెడ్మాష్టర్లకు చెప్పి పూర్తి వివరాలను తెప్పించుకొని యుడైస్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు.

# మైనింగ్‌లో సంస్కరణలు

## గనుల శాఖలో నూతన పాలసీ

## కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో మైనింగ్ లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీలో గురువారం మైనింగ్ శాఖపై ఆయన మీడియాతో మాట్లాడారు. గనుల శాఖలో నూతన పాలసీ తీసుకొచ్చామన్నారు. ఇదే సమయంలో 12 ఖనిజాలకు సంబంధించిన రాయల్టీని పెంచినట్లు వెల్లడించారు. ఈ ఏడాది జీఎస్ఐ 448 ప్రాజెక్టుల్లో గనుల అన్వేషణ చేపట్టిందని పేర్కొన్నారు. గనుల అన్వేషణలో ప్రైవేట్ రంగాన్ని కూడా భాగస్వామ్యం చేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది 12 ప్రైవేట్ కంపెనీలు గనుల అన్వేషణలో భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. అలాగే ఆఫ్ షోర్ ఏరియాలో ఖనిజాల ఉత్పత్తిని పెంచుతున్నామన్నారు. పలు ఆఫ్ షోర్ మినరల్స్ గుర్తించి వేలం వేయబోతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 103 బ్లాకుల గనులను వేలం వేశాయని వివరించారు. ఈ వేలం ప్రక్రియలో 14 రాష్ట్రాలు భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి సారించామన్నారు. ప్రపంచంలోనే బొగ్గు ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో ఉందని తెలిపారు. బొగ్గు నిల్వల్లో ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉండటంతో పాటు, రెండో అతిపెద్ద బొగ్గు వినియోగదారుగా భారతదేశం నిలిచిందని అన్నారు. 2047 వికసిత భారతఖ లక్ష్యాల్లో బొగ్గు రంగం చాలా కీలక పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు. దేశంలో బొగ్గు ద్వారానే 74 శాతం విద్యుదుత్పత్తి జరుగుతోందన్నారు. రానున్న దశాబ్దాల్లోనూ బొగ్గు ఒక కీలకమైన ఇంధనంగా ప్రత్యేకతను సంతరించుకుంటుందని వివరించారు. బొగ్గు రంగంలోనూ మౌలికమార్పులు, విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు తెలిపారు. కోల్ బ్లాక్స్ వేలం విషయంలో పారదర్శకంగా వ్యవహరించామని అన్నారు. ఇప్పటివరకు 10 విడతల పాటు పారదర్శక వేలం పూర్తయి 184 బ్లాక్స్ వేల నిర్వహించినట్లు పేర్కొన్నారు. కమర్షియల్ కోల్ మైనింగ్, కోల్ గ్యాసిఫికేషన్, టెక్నాలజీ వంటి వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. భారత బొగ్గు ఉత్పత్తి సామర్థం పెరిగిందని తెలిపారు. 2023.24లో 998 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని చెబుతూ 2014లో ఇది కేవలం 609 కోట్ల బొగ్గు ఉత్పత్తి మాత్రమే జరిగిందని గుర్తు చేశారు. బొగ్గు రంగంలో ప్రైవేట్ రంగం భాగస్వామ్యం పెరిగిన తర్వాత మరింత పోటీ పెరిగిందని స్పష్టం చేశారు.

# 325 హాస్టళ్ల అద్దె బకాయిలు చెల్లించాలి

## ముఖ్యమంత్రికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** 'రాష్ట్రంలోని 325 బిసి కాలేజీ హాస్టళ్లు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. వీరికి గత 36 నెలలుగా అద్దె చెల్లించడం లేదు. విపరీత జాప్యం మూలంగా అద్దె భవనాల యజమానులు భవనాలు ఖాళీ చేయమని అధికారులపై వత్తిడి తెస్తున్నారు. ఒకవైపు పరీక్షలు సమీపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అద్దె బకాయిలు చెల్లించాలి' అని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. బకాయిలు చెల్లించకపోతే హాస్టళ్ళు మూసివేస్తామని బెదరిస్తున్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురువుతున్నారు. కాలేజీ హాస్టళ్లు 325 ఉన్నా ఇందులో 50వేల మంది విద్యార్థులు ఇంజినీరింగ్, మెడిసిన్, పిజి, డిగ్రీ, ఇంటర్ తదితర ప్రాముఖ్యత కోర్సులు చదువుచున్నారు. హాస్టళ్లకు స్వంత భవనాలు కట్టాలని ఆయన కోరారు. కూరగాయలు, మాంసం, గుడ్డు, పప్పులు, నూనెలు, ఇతర నిత్యా వసర వస్తువుల బిల్లులు గత ఐదు నెలలుగా చెల్లించడం లేదని, హాస్టళ్లకు సరఫరా చేసే సరుకుల కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు నిత్యావసర వస్తువులు సరఫరా నిలిపి వేస్తామని అంటున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. సింఎ వెంటనే జోక్యం చేసుకొని బడ్జెట్ విడుదల చేయాలని కోరారు.

# కవిత... మీ కాకమ్మ కథలు బంద్ చేయండి

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడి కలిసి ఏం మాట్లాడుకున్నారో ఏమో అక్కడైతే మూడో వ్యక్తి లేడు మరి ఎమ్మెల్సీ కవితకు ఎలా తెలిసిందో చెప్పాలని ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ చర్చ నుండి బయటకు వచ్చాక అబాండాలు మోపుతున్నా రన్నారు. తెలంగాణ ప్రజలకు మీ వంతుగా అంటే రోజుకు ఒకరు మీ కుటుంబంలో నుండి మాట్లాడాలి కదా అన్నారు. ఈరోజు మీ వంతుగా బయటకు వచ్చి మాట్లాడుతున్నారా అన్నారు. టిఆర్ఎస్ పార్టీ గురించి నెగటివ్‌గా మాట్లాడు తున్నారని అంటున్నారు, బిఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణకు కట్టుబడి ఉంటుంది అని చెప్తున్నారు.

# ప్రభాస్ సినిమా వివాదంలో నిర్మాత దిల్ రాజుపై చర్యలొద్దు

## సుప్రీంకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎఫ్డీసీ) ఛైర్మన్ దిల్ రాజుకు సుప్రీంకోర్టు ఊరట లభించింది. దిల్ రాజుపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. దిల్ రాజు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. నిర్మాత దిల్ రాజు సహా మిగిలిన వారిపై కాపీరైట్ చట్టంలోని సెక్షన్ 63 ప్రకారం విచారణ కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ధర్మాసనం స్టే విధించింది. రెండు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. మార్చి 18న సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరగనుంది. కాగా తాను రాసిన నా మనసు నిన్ను కోరే కథ ఆధారంగానే మిస్టర్ పర్ఫెక్ట్ సినిమాను చిత్రీకరించారని ఆరోపిస్తూ 2017లో దిల్ రాజుతో పాటు, మరి కొందరిపై రచయిత్రి ముమ్మిడి శ్యామల రాణి హైకోర్టును ఆశ్రయించారు. సమగ్ర విచారణ జరిపిన తర్వాత ఛార్జిషీట్ దాఖలు చేయాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. కేసును కొట్టివేయాలని దిల్ రాజు సహా మరో నలుగురు 2019లో హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. వాదనల తర్వాత గత ఏడాది డిసెంబర్ లో దిల్ రాజు, సహా మరికొందరిపై ఛార్జిషీట్ లో దాఖలైన సెక్షన్ 420 ను తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సెక్షన్ 63 పై మాత్రం కింది న్యాయస్థానంలో యథావిధిగా విచారణ జరగాలని హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును ఈ నెల 6న దిల్ రాజు సుప్రీంకోర్టులో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు సెక్షన్ 420 నుంచి విముక్తి కల్పించిందని, అలాగే సెక్షన్ 63 కేసును సైతం క్వాష్ చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో ప్రపంచ అందాల పోటీలను అడ్డుకుంటాం

## పిఒడబ్ల్యు జాతీయ నాయకురాలు సంధ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** హైదరాబాద్ వేదికగా అంగాంగ ప్రదర్శనగా సాగే 72వ ప్రపంచ అందాల పోటీలను అడ్డుకుంటామని ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) జాతీయ నాయకురాలు వి.సంధ్య హెచ్చరించారు. ఒకవైపు నీటికరవుతో సాగునీరు, తాగునీరు లేక పంటలు, గొంతులు ఎండి పోయి ప్రజలు అల్లాడుతుంటే ప్రపంచ సుందరి పోటీలకు హైదరాబాద్ వేదికగా మార్చడం ప్రభుత్వానికి ప్రజలపై ఉన్న బాధ్యతారాహిత్యాన్ని తెలియ జేస్తున్నదని ఆమె ఆరోపించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం జాతీయ కార్యదర్శి జి.ఝాన్సీ, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.అనసూయ, అందె మంగతో కలిసి సంధ్య మాట్లాడారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం, మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామనే నినాదంతో మార్చి 1వ తేదీ నుంచి 8 వరకు మహిళా శ్రామిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 511 | | | పట్టా | 2.00 | పొంకం మాలకొండయ్య (పెద్ద సుబ్బయ్య) | 934 | 931 | 932 | 929 | |
| 512 | 934-1 | 3.05 | పట్టా | 1.05 | మాదేన జయరావు (వెంకటస్వామి ఉరఫ్ ముసల్లయ్య) | 621 | 932 | 648 | 933 | |
| 513 | | | పట్టా | 0.35 | పర్రే నారాయణమ్మ (చంద్రయ్య) | 621 | 932 | 648 | 933 | |
| 514 | | | పట్టా | 0.35 | పర్రే రంగయ్య (రోసయ్య) | 621 | 932 | 648 | 933 | |
| 515 | | | పట్టా | 0.35 | పర్రే అంజయ్య (చంద్రయ్య) | 621 | 932 | 648 | 933 | |
| 516 | | | పట్టా | 0.63 | యద్దల సరసమ్మ (కొండయ్య) | 621 | 932 | 648 | 933 | |
| 517 | | | పట్టా | 0.32 | దేగ శ్రీనివాసులు | 621 | 932 | 648 | 933 | |
| 518 | 934-2 | 2.40 | పట్టా | 0.50 | దేగ శ్రీనివాసులు | 621 | 932 | 648 | 933 | |
| 519 | | | పట్టా | 0.44 | మర్రిబోయిన బాలకోటయ్య (కోటేశ్వరరావు) | 621 | 932 | 648 | 933 | |
| 520 | | | పట్టా | 0.10 | మర్రిబోయిన బాలకోటయ్య (కోటేశ్వరరావు) | 621 | 932 | 648 | 933 | |
| 521 | | | పట్టా | 0.47 | కాకు వెంకటస్వామి (కొండయ్య) | 621 | 932 | 648 | 933 | |
| 522 | | | పట్టా | 0.47 | కాకు జాలమ్మ(అయన్న) | 621 | 932 | 648 | 933 | |
| 523 | | | పట్టా | 0.21 | కాకు వెంకటస్వామి (కొండయ్య) | 621 | 932 | 648 | 933 | |
| 524 | | | పట్టా | 0.21 | కాకు జాలమ్మ(అయన్న) | 621 | 932 | 648 | 933 | |
| 525 | 935 | 2.05 | చుక్కల భూమి | 1.01 | పర్రే వేణుగోపాలరావు (పున్నయ్య) | 621 | 934 | 621 | 616 | |
| 526 | | | పట్టా | 1.04 | ఇతరులు | 621 | 934 | 621 | 616 | |
| 527 | 936 | 11.08 | పట్టా | 0.72 | ధామిశెట్టి సుభాషిణి (శ్రీనివాసరావు) | 838 | 937 | 834 | 847 | |
| 528 | | | పట్టా | | వాకా పద్మావతి (భాస్కర్ రెడ్డి) | 838 | 937 | 834 | 847 | |
| 529 | | | పట్టా | | వాకా భాస్కర్ రెడ్డి (కృష్ణా రెడ్డి) | 838 | 937 | 834 | 847 | |
| 530 | 943 | 2.32 | చుక్కల భూమి | 2.32 | ఇతరులు | 838 | 937 | 834 | 847 | |
| 531 | 947 | 8.02 | చుక్కల భూమి | 0.24 | సెట్టిపల్లి కమలమ్మ (రోశయ్య) | 948 | 946 | 949 | 821 | |
| 532 | | | చుక్కల భూమి | 0.28 | చేగుడి కోటిలింగమ్మ (గోవిందు) | 948 | 946 | 949 | 821 | |
| 533 | | | చుక్కల భూమి | 0.20 | సెట్టిపల్లి కమలమ్మ (రోశయ్య) | 948 | 946 | 949 | 821 | |
| 534 | | | చుక్కల భూమి | 0.26 | మర్రిబోయిన కోటేశ్వరరావు (వీరస్వామి) | 948 | 946 | 949 | 821 | |
| 535 | | | చుక్కల భూమి | 0.26 | మర్రిబోయిన సుబ్బమ్మ | 948 | 946 | 949 | 821 | |
| 536 | | | చుక్కల భూమి | 0.26 | మర్రిబోయిన వెంకమ్మ (వీరాస్వామి) | 948 | 946 | 949 | 821 | |
| 537 | | | చుక్కల భూమి | 5.79 | ఇతరులు | 948 | 946 | 949 | 821 | |
| 538 | | | చుక్కల భూమి | 0.40 | సెట్టిపల్లి లక్ష్మి (వేమారావు) | 948 | 946 | 949 | 821 | |
| 539 | | | చుక్కల భూమి | 0.24 | సెట్టిపల్లి కమలమ్మ (రోశయ్య) | 948 | 946 | 949 | 821 | |
| 540 | | | చుక్కల భూమి | 0.09 | సెట్టిపల్లి కమలమ్మ (రోశయ్య) | 948 | 946 | 949 | 821 | |
| 541 | 955 | 8.85 | చుక్కల భూమి | 5.30 | ఇతరులు | 954 | 951 | 879 | 953 | |
| 542 | | | చుక్కల భూమి | 1.00 | పర్రె వరలక్ష్మమ్మ (ముసలయ్య) | 954 | 951 | 879 | 953 | |
| 543 | | | చుక్కల భూమి | 2.55 | ముక్కు నరసమ్మ (సుబ్బారావు) | 954 | 951 | 879 | 953 | |
| | మొత్తం | 407.61 | | | | | | | | |

**సం/- ఓ. ఆనంద్, కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్,**
**శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు.**

28-2pg10.qxd:28-2pg10.qxd 01/01/01 8:43 AM Page 1



టి20 సిరీస్:




# విజేత జింబాబ్వే

## వర్షంతో ఐర్లాండ్ చివరి మ్యాచ్ రద్దు

**న్యూఢిల్లీ:** సొంత గడ్డపై ఐర్లాండ్‌తో జరిగిన టి20 సిరీస్‌పే జింబాబ్వే కైవసం చేసుకుంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన చివరి పోరు వర్షం కారణంగా రద్దు కాగా, జింబాబ్వే 1-0తో సిరీస్ చేజిక్కించుకుంది. తొలి మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయింది. రెండో టి20లో జింబాబ్వే 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇక చివరి టి20లో మొదట బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 18 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది. కెప్టెన్ సికందర్ రజా (27 బంతుల్లో 34; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), టోనీ (26), తషింగా (26 నాటౌట్) రాణించారు. ఐర్లాండ్ బౌలర్లలో క్రెయిగ్ యంగ్, గారెత్ డెలానీ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఐర్లాండ్ జట్టు లక్ష్యఛేదనకు దిగకముందే భారీ వర్షం కురిసింది. దీంతో మ్యాచ్ సాధ్యపడలేదు. ఫలితంగా జింబాబ్వేకు సిరీస్ దక్కింది. ఈ పర్యటనలో భాగంగా తొలుత జరగిన ఏకైక టెస్టులో ఐర్లాండ్ జట్టు విజయం సాధించగా, అనంతరం మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో జింబాబ్వే 2-1తో గెలుపొందింది.



# టెన్నిస్ ఛాలెంజర్స్ టోర్నీ: క్వార్టర్ ఫైనల్లోకి భారత్ జోడీ

**న్యూఢిల్లీ:** బెంగళూరు ఓపెన్ ఏటీపీ-125 చాలెంజర్ టెన్నిస్ టోర్నీలో భారత్ జోడీ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. వరుస సెట్లలో గెలిచిన భారత జోడీ మైనేని సాకేత్-రామ్‌మార్ రామనాథన్ అనూహ్యంగా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో సాకేత్-రామ్ ద్వయం 6-3, 7-6 (7/4)తో ఇటలీకి చెందిన జాకోపో బెరెటిని-ఎన్రికో డల్లా వాలె జంటను ఓడించింది. 74 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సాకేత్-రామ్ జోడీ తొమ్మిది ఏస్లు సంధించి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేసింది. ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో టాప్ సీడ్, భారత్ స్టార్ అనిరుధ్ చంద్రశేఖర్- చైనీస్ తైపీకి చెందిన రేహో 6-4, 6-4తో భారత్ ప్లేయర్ గంటా సాయి కార్తీక్‌రెడ్డి-ఉజ్బెకిస్తాన్‌కు చెందిన సుల్తానోవ్‌లపై, భారత్‌కు చెందిన సిద్ధాంత్-పరీక్షిత్ సొమాని 6-4, 6-3తో భారత్ ప్లేయర్ నికీకలియంద పునాచా-జింబాబ్వేకు చెందిన జాన్ లాక్‌లపై, ప్రజ్వల్ దేవ్-ఆర్యన్ షా (భారత్) 4-6, 6-3, 10-6తో ఎంజో కుకాడో (ఫ్రాన్స్)-మైకేల్ గీర్ట్స్ (బెల్జియం)లపై, ఆదిల్ కల్యాణ్‌పూర్-కరణ్ సింగ్ (భారత్) 1-6, 6-2, 10-4తో నితిన్ కుమార్ సిన్హా-మనీశ్ సురేశ్‌మార్ (భారత్)లపై గెలిచి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు.

# పాక్ చెత్త రికార్డు

## వర్షంతో బంగ్లాతో మ్యాచ్ రద్దు

## ఛాంపియన్స్ టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా గెలవని దాయాది

**న్యూఢిల్లీ:** ఐసిసి చాంపియన్స్ ట్రోఫీ-2025లో ఒక్క మ్యాచ్ అయినా గెలవకుండా చెత్త రికార్డు సాధించింది. కనీసం ఒక్క మ్యాచ్ అయినా గెలవాలన్న పాకిస్తాన్ ఆశలపై వరణుడు నీళ్లు చల్లాడు. రావల్పిండిలో ఎడతెగని చినుకుల కారణంగా టాస్ పడకుండానే పాక్ బంగ్లా మ్యాచ్ ముగిసిపోయింది. దీంతో పాక్ బంగ్లాదేశ్ మధ్య గురువారం జరగాల్సిన మ్యాచ్ రద్దయింది. ఫలితంగా ఇరు జట్లకు చెరో పాయింట్ వచ్చింది. ఈ క్రమంలో డిఫెండింగ్ చాంపియన్‌గా ఈ వన్డే టోర్నమెంట్ బరిలో దిగిన పాకిస్తాన్



పేరిట ఓ చెత్త రికార్డు నమోదైంది. కాగా 2017 తర్వాత చాంపియన్స్ ట్రోఫీ టోర్నీ జరగటం ఇదే తొలిసారి. నాడు టైటిల్ గెలిచిన పాకిస్తాన్ ఈ సారి ఈ మెగా ఈవెంట్ ఆతిథ్య హక్కులను సంపాదించింది. వన్డే వరల్డ్ కప్-2023లో చెత్త ప్రదర్శన కనబరిచినా, ఆతిథ్య జట్టు హోదాలో ఛాంపియన్స్ ట్రోఫీకి నేరుగా అర్హత సాధించింది. ఇక ఎ గ్రూప్‌లో తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్ న్యూజిలాండ్ తలపడ్డాయి. ఇందులో కివీస్ జట్టు గెలిచింది. అనంతరం పాకిస్తాన్ దాయాది టీమిండియాతో పోరులోనూ ఓడిపోయింది. ఈ క్రమంలో సెమీస్ చేరే అవకాశాన్ని పోగొట్టుకున్న రిజ్వాన్ బృందం, కనీసం గురువారం జరిగే ఆఖరి మ్యాచ్‌లో నైనా గెలిచి పరువు నిలుపు కోవాలని భావించింది. లీగ్ దశలో చివరగా బంగ్లాదేశ్తో గురువారం మ్యాచ్ ఆడేందుకు సిద్ధంకాగా వర్షం రూపంలో చేదు అనుభవం ఎదురైంది. ఈ క్రమంలో నిబంధనల ప్రకా ప్రరం ఇరుజట్లకు చెరో పాయింట్ వచ్చింది. దీంతో గ్రూప్ ఎ పాయింట్ల పట్టికలో అట్టడుగున నాలుగో స్థానంతో టోర్నీని ముగించింది. ఈ నేపథ్యంలో చాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో గ్రూప్ దశ (2002 నుంచి) ప్రవే ప్రశపెట్టిన తర్వాత ఒక్క విజయం కూడా సాధించకుండా, అదేవిధంగా పాయింట్ల పట్టికలో ఆఖరున నిలిచిన తొలి జట్టుగా పాకిస్తాన్ చెత్త రికార్డు మూటగట్టుకుంది.







# సెమీస్‌కు చేరేదెవరు?

## ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ బిలో ఇంకా మిస్టరీ

## మూడు జట్ల మధ్య ఉత్కంఠ

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో సెమీ ఫైనల్ సినారియో ఇంట్రెస్టింగ్‌గా మారింది. గ్రూప్‌ఏ నుంచి ఇండియా, న్యూజిలాండ్ జట్లు ఇప్పటికే సెమీస్ ఫైనల్‌కు చేరుకున్నాయి. ఇదే గ్రూప్‌లోని పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు టోర్నీ నుంచి నిష్క్రమించాయి. ఇక గ్రూప్ బీ నుంచి మాత్రం ఇంకా ఒక్క టీమ్ కూడా సెమీ ఫైనల్‌కు చేరలేదు. కానీ, ఆ గ్రూప్ నుంచి ఇంగ్లండ్ జట్టు ఇప్పటికే ఎలిమినేట్ అయింది. ఇక రెండు సెమీస్ బెర్త్‌ల కోసం ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్ పోటీ పడుతున్నాయి. ఈ నెల 26న ఇంగ్లండ్‌ను ఓడించిన ఆఫ్ఘాన్ సెమీస్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. ఒక వేళ ఆఫ్ఘాన్ సెమీస్ చేరాలంటే ఈ నెల 28న ఆస్ట్రేలియాపై గెలిచి తీరాలి. ఒక వేళ ఓడితే మాత్రం ఆఫ్ఘాన్ ఇంటికి, ఆసీస్ సెమీస్‌కు చేరుతాయి. ఆసీస్‌తో పాటు సౌతాఫ్రికా కూడా సెమీస్‌కు వెళ్తుంది. ఇక ఇప్పటి వరకు ఉన్న పాయింట్ల పట్టికను చూస్తే ఆసీస్, సౌతాఫ్రికా మూడేసి పాయింట్లతో ఒకటి రెండు స్థానాల్లో ఉన్నాయి. ఆఫ్ఘాన్ రెండు పాయింట్లతో మూడో ప్లేస్‌లో ఉంది. ఈ నేపథ్యంలో సెమీ ఫైనల్‌లో టీమిండియాకు ఎవరు పోటీకి వస్తారనే ఆసక్తి అందరిలో నెలకొంది. ఆఫ్ఘనిస్థాన్‌పై ఆస్ట్రేలియా గెలిస్తే 5 పాయింట్లతో సెమీస్ చేరుతుంది. ఇంగ్లండ్‌పై సౌతాఫ్రికా గెలిస్తే ఆ జట్టు కూడా ఐదు పాయింట్ల సెమీస్ చేరుతుంది. అయితే రన్‌రేట్ ఆధారంగా గ్రూప్ బీ టాపర్ ఎవరనేది తేలుతుంది. ఒక వేళ ఆస్ట్రేలియాపై ఆఫ్ఘాన్ గెలిచి, ఇంగ్లండ్‌పై సౌతాఫ్రికా గెలిస్తే. సౌతాఫ్రికా ఫస్ట్ ప్లేస్‌లో, ఆఫ్ఘాన్ సెకండ్ ప్లేస్‌లో సెమీస్‌కు చేరుతాయి. మరోవైపు గ్రూప్‌ఏలో ఇండియాన్యూజిలాండ్ మధ్య ఒక మ్యాచ్ మిగిలి ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు గ్రూప్‌ఏ టాపర్‌గా, ఓడిని జట్టు సెకండ్ ప్లేస్‌లో సెమీస్‌కు చేరుతాయి. గ్రూప్‌ఏ టాపర్, గ్రూప్ బీ సెకండ్ ప్లేస్‌లో ఉన్న టీమ్ మధ్య తొలి సెమీస్ ఫైనల్ జరుగుతుంది. అలాగే గ్రూప్ బీ టాపర్, గ్రూప్ ఏ సెకండ్ ప్లేస్‌లో నిలిచిన జట్ల మధ్య రెండో సెమీ ఫైనల్ జరుగుతుంది. సో టీమిండియా మార్చి 2న న్యూజిలాండ్‌పై గెలిస్తే సెమీస్‌లో ఆస్ట్రేలియా లేదా సౌతాఫ్రికాతో తలపడాల్సి ఉంటుంది. ఆఫ్ఘాన్‌తో కూడా తలపడే అవకాశం ఉంది కానీ, దానికి చాలా సమీకరణాలు కలిసి రావాలి. ఆఫ్ఘాన్ చేతిలో ఆస్ట్రేలియా ఓడిపోయి, ఇంగ్లండ్‌పై సౌతాఫ్రికా గెలిస్తే. గ్రూప్ బీ నుంచి ఫస్ట్ ప్లేస్‌లో సౌతాఫ్రికా, రెండో ప్లేస్‌లో ఆఫ్ఘాన్ సెమీస్‌కు వస్తాయి. అప్పుడు ఇండియా వర్సెస్ ఆఫ్ఘనిస్థాన్ మధ్య తొలి సెమీ ఫైనల్ జరుగుతుంది. అలా కాకుండా న్యూజిలాండ్ చేతిలో టీమిండియా ఓడిపోతే. గ్రూప్ ఏ నుంచి రెండో ప్లేస్‌లో ఇండియా సెమీస్‌కు చేరుతుంది. అప్పుడు కూడా ఆఫ్ఘాన్‌తో సెమీస్ ఆడాలంటే, ఆసీస్‌పై ఆఫ్ఘాన్ గెలవాలి, ఇంగ్లండ్ చేతిలో సౌతాఫ్రికా ఓడిపోవాలి. అప్పుడు ఆఫ్ఘాన్ గ్రూప్ బీ నుంచి ఫస్ట్ ప్లేస్‌లో, ఆసీస్, సౌతాఫ్రికా జట్లు మూడేసి పాయింట్లతో ఉంటాయి కాబట్టి వాటిలో మెరుగైన రన్‌రేట్ ఉన్న టీమ్ రెండో ప్లేస్‌లో సెమీస్ చేరుతుంది. అప్పుడు. గ్రూప్‌బీ టాపర్‌గా ఆఫ్ఘాన్, గ్రూప్‌ఏ సెకండ్ ప్లేస్‌లో ఉన్న టీమిండియా మధ్య రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. ఇలా అనేక ఈక్వేషన్ల మధ్య టీమిండియాకు సెమీస్‌లో ఆసీస్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్ ఇలా ఎవరైనా రావొచ్చు.

# ముంబయి ఇండియన్స్ హ్యాట్రిక్


## మహిళల ప్రీమియర్ లీగ్‌లో యుపి వారియర్స్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టి20 క్రికెట్ టోర్నమెంట్‌లో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ జట్టు హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. బెంగళూరులో జరిగిన పోరులో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ముంబైఇండియన్స్ జట్టు 8వికెట్లతో యూపీవారియర్స్‌పై నెగ్గింది. ఈ మ్యాచ్‌లో నాట్ సివర్ బ్రంట్ (75 నాటౌట్; 3 వికెట్లు) ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ముంబై ఇండియన్స్ విజయంలో కీలకపాత్ర పోషించింది. గత మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)పై సూపర్ ఓవర్లో నెగ్గిన యూపీ వారియర్స్, అదే జోరు కొనసాగించలేకపోయింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన యూపీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 142 పరుగులకు పరిమితమైంది. గ్రేస్ హ్యారిస్ (26 బంతుల్లో 45; 6 ఫోర్లు, 2 సిక్సులు), దినేశ్ వృందా (30 బంతుల్లో 33; 5 ఫోర్లు) ధాటిగా ఆడారు. కెప్టెన్ దీప్తి శర్మ (4), కిరణ్ నవగిరె (1), తాలియా మెక్గ్రాత్ (1), షినెల్ హెన్రీ (7) విఫలమయ్యారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో సివర్ బ్రంట్ 3 వికెట్లు, షబ్నిమ్ ఇస్మాయిల్, సంస్కృతి గుప్తా చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనలో ముంబై ఇండియన్స్ 17 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. సివర్ బ్రంట్ (44 బంతుల్లో 75 నాటౌట్; 13 ఫోర్లు), హేలీ మాథ్యూస్ (50 బంతుల్లో 59; 7 ఫోర్లు, 2 సిక్సులు) అర్ధ శతకాలతోఅదరగొట్టారు. యూపిబౌలర్లు సైమా, షినెల్ హెన్రీ, సోఫీ ఎకిల్‌స్టోన్ ఓవర్లలో సివర్ మూడు బౌండరీల చొప్పున కొట్టింది. రెండో వికెట్‌కు హేలీ, సీవర్ 133 పరుగులు జోడించి ముంబై జట్టుకు అలవోక విజయాన్ని అందించారు. సివర్ బ్రంట్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.



# గూగుల్‌లోనూ ఉద్యోగులు ఇంటికే..

**ముంబై, ఫిబ్రవరి 27:** కష్టమర్ల అవసరాలు అండ్ కొత్త అవకాశాలను తీర్చడానికి గూగుల్ నిరంతరం మార్పులు చేస్తోందని గూగుల్ ప్రతినిధి బ్లూమ్‌బెర్గ్‌తో అన్నారు. మరోవైపు ఈ నెల ప్రారంభంలో గూగుల్ క్లౌడ్ వ్యాపారం ఆదాయం విశ్లేషకుల అంచనాల కంటే తక్కువగా ఉంది. అదే సమయంలో 2025లో కంపెనీ ఖర్చులు ఊహించిన దానికంటే ఎక్కువగా పెరిగాయి. ఈ తొలగింపులు కూడా దీని కారణంగానే జరిగి ఉండవచ్చని చెబుతున్నారు. గూగుల్ క్లౌడ్ విభాగం కంపెనీ వృద్ధికి ఎంతో దోహదపడే ముఖ్యమైన విభాగం. అందువల్ల, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కంపెనీ ఆర్థిక వ్యవస్థను సర్దుబాటు చేయడానికి గూగుల్ కొన్ని మార్పులు చేయాల్సి వచ్చింది. ఫలితంగా, కొంత మంది ఉద్యోగులను ఇప్పుడు తొలగించారు. అయితే తొలగించిన ఉద్యోగులమొత్తం సంఖ్య వెల్లడి కాలేదు. అయితే గూగుల్ ఉద్యోగులను తొలగించడం ఇదేం మొదటి సారి కాదు. గూగుల్ ఇంతకు ముందు చిన్న తరహా తొలగింపులు చేసింది. ఫలితంగా, ఇప్పుడు మరోసారి తొలగింపు జరిగింది. క్లౌడ్ డివిజన్ తొలగింపులకు ముందు గూగుల్ జనవరి 2024లో తన "ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైసెస్" విభాగం నుండి స్వచ్ఛంద తొలగింపుల ప్రణాళికను ప్రకటించింది. ఈ ప్రకటన ప్రధానంగా ఆండ్రాయిడ్, పిక్సెల్, క్రోన్ అండ్ నెస్ట్ వంటి గూగుల్ చెందిన ప్రసిద్ధ ఉత్పత్తులలో పనిచేసే ఉద్యోగుల కోసం చేసింది. ఈ ప్లాన్ కింద ఉద్యోగులు తమంతట తాముగా కంపెనీని విడిచిపెట్టాలనుకుంటే వారికి పరిహార మొత్తాన్ని చెల్లిస్తారు. ఈ స్వచ్ఛంద నిష్క్రమణ కార్యక్రమం ఉద్దేశ్యం కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించే ఉద్దేశ్యంతో తీసుకుంది. గతంలో చూస్తే సెర్చ్ ఇంజన్ దిగ్గజం గూగుల్ 2022లో ఖర్చు తగ్గింపులను ప్రారంభించింది, ఈ తరుణంలోనే సుందర్ పిచాయ్ కంపెనీని 20 శాతం మరింత సమర్థవంతంగా చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఈ పునర్నిర్మాణం భారీ తొలగింపులకు దారితీసింది, దీంతో జనవరి 2023లో 12 వేల మంది ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు.




# 3వ త్రైమాసికంలో భారత్ వృద్ధి 6.2% : డాయిష్ బ్యాంకు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** భారత ఆర్థిక వ్యవస్థకు గడ్డుకాలం ముగిసినట్టేనని జర్మనీకి చెందిన డాయిష్ బ్యాంకు అభిప్రాయపడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసికంలో జిడిపి 5.4శాతానికి పడిపోవడం తెలిసిందే. దీంతో దేశ ఆర్థిక వృద్ధిపై ఆందోళనలు నెలకొన్నాయి. ఈ తరుణంలో డిసెంబరు త్రైమాసికంలో జిడిపి 6.2శాతానికి మెరుగు పడుతుందని బ్యాంకు అంచనా వేసింది. అయినప్పటికీ, 2025-26లో జిడిపి వృద్ధి 7శాతం లోపే ఉంటుందని పేర్కొంది. మూడవ త్రైమాసికం జిడిపి గణాంకాలు విడుదల కావడానికి ముందు బ్యాంకు ఈ నివేదిక విడుదల చేయడం విశేషం. కీలక సూచికలు కూడా వృద్ధిరేటు 6.2శాతానికి పెరుగుతుందని సూచిస్తున్నట్లు తెలిపింది. వృద్ధికి మద్దతుగా ఏప్రిల్ మానిటరీ పాలసీ సమీక్షలోనూ ఆర్‌బిఐ మరో 25 బేసిస్ పాయింట్ల మేర రేట్లను తగ్గించొచ్చని అంచనా వేసింది. అనంతరం 0.50 శాతం రేటు బదిలీ దిశగా లిక్విడిటీ




చర్యలపై ఆర్‌బిఐ దృష్టిసారించొచ్చని తెలిపింది. ప్రస్తుతం సైకిల్‌లో మరిన్ని రేట్ల కోతలు ఉండకపోవచ్చని అభిప్రాయం వ్యక్తంచేసింది. లిక్విడిటీ అవసరాల పట్ల ఆర్‌బిఐ ఇప్పటికే దృష్టిపెట్టిందంటూ, ఇటీవల 10 బిలియన్ డాలర్ల స్వాప్ ప్రకటన ప్రోత్సాహకరంగా ఉన్నట్లు పేర్కొంది. భారత్ 6.5-7 శాతం మేర జిడిపి వృద్ధిని నమోదు చేయాలంటే, పన్నుల పరిధిని 1.2-1.5 శాతం స్థాయిలో కొనసాగించాలని ఈవై సూచించింది. ఆదాయ వసూళ్లను బలోపేతం చేసుకోవాలంటూ, జిడిపిలో పన్నుల నిష్పత్తిని 2025-26లో 12శాతం అంచనా స్థాయి నుంచి 2023-31 నాటికి 14 నాటికి 14 శాతానికి పెంచుకోవాలని పేర్కొంది. ద్రవ్య నిర్వహణ, నిర్మాణాత్మకసంస్కరణలు, పన్ను చెల్లింపుదారుల పరిధిని పెంచుకోవడంపై భారత్ దృష్టి సారించాలని సూచించింది. 2025-26లో భారత జిడిపి 6.3-6.8శాతం మధ్య వృద్ధిని నమోదు చేయవచ్చని అంచనా వేసింది.

# వాణిజ్యం

## వైర్ షేర్లకు 'అల్ట్రా' ఝలక్.. 20% మేర పతనం!


**ముంబై, ఫిబ్రవరి 27:** ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్, వైర్లు, కేబుళ్ల విభాగంలోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటించడంతో ఆ రంగంలో ఉన్న కంపెనీల షేర్లు గురువారం కుదుపునకు లోనయ్యాయి. మార్కెట్‌లో ఇప్పటికే ప్రధాన ప్లేయర్లుగా ఉన్న పాలిక్యాబ్ ఇండియా లిమిటెడ్, కెఇఐ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఆర్ఆర్ కేబుల్ లిమిటెడ్, హావెల్స్ ఇండియా లిమిటెడ్ తదితర కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. బిర్లా ఓపస్ బ్రాండు ద్వారా గతేడాది డెకరేటివ్ పెయింట్ల విభాగంలోకి ఆదిత్య బిర్లా గ్రూపు అడుగుపెట్టిన విషయం విదితమే. వాణిజ్య, స్థిరాస్తి, మౌలికం, పారిశ్రామిక రంగం సహ వివిధ రంగాల్లో వైర్లు, కేబుళ్లకు పెరుగుతున్న గిరాకీ అవకాశాలను అందిపుచ్చుకునే లక్ష్యంతోనే ఆ విభాగంలోకి అడుగుపెడుతున్నట్లు అల్ట్రాటెక్ సిమెంట్ తాజాగా ప్రకటించింది. ఇందుకోసం గుజరాత్‌లో ప్లాంటు ఏర్పాటు చేసే నిమిత్తం




రాబోయే రెండేళ్లలో రూ.1800 కోట్లు పెట్టుబడిగా పెట్టనుంది. ఈ నేపథ్యంలో కెఇఐ ఇండస్ట్రీస్ అత్యధికంగా 20శాతానికిపైగా పతనమైంది. ఎన్ఎస్ఇలో రూ.3,010 వద్ద ట్రేడవుతోంది. పాలిక్యాబ్ 13శాతం, హావెల్స్ 9శాతం, ఆర్ఆర్ కేబుల్ 15శాతం చొప్పున నష్టపోయాయి. అల్ట్రాటెక్ ఎంట్రీ వల్ల పోటీ వాతావరణం నెలకొంటుందన్న భయాలు అమ్మకాలకు కారణమయ్యాయని అనలిస్టులు చెబుతున్నారు. అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ షేర్లు కూడా 6శాతం మేర పతనమై రూ.10,330 వద్ద ట్రేడయ్యాయి. అయితే కొత్త వ్యాపారంలోకి అడుగుపెడుతుండడంతో రిస్క్ ఉండొచ్చన్న అంచనాలు ఇన్వెస్టర్లలో భయాందోళనలకు కారణమయ్యాయి. ప్రస్తుతంసిమెంట్ రంగంలో అగ్రగామిగా ఉన్న అల్ట్రాటెక్ ప్రధాన వ్యాపారంపై తాజా నిర్ణయం ప్రభావం చూపుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్‌సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల ప్రకటనలు ఇప్పటికే ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఈ క్రమంలో మార్కెట్ గమనంపై అనిశ్చితి నెలకొనడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు రోజంతా ఓ మోస్తరు శ్రేణిలోనే కదలాడాయి. ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించగా, స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీల్లో మాత్రం అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. చివరికి సెన్సెక్స్ 10.31 పాయింట్లు లాభంతో 74,559.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 2.50 పాయింట్లు నష్టపోయి 22,545.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.87.21గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, జొమాటో, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అల్ట్రాటెక్‌సిమెంట్, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# పెన్నీ స్టాక్స్‌తో ఎల్ఐసికి కనకవర్షం

**ముంబై, ఫిబ్రవరి 27:** ప్రస్తుతం మార్కెట్లో దేశీయ అతిపెద్ద బీమా కంపెనీ ఎల్ఐసీ పెట్టుబడుల పోర్ట్ ఫోలియోపై ఇన్వెస్టర్ల దృష్టి కొనసాగుతోంది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఎల్ఐసీ దాదాపు 330 కంపెనీల్లో ఒక శాతం వాటాను కలిగి ఉంది. ఈ క్రమంలో బీమా దిగ్గజం 14.72 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడుల విలువను కలిగి ఉన్నాయి. అయితే ప్రస్తుతం మార్కెట్ల కరెక్షన్ కొనసాగుతున్న వేళ ఫిబ్రవరి 2025లో దీని విలువ రూ.13.87లక్షల కోట్లకు తగ్గింది. ఈ క్రమంలో మల్టీబ్యాగర్ రాబడులను అందించిన మూడు పెన్నీ స్టాక్స్‌పై రిటైల్ ఇన్వెస్టర్ల దృష్టి కొనసాగుతోంది. వాస్తవానికి పెన్నీ స్టాక్స్ అనేవి తక్కువ ధర వద్ద భవిష్యత్తులో మంచి పెరుగుదలకు అవకాశం ఉన్నవిగా చెప్పుకోవచ్చు. కంపెనీలో వ్యాపారం మంచి భవిష్యత్తును కలిగి ఉండి ప్రస్తుతం తక్కువ ధర వద్ద అందుబాటులో మార్కెట్లో చాలా మంది గుర్తించని కంపెనీలను మల్టీబ్యాగర్ స్టాక్స్ అని పిలుస్తారు. తక్కువ కాలంలో ఎక్కువ రాబడిని అందించటం వల్ల ఇవి ఎక్కువగా ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తుంటాయి. ఎల్ఐసి వంటి ప్రముఖ సంస్థాగత పెట్టుబడి దారులు కూడా తమ పోర్ట్‌ఫోలియోలో కొన్ని పెన్నీ స్టాక్‌లను హోస్ట్ చేస్తున్నాయి. ఇవి దీర్ఘకాలంలో లక్ష పెట్టుబడిని ఏకంగా రూ.15 లక్షలుగా మార్చేశాయి. ఎల్ఐసీ హోల్డ్ చేస్తూ మంచి రాబడిని అందించిన మల్టీబ్యాగర్ పెన్నీస్టాక్స్ కేటగిరీలో ముందు వరుసలో ఎటివి ప్రాజెక్ట్స్ ఇండియా కంపెనీ షేర్లు నిలిచారు. 5ఏళ్ల కాలంలో ఎల్ఐసీకి 778 శాతం భారీ రాబడిని ఈ స్టాక్ అందించింది. గడచిన ఏడాది కాలంలో స్టాక్ ధర 65 శాతం మేర పెరుగుదలను చూసింది. వాస్తవానికి కంపెనీ చక్కెర పరిశ్రమకు అవసరమైన పరికరాల తయారీలో ఉంది. కంపెనీ ఉత్పత్తులు ప్రధానంగా రసాయనాల తయారీ, పెట్రోకెమికల్స్, ఎరువులు, విద్యుత్ వంటి పరిశ్రమల్లో ఉపయోగిస్తుంటారు. ఇక ఎల్ఐసీకి మంచిరాబడులను తెచ్చిపెట్టిన రెండవ పెన్నీ స్టాక్‌గా ఓరియంట్ గ్రీన్ పవర్ నిలిచింది. రెన్యూ వబుల్ ఎనర్జీ రంగానికి చెందిన కంపెనీ తన పెట్టుబడిదారులకు దీర్ఘ కాలంలో మంచిరాబడులను తెచ్చిపెట్టింది. గడచిన 5 ఏళ్ల కాలంలో 645 శాతం మేర భారీ రాబడిని ఈ స్టాక్ ఎల్ఐసీకి అందించి తన సత్తా చాటుకుంది. గత ఏడాది కాలంలో 45 శాతం మేర పెరుగుదలతో ఉత్తమ పనితీరును కనబరిచింది. కంపెనీ ఇండిపెండెంట్ రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తిదారు.




# ఎఐ స్టార్టప్‌తో పేటిఎం టైఅప్

**ముంబై, ఫిబ్రవరి 27:** ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ పేటిఎం మాతృసంస్థ 'వన్97 కమ్యూనికేషన్స్' ఎఐ స్టార్టప్ పర్‌ప్లెక్సిటీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. తన యాప్ ఎఐ ఆధారిత సెర్చింగ్ సేవల్ని అందించేందుకు స్టార్టప్‌తో జట్టు కట్టినట్లు కంపెనీ గురువారం ప్రకటించింది. ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించేందుకు ఈ సేవలు ఉపయోగపడతాయని పేర్కొంది. ఈ సౌలభ్యంతో యూజర్లు స్థానిక భాషల్లో ప్రశ్నలు వేసి సమాధానాలు తెలుసుకోవచ్చని పేర్కొంది. పర్‌ప్లెక్సిటీతో భాగస్వామ్యంపై పేటిఎం వ్యవస్థాపకుడు, సిఇఒ విజయ్ శేఖర్‌శర్మ మాట్లాడుతూ, త్వరితగతిన సమాచారాన్ని పొందడం, నిర్ణయాలు తీసుకొనే విధానాన్ని కృత్రిమ మేధ సాంకేతికత మారుస్తోంది. పర్‌ప్లెక్సిటీతో మేము లక్షలాది యూజర్లకు ఎఐ శక్తిని అందిస్తున్నాం. దీంతో ఆర్థిక సేవల్ని మరింత సులభంగా యాక్సెస్ చేయొచ్చు అని విజయ్ అన్నారు. పేటిఎం భాగస్వామ్యంపై పర్‌ప్లెక్సిటీ సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అరవింద్ శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. మెరుగైన ఆర్థిక నిర్ణయాలు తీసుకొనేందుకు ఈ ఎఐ సేవలు సాయపడతాయని తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps